GREATER HYDERABAD
సాక్షి
ఆదివారం 7-1-2018
24/7 హైదరాబాద్



మియాపూర్‌లోని విశ్వనాథ గార్డెన్స్‌లో శనివారం 'మన నగరం' కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, రవాణా మంత్రి మహేందర్‌రెడ్డి, మేయర్ రామ్మోహన్ తదితరులు

వివరాలు మెయిన్‌లో ▶

సాక్షి క్లాసిఫైడ్స్ 4,5,8,9 పేజీలలో...



అందాల అను

అందాల తార అను ఇమ్మానుయేల్ సిటీలో సందడి చేసింది. శనివారం ఆమె దిల్‌సుఖ్‌నగర్‌లో ఓ షాపింగ్‌మాల్‌ను ప్రారంభించింది. - సెంటర్‌స్ప్రెడ్‌లో

రివర్స్ గేర్!

జీహెచ్‌ఎంసీ 'మహా' బడ్జెట్‌కు ప్రభుత్వం బ్రేక్



- రూ. 13,150 కోట్ల నుంచి రూ.6100 కోట్లకు తగ్గే అవకాశం
- రెండు బడ్జెట్లు సమర్పించేందుకు యోచన
- ఏ కార్పొరేషన్‌లో లేని విధంగా..తొలిసారిగా రూపొందిస్తున్న అధికారులు
- సాంకేతికంగా సాధ్యమేనా అన్న అనుమానాలు...

రాబోయే ఆర్థిక సంవత్సరానికి (2018–19) గతంలో మునుపెన్నడూ కనీవినీ ఎరుగని విధంగా రూ.13,150 కోట్లతో మహా బడ్జెట్‌ను రూపొందించిన జీహెచ్‌ఎంసీకి ప్రభుత్వం బ్రేక్ వేసింది. అత్యధిక నిధుల అంచనాతో రూపొందించిన ఈ బడ్జెట్‌లో కొన్ని అంశాలను, నిధులను తొలగించాలని ప్రభుత్వం సూచించినట్లు తెలుస్తోంది. దీంతో జీహెచ్‌ఎంసీ సాధారణ బడ్జెట్ రూ.6100 కోట్ల మేర తగ్గనుంది. మరోవైపు సిటీలో చేపడుతున్న పెద్ద ప్రాజెక్టుల కోసం ప్రత్యేకంగా మరో బడ్జెట్ రూపొందించేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

– సాక్షి, సిటీబ్యూరో 10లో ▶

కొత్త ప్రపంచం వస్తోంది



చిత్తూరు జిల్లా శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న వైఎస్.జగన్



శ్రీనివాసపురంలో అభిమానితో జగన్ సెల్ఫీ



చిట్టూరావుపేట వద్ద బీడీ కార్మికులైన ముస్లిం మహిళలతో మాట్లాడుతున్న వైఎస్.జగన్

పీసీబీ.. క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ సహాయ మంత్రి మహేశ్‌శర్మ, రాష్ట్ర మంత్రి జోగు రామన్న

సనతనగర్: రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీఎస్ పీసీబీ) రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమానికి కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ సహాయ మంత్రి మహేశ్ శర్మ, రాష్ట్ర మంత్రి జోగు రామన్న హాజరై క్యాలెండర్‌ను విడుదల చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం, మిషన్ కాకతీయ పథకం లక్ష్యాలను తెలియజేయడంతో పాటు దైనందిన జీవితంలో పర్యావరణహితంగా ఉండేలా జీవన విధానాన్ని అలవర్చే అంశాలపై అవగాహన కల్పిస్తూ క్యాలెండర్‌ను రూపొందించారు. అలాగే తడి, పొడి చెత్తను వేరుచేయడం, నీటిని పొదుపుగా వాడుకోవడం తదితర సూచనలను చేశారు. కార్యక్రమంలో పర్యావరణ, అటవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్, టీఎస్‌పీసీబీ సభ్య కార్యదర్శి పి.సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

జీఎస్టీలో 'పెట్రో'కు

మోకాలడ్డు!

- ఆదాయం కోసం పలు రాష్ట్రాలు పన్నుల బాదుడు
- పెట్రోల్‌పై 57, డీజిల్‌పై 44 శాతం చొప్పున భారం
- తెలుగు రాష్ట్రాల్లోనూ పన్నుల మోత ఇదే తీరు



సాక్షి, సిటీబ్యూరో: పెట్రోలియం ఉత్పత్తులను వస్తు సేవల పన్ను (జీఎస్టీ) పరిధిలోకి రాకుండా పలు రాష్ట్ర ప్రభుత్వాలు మోకాలడ్డుతున్నాయి. దేశంలో ఒకే పన్ను విధానం జీఎస్టీ అమల్లోకి వచ్చినా.. పెట్రోలియం ఉత్పత్తులను చేర్చలేదు. జీఎస్టీ పరిధిలోకి వాటిని తీసుకురావాలనే ప్రతిపాదనలు వాయిదా పడుతూ వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ముందు పడుతున్నా.. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం సుముఖత వ్యక్తం చేయడం లేదు. తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పార్లమెంట్‌లో ఒక ప్రకటన చేస్తూ.. కేంద్రం పెట్రో ఉత్పత్తులను వస్తు సేవల పన్నుల పరిధిలోకి తీసుకొచ్చేందుకు సుముఖంగా ఉందని, అయితే అన్ని రాష్ట్రాలను సంప్రదించి ఏకాభిప్రాయం కుదిరిన తర్వాతే చర్యలు ప్రారంభిస్తామని ప్రకటించారు. పెట్రో, డీజిల్‌పై పన్నులతో రాష్ట్రాలకు భారీగా ఆదాయం సమకూరుతోంది. కేంద్ర ప్రభుత్వానికి పెట్రోల్ ఉత్పత్తులపై విధించే పన్నుల ద్వారా సమకూరే ఆదాయంలో 42 శాతం వాటా రాష్ట్రాలకు లభిస్తోంది. దీనికి తోడు రాష్ట్రాలు విడిగా వ్యాట్ పన్నులు వసూలు చేస్తాయి. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా వ్యాట్ పన్నులు విధింపు ఉంటుంది. మొత్తం మీద పెట్రోల్ ఉత్పత్తులపై రాబడి అధికమే. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలకు వాణిజ్య పన్నుల శాఖ నుంచే అత్యధిక శాతం ఆదాయం సమకూరుతోంది. వాణిజ్య పన్నుల శాఖ వసూలు చేసే పన్నుల్లో వ్యాట్ (విలువ ఆధారిత పన్ను) ప్రధానమైనది. పెట్రో ఉత్పత్తుల అమ్మకాలపై వ్యాట్ పన్ను రూపంలో సుమారు 65 శాతానికిపైగా ఆదాయం సమకూరుతోంది. దీంతో జీఎస్టీలో పెట్రోల్ ఉత్పత్తులను చేర్చితే ఆదాయం కోల్పోవాల్సి ఉంటుందని రాష్ట్రాలు భావిస్తున్నాయి. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ జీఎస్టీలో పెట్రోల్ ఉత్పత్తులను చేర్చవద్దని కేంద్రానికి సూచించారు. మరి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇదే బాటను అనుసరిస్తున్నట్లు తెలుస్తోంది.

పన్నులపై పన్నుల మోత..

పెట్రోల్ ఉత్పత్తులపై పన్నులపై పన్నుల మోత మోగుతోంది. పెట్రోల్, డీజిల్ ధరల్లో దాదాపు సగానికిపైగా పన్నుల భారం వినియోగదారులు భరించకతప్పడం లేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు తగ్గుతున్నా.. పెట్రో ధరలు మాత్రం దిగిరావడం లేదు. ధరల రోజువారీ సవరణ మరింత ఆందోళనకరంగా తయారైంది. పెట్రో ఉత్పత్తులపై రెండు రకాల పన్నులు విధిస్తుండటంతో వినియోగదారుల జేబులు గుల్లవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ (విలువ ఆధారిత పన్ను)లు విధిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీ కింద పెట్రోల్‌పై రూ. 21.48లు, డీజిల్‌పై రూ.17.33 వసూలు చేస్తోంది. ఆ తర్వాత మొత్తం ధర‌పై రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ పన్ను మోత మోగిస్తోంది. ఫలితంగా పెట్రోల్‌పై 57 శాతం– డీజిల్‌పై 44 శాతం పన్నుల భారంపడుతోంది.

జీఎస్టీ పరిధిలోకి తేస్తే..

జీఎస్టీ పరిధిలోకి పెట్రో ఉత్పత్తులను తీసుకువస్తే పన్నుల భారం తగ్గి ధర దిగివచ్చే అవకాశాలున్నాయి. రాష్ట్ర్ర ప్రభుత్వం విధించే వ్యాట్ పన్ను లేకుండా దేశంలో ఎక్కడైనా ఒకే పన్ను, ఒకే ధర అమలయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిపి పెట్రోల్‌పై 57 శాతం. డీజిల్‌పై 44 శాతం పన్నుల భారం పడుతోంది. జీఎస్టీ పరిధిలోకి వస్తే కనీసం 12 శాతం, గరిష్టం 28 శాతం మించకుండా పన్నులు విధించే అవకాశాలు ఉంటాయి. దీంతో పెట్రోలు బాగా కారుచౌకగా లభించే అవకాశాలు లేకపోలేదు.

వివిధ రాష్ట్రాల్లో పెట్రోల్ ఉత్పత్తులపై వ్యాట్ శాతం ఇలా..

రాష్ట్రం	పెట్రోల్	డీజిల్
న్యూఢిల్లీ	27.00	17.37
ఆంధ్రప్రదేశ్	38.82	30.71
తెలంగాణ	35.20	27.00
మహారాష్ట్ర	43.71	26.17
తమిళనాడు	34.00	25,00
ఉత్తరప్రదేశ్	32.46	19.85
కర్ణాటక	30.00	19.00
గోవా	17.00	19.00

సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు

చాంద్రాయణగుట్ట: పాతబస్తీలో సీసీ కెమెరాల ద్వారా దక్షిణ మండలం పోలీసులు నేరాలను నివారిస్తున్న తీరును రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారులు శనివారం పరిశీలించారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ మల్లారెడ్డి నేతృత్వంలోని ఇన్‌స్పెక్టర్లు దక్షిణ మండలం డీసీపీ వి.సత్యనారాయణతో మొదట సమావేశమయ్యారు. స్టేషన్ల వారిగా ఎన్ని సీసీ కెమెరాలు ఉన్నాయి.. వాటి పనితీరు.. తదితర అంశాలపై డీసీపీ వివరించారు. అనంతరం వారు శాలిబండ, చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. నేను సైతం కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఫలక్‌నుమా ఏసీపీ సయ్యద్ ఫయాజ్, శాలిబండ, చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు నల్లపు లింగయ్య, వై.ప్రకాష్ రెడ్డి వారికి స్టేషన్లలో సీసీ కెమెరాలను మానిటరింగ్‌ను చూపించారు.

విద్యార్థులను అన్ని విధాలా తీర్చిదిద్దాలి

ఓయూ ఫ్యాకల్టీ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ నాగేశ్వర్‌రావు



సమావేశంలో పాల్గొన్న డాక్టర్ ఆర్. నాగేశ్వర్‌రావు, డాక్టర్ రచన కుమార్

అబిడ్స్: విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు విద్యా సంస్థలు ప్రత్యేక కృషి చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ ఆర్. నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఇంజనీరింగ్ కళాశాలలు విద్యార్థులను వివిధ రంగాల్లో ప్రావీణ్యం చెందే విధంగా తీర్చిదిద్దుతున్నాయని ఆయన అన్నారు. అబిడ్స్ మెథడిస్ట్ ఇంజనీరింగ్ కళాశాలలో రెలెవెన్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ పర్‌స్పెక్టివ్ అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యా సంస్థలు దేశంలోనే గాక ప్రపంచస్థాయిలో పోటీని తట్టుకుంటూ ఎదుర్కొంటూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నాయన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పేరు, ప్రఖ్యాతలు విశ్వవ్యాప్తంగా ఉన్నాయన్నారు. కాలిఫోర్నియా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ లీడర్‌షిప్ డీన్ డాక్టర్ రచన కుమార్ మాట్లాడుతూ మెథడిస్ట్ ఇంజనీరింగ్ కళాశాల అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులను ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్యార్థులుగా తీర్చిదిద్దడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలు, ఉత్తమ విద్యను అందించేందుకు విద్యా సంస్థలు ప్రత్యేక కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మెథడిస్ట్ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి కృష్ణారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ. సచిన్, ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, డీన్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ లక్ష్మీపతిరావు, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ పాల్గొన్నారు.

గంగపుత్రుల సంక్షేమం కోసం రూ.20కోట్లు కేటాయించాలి

మంత్రి జోగు రామన్నకు గంగపుత్రుల సంక్షేమ సంఘం వినతి



మంత్రి జోగురామన్నకు వినతిపత్రం ఇస్తున్న ప్రతినిధులు

హిమాయత్‌నగర్: రాష్ట్రంలోని గంగపుత్రుల సంక్షేమం కోసం పదిఎకరాల స్థలంలో గంగపుత్ర భవనం నిర్మించాలని అటవీశాఖ మంత్రి జోగురామన్నను తెలంగాణ గంగపుత్ర అభివృద్ధి సంస్థ ప్రతినిధి కోరింది. ఈ మేరకు శనివారం మంత్రిని కలసి వారు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు గాలి సత్యనారాయణ మాట్లాడుతూ వృత్తిపరంగా చేపలను పట్టుకుని జీవనం సాగించే గంగపుత్ర కులస్తులు విద్య, వైద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. వీరి అభ్యున్నతికోసం రూ.20కోట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. చేపలను పట్టుకునే స్థలాన్ని రెండున్నర ఎకరాల నుంచి ఒక ఎకరంకు కుదించేందుకు తీసుకొచ్చిన జీఓ-6ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మంత్రిని కలసిన వారిలో కన్వీనర్ సందిరి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, నాయకులు జి.కొరమయ్య, కె.మినారాజ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

తొలి ఉమ్రా యాత్ర షురూ..

బిస్మిల్లా టూర్స్ అండ్ ట్రావెల్స్ ఎండీ హబీబ్ కూలీ



సాక్షి సిటీబ్యూరో: నగరం నుంచి దాదాపు 150 మంది భక్తులు మక్కా వెళ్లారని బిస్మిల్లా టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ హబీబ్ అబ్దుల్ ఖాదర్ హబీబ్ కూలీ పేర్కొన్నారు. 2018 సంవత్సరంలో తొలి ఉమ్రా గ్రూప్ యాత్రికులు శనివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి సౌదీఅరేబియాలోని ఉమ్రాకు యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా సంస్థ ఎండీ హబీబ్ మాట్లాడుతూ. రాష్ట్రం నుంచి వెళ్లిన యాత్రికులకు మక్కా,మదీనా నగరాల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా భోజన, వసతులు కల్పించినట్లు తెలిపారు. మన రాష్ట్రంతో పాటు దేశంలోని ఇతర టూర్ ఆపరేటర్లు కల్పించని వసతులు తమ సంస్థ కల్పిస్తుందని కేంద్ర మంత్రిత్వ శాఖ తమ సంస్థకు గౌరవం ఇచ్చిందన్నారు. మక్కా మాదిరిగానే మదీనా నగరంలోని ఇస్లాం తొలి మసీదు కాబాలో ప్రత్యేక నమాజ్ నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా ముహ్మద్ ప్రవక్త రౌజా సందర్శనతో పాటు మదీనా నగరంలోని ఇతర పుణ్య క్షేత్రాల సందర్శక కూడా చేయిస్తామన్నారు. ఈ యాత్ర దాదాపు 15- 20 రోజుల వరకు ఉంటుందన్నారు.

BIRTHDAY GREETINGS



Automobiles

VEHICLE FOR SALE

■ SALE - A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles-Reg. In Andhra Pradhesh. Ct: 9912395688. [IA-0029]

Education

■ Winter Offer: Ms-Office - 499/-, ADV-Excel - 999/-, Spoken English, Tally Erp9 Classes Starts from Monday - Ameerpet. 7799022867/9849702867 [H-695140]

■ Direct 10th, Inter, One Sitting, BA, B.Com, B.Sc, BBA, MA, M.Com, M.Sc, B.Tech, M.Tech, UGC Recoginised Universities. Cont Admission Guru. 9676838726, 9121572861 [HA-3819]

DISTANCE EDUCATION

■ Direct 10th, Inter, Degree (All), PG(All), MBA, MCA, B.Ed, D.Ed, B.Tech, ITI, LLB, M.Ph, Ph.D, St.Aloysius March Exams. 9160081597, 7093266087. [HA-50868]

■ Acharya Nagarjuna University All BA, B.Com, B.Sc, BBA, BCA, BLIS., All MA, M.Com, M.Sc, MBA, MCA, MLIS., All PG, Diploma/OMA 100% Pass Gurantee. Ph: 9866164893/ 9133618584. [H-694882]

■ SSC/Inter NIOS 100% Pass Guarantee B.A/B. Com/B.Sc/ M.A, M.Com/ M.Sc, M.B.A., M.C.A., GEETHAM, ANU, KAKATHIYA, MKU UNIVERSITIES. 9121496078 [H-695079]

SPOKEN ENGLISH

■ ఎన్నో ఇనిస్టిట్యూట్‌లలో నేర్చుకున్నప్పటికి ఇంగ్లీషులో మాట్లాడలేకపోతున్నారా? ఎవ్వరికైనా (0-9) ఫార్ములా ద్వారా మీ ఇంటి వద్దనే నేర్పించి ధారళంగా మాట్లాడించగలము ఫోన్: 8341863221 [H-694895]

TUITIONS

■ Varshini Academy (Regd) Exp. Lecturers for Inter, Maths, Physics, Chemistry, Botony, Zoology, Sanskrit, NEET, IIT, EAMCET, 1st to 10th, CBSE, ICSE, SSC. 9553799966, 9030199921. [H-695366]

■ Gajularamaram near Usha mullapudi hospital, wanted lady home tutor for 1st, 2nd, 3rd, 4th classes CBSE. English fluency is must. 8639356077/9441780017 [H-684164]

Goods

PACKERS & MOVERS

■ S.S.S.ప్యాకర్స్&మూవర్స్ లోకల్,ఆల్ ఇండియా D2D. DSNR, Uppal, V.Puram 90320 28929, Sec, ECIL:9394428929, KP, M.P.: 9391072529, VJA, GNT, VIZ,CHE,BNG. [H-684106]

■ Sri Siri Packers & Movers H.O: Vishakapatnam B.O: Hyderabad Rajamundry, VJA, Guntur, Pune, Mumbai, Chen, Bng. Ph: 9391237185, 9666481748. [H-684125]

Real Estate

■ నాదర్‌గుల్, బడంగ్‌పేట్, బొంగుళూర్, మంగల్‌పల్లి, యంజాల్, ఇంజాపూర్, గుర్రంగూడ & పరిసర ప్రాంతాలలో ప్లాట్లు అమ్మబడును సంప్రదించువారు సం:9391047210, 9490680963. [H-695959]

■ ఉచితంగా టూ వీలర్. రూ.999/- ఫీజుతో పరిశ్రమలు, ఇల్లు, పొలాలు, తోటలు కొన దలచిన, అమ్మదలచిన & లీజుకు సంప్ర: వాస్తు ప్రకారం ఇల్లు కట్టించబడును. 9502274363. [H-684407]

ARCHITECTS & ENGINEERS

■ HMDA/ GHMC/ DTCP... Building Plans & Designs, Layout Permis sions, online Submissions/ Appro vals, LRS/ BRS, TS-IPASS. 90307 45554. [H-695929]

COMMERCIAL

■ L.B నగర్ To నాగోల్ మెయిన్ రోడ్‌కు ఆనుకొని హాస్పిటల్‌కి, సినిమాహాల్స్‌కి, కంపెనీలకి, షోరూంలకు మరియు అపార్ట్‌మెంట్స్‌కు అనుకూలముగా ఉండు స్థలములు కలవు. సంప్ర: 9121866324. [H-684503]

■ Urgently Require Above 5000 sft Constructed Building for a reputed group of school at motinagar. Ph: 9866953663 [HA-3645]

■ Attapur Pillar No. 143, G+3 Floor Building Available for Office or School/College or Hostel. Ph: 7406577878, 9246817498. [H-695813]

FLAT FOR SALE

■ సైనిక్‌పురి వెనుక యాప్రాల్ సర్కిల్ 2, 3 కొత్తబెడ్ రూమ్స్ డీలక్స్ మోడల్ ఫ్లాట్స్ రెడీ టూ ఆక్యుపై & కన్‌స్ట్రక్షన్ జరుగుచున్నది. అమ్మకానికి కలదు. 9246214750/54 [H-696437]

■ BHELకు 6 కి.మీ. దూరంలో ORRకు దగ్గరగా బీరంగూడ రోడ్డు క్రిష్ణారెడ్డి పేట్ దుర్గానగర్ లే అవుట్ నందు రెడీ టు ఆక్యుపై HMDA అప్రూవ్ 1350 sft, 2BHK, 3BHK sft 2500/- . 8143710087/9848853982 [H-695142]

■ మల్కాజ్‌గిరి వెంకటేశ్వర నగర్ రాఘవేంద్ర మఠ్ దగ్గర E/F 2BHK 700 sft Flat, A/C, గీసర్, మోడ్రన్ కిచెన్ with చిమ్నీ, T.V. స్టాండ్, ఇన్వెర్టర్‌తో 23 Lakhs నో బ్రోకర్స్. 9246348343/ 9441666885 [H-696445]

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతి దగ్గర లో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర © 99897 89749 [B-686]

■ Banjarahills/ Somajiguda/ Srinagar Colony Brand New/ Resale Excellent Flats Rs.60 Lakhs to 3 Crore (Neg.) Ph: 9908822781. [H-695678]

■ Manikonda 3 BHK Flat 1635Sft N/F in 5th Floor Fully Furnished 6 yr's Old Near golden Temple Backside of Food Bazar. Ph: 9908115259, 9246181119. [H-684023]

■ Neredmet 'X' Roads Near Ramakrishnapuram Rythu Bazar, 2 & 3 BHK Ready to Occupy Dlx flats, in a gated community of 75 flats. 9440148865/9849529518 [HA-51321]

■ Gajularamaram, Mahadeva puram 2BHK 1180 sft, E/F, 5th floor, car parking, lift, GHMC Approved. Contact: 9885325054 [H-684158]

■ Semi-Furnished One Bed Room Studio Flat for Sale In Hi-Tech City Near Inorbit Mall & Raheja Mind Space for Rs. 35 Lakhs Only with Excellent Rentals. 9849057775 [HA-15098]

■ Two BHK Flat with Car Parking (3Year Old) for sale at Sai Sreeja Apartments, Rampally 'X' Road, Nagaram-Hyd. Call me at 09483545595 [H-684176]

■ GK's Pride Near Sainikpuri 1053 to 2768 Sft. 2,3 & 4 BHK Super Luxury Flats, Gated Community world Class Amenities. Ph: 9000009122 / 21. [HA-6854]

■ Beeramguda APt Flats for sft 2000/- open Plots 3500 - 35000 Sq.yds, Indp. Houses 35 Lakhs - 65 Lakhs, Villas 50 Lakhs - 85 Lakhs, Duplexes 55 Ls - 75 Ls. 9502746943 [H-695071]

■ Czech Colony, Sanath Nagar Luxurious 3 & 4 BHK Flats for Sale. Highend specifications, Handing over possession within 1 month, very few flats left, very peaceful locality in street No.4. Ph: 8712868409, 040-23818090. [H-695558]

FOR SALE

■ HYD పెద్ద అంబర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్కు ఆనుకొని లోపలి వైపు ఆనుకొని 17యం. లేఅవుట్ పొలము అమ్మబడును © 72870 26047 [O-561897]

HOUSE FOR SALE

■ రంగారెడ్డి జిల్లాలో 12 లక్షలకే 2 BHK ఇల్లు 2,50,000 కే ఇంటి స్థలం, వాటర్, ఎలక్ట్రిసిటీ, B.T. రోడ్స్, EMI అవకాశం, 50 వేలు డిస్కౌంట్ 3 రోజులు మాత్రమే. 8179825874. [H-684126]

■ INDP. 30 L & Duplex హౌస్ HMDA హయత్‌నగర్ హైవే గేటెడ్ కమ్యూనిటీ అన్ని వసతులు లోన్స్ భీమ్ రెడ్డి. 8885060741, 8885060742. [H-695491]

■ కొత్తపేట డాక్టర్స్ కాలనీలో సౌత్‌ఫేస్ 153 గII స్టిల్ + 2 ఫ్లోర్స్, కొత్త ఇల్లు మార్బుల్ ఫ్లోరింగ్, పాల్ సీలింగ్, 95 లక్షల మాత్రమే. సంప్రII బిల్డర్ హరి - 9849688626 [HA-16800]

■ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ దగ్గర ORR పెద్ద గోల్కొండ ఎగ్జిట్ నుండి 3 కి.మీ. దూరంలో 600 చ॥గ॥ స్థలంతో 4 వేల చ॥అ॥ విస్తీర్ణం గల ఇండ్లు కలదు. 7658948877, 8185045778. [H-695594]

■ ఉప్పల్‌కి దగ్గరలోని కావేరి సింగారం ప్రాంతంలో కేవలం 34,25,000/–లకే INDP ఇల్లు (HMDA Layout) 111 గII 2 BHK, W/F, E/F, వరంగల్ హైవేకి 3km, Bank Loan Avail. Ph:9133563536/9177308040 [H-684183]

■ ఉప్పల్, బోడుప్పల్, చెంగిచర్ల, అన్నోజిగూడ యందు HMDA అప్రూవ్ అపార్ట్‌మెంట్ ప్లాట్లు, ఇల్లులు మరియు ఓపెన్ ప్లాట్లు కలవు. Contact: 8309812034 [H-684185]

■ House for Sale 200 Sq. DS G+1 W/F Ayyappa Colony Dammaiguda. Kapra Plot for Sale 200 Sq. DS S/W. Ph: 9346235444, 9848415819. [H-695677]

■ At Sainikpuri, Opp to Siddhi Convention Resturent, Telecom Colony Prime Location Near to Main Road Proposed New DLX Indp E/F 2BHK House's in 140/Sq.yds 1100 sft @ 68 Lakhs Only with Car parking well developed colony. Ph: 8367456799/ 7097506554 [HA-51576]

■ D.D. Colony, 6th Gate from Ahobil Mutt Temple, 712 Sq.Yds, 10,500 Sft, Top Quality, 100% Vasthu, Banglow for Sale. Ph: 8142211266/ 9885000093 [H-684267]

■ HMDA muttangi independent villas 150 Sq.y, 1150 sft built up area 36L onwards gated community open plots available. Contact: 9515715239 [H-684157]

■ ECIL, Nagaram, Satyanarayana Colony, Aravind Nagar Col. 266 S/y S/F 3 BHK @ 68L and 266S/y N/W 3BHK @ 67L. Ready to Occupy. Ph: 9000255188, 9000055188. [HA-19739]

■ A.S.Rao Nagar. G+1, S/F, 300 SQY 1.5 Cr, Kamalanagar 240Sqy 6000Sft E/F 2.5 Cr Surrounding Areas Res, Comm, Plots, Flats & Duplex Houses Sales & Purchase. 9849215886. [H-696296]

■ Indp House for Sale, 158 Sq.yds, 1250 sft Slab Area, 2BHK, Old Alwal, Ayyappa Nagar Colony, Car parking, 24Hrs Bore water & Manjeera, 75Lakhs Nego. 9100305846/ 7075236447 [H-684171]

■ Rent @ 1.5 Lakhs per month KPHB Colony, Gokul Plots Ind House G+5 Floors Building 11,000Sft East Facing for Sale. Ph: 9989250000. [H-684155]

■ Independent House for Sale. G+2, 172 Sq.yds, Well Furnished with all Amenities, Himayathnagar 500029 Genuine Parties. Ph: 9000192085 [H-695675]

■ Last Few Villas ! Good Quality, Great Brand, Fabulous Amenities Incredible Price ! 188 2/4 BHK Villas on 10 Acre. Gated Community, Near Infosys Pocharam. 79 Villas Completed. Ph: 7032726321. [H-695437]

■ Independent 2BHK LRS Paid Houses at Ghatkesar in Gated Community Nr ORR. DTCP Open Plots at Rudraram 7500 per Sq.Yd. with all Devp. Bank Loan Avail. 9666508259, 9100417846. [H-695375]

LAND FOR SALE

■ పటాన్ చెరువు – దౌలతాబాద్ రోడ్డు 13km పరిధిలో 120 ఎకరాల ఫామ్ ల్యాండ్ మలబార్, వేప, డ్రిప్ ఇరిగేషన్, 30, 40, 60 రోడ్లులలో 1/4, 1/2, 1 ACR ల్యాండ్ అమ్మబడును. గజం: 1200/–. Ph: 9290826832 [HA-3434]

■ 6 ఎకరాల ల్యాండ్. ఫ్రీ జోన్, 20km దూరంలో శంషాబాద్, మెయిన్‌రోడ్ @ హైతాబాద్ Village, 24 Lakhs, 1 ఎకరం. ఫోన్: 9959343172/8686556636 [HA-4298]

■ ఆరాంఘర్ సమీపంలో Godownలు, పారిశ్రామిక Sheds మరియు Stockyards అవసరాల కోసం 605 చ॥గ॥లు ప్లాట్లు అమ్మకానికి కలవు. NH-7కు 500 మీటర్ల దూరంలో కలవు. Ph: 6281777241. [H-684215]

■ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ దగ్గర ORR పెద్ద గోల్కొండ ఎగ్జిట్ 4 కి.మీ.లో 6 ఎ॥, 8 కి.మీ., దూరంలో 8 ఎ॥, మహేశ్వరం నుండి 5 కి.మీ. దూరంలో 8 ఎ॥ ల్యాండ్. 7658948877, 8185045778. [H-695596]

■ 134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిలి మండలం అర్వేసుపాడు గ్రామం NH15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. సంప్ర : 94401 83778, 94917 79999. [P-1505]

■ Maheshwaram, Land for Sale 2,420 Sq.yds, 1/2 Acre 1.5 Kms from town, 100 sft road near mesco High-School Poultry Farm. Ph: 9848597018 [H-695852]

LEASE / RENT

■ Lease/ Rent Indep Duplex 2500sft, Single AC, 2 Car Parking, Near Malkajgiri Railway Station, Phone Number. 9741626082/ 8125145735 [Online-5162]

PLOT FOR SALE

■ గండి మైసమ్మ 'X' రోడ్ వద్ద, ORR లోపల న్యూ HMDA అప్రూవ్ వెంచర్‌లో ఇంటి స్థలాలు with LP No: 0046/HMDA/ 2017. చ॥గ॥ రూ. 13,700/–లకే. బ్యాంక్ లోన్స్ & స్పాట్ రిజి॥. 9951381533. [H-695932]

■ ఫ్రీ లాంచింగ్ ఆఫర్ Rs.1299/- Sqyd ఫామ్ ల్యాండ్స్ @ బెంగుళూర్ హైవే Nr. పోలేపల్లి సెజ్. మలబార్ & ఎర్రచందనంప్లాంట్స్‌తో అమ్మకానికి కలవు. ఫ్రీ రిసార్ట్ మెంబర్‌షిప్. 7729954545. [HA-4252]

■ 2500/– రూ.లకే గజం. శంషాబాద్ నుండి 12KM, NH-7 తిమ్మాపూర్ MMTS దగ్గర అభివృద్ధి చెందిన స్థలంలో ఎర్రచందన చెట్లతో 200 గజాల + ప్లాట్లు ఫ్రీ సైట్ విజిట్. సంప్ర: 8790302505. [H-696444]

■ హైదరాబాద్‌లో హయత్‌నగర్, అంబర్‌పేట, కోహెడ, జనచైతన్య & శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. వెంటనే సంప్రదించండి. ఫోన్: 9849123347. [H-696434]

■ భువనగిరి టౌన్‌లో YTDA అప్రూవ్ గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK Indp. Houses మరియు ఓపెన్ - ప్లాట్లు కలవు. 1KM from భువనగిరి రైల్వే స్టేషన్ క్లబ్ హౌస్ స్విమ్మింగ్‌పూల్స్. Loan Available. 9666827586. [H-684457]

■ L.B.Nagar నుండి 18 KM లలో సాగర్ హైవే శేరిగూడ/ పోచారం నందు EMI పద్దతిలో అన్ని వసతులతో ప్లాట్లు లభించును. Ready to Construct, Nr. కలెక్టరేట్. Eng. కాలేజెస్. 8309698826. [H-695954]

■ మార్కెటింగ్ ఏజెంట్స్‌కు సువర్ణావకాశం. అమ్మడానికి సులువుగా కొన్నవారికి సంతృప్తి నిచ్చే మా ప్లాట్స్ మార్కెటింగ్ చేసి మీరు ప్లాట్స్ పొందొచ్చు. ఫోన్: 9494286715. [H-695000]

■ సాగర్ హైవే ఆదిభట్ల బొంగుళూర్, ఇబ్రహీంపట్నం పరిధిలో HMDA Open Plots @ 6000/- - 9000/- per Sq.yd. గురుదత్త డెవలపర్స్. Ph: 9490112406, 9100984375. [HA-8486]

■ 999/– గజం బెంగుళూర్ హైవే, కొత్తూరు JPదర్గా దగ్గరలో 200, 400 గII Nr. Amazon, J&J, P&G, L.V. ప్రసాద్, Eye Instt. Natco, స్పాట్ రిజి॥ Ph: 9963855779. [H-695676]

■ అప్పా జంక్షన్ @ చిలుకూరు విలేజ్ ప్రక్కన 200 ఎకరాలు వెంచర్‌లో 80/40 Ft. 10 సం॥ల మామిడి మొక్కలు రిసార్ట్‌తో ఫామ్ ప్లాట్స్ కలవు. 9642366789. [HA-1752]

■ వరంగల్ హైవే ఆలేర్ దగ్గర సువిశాలమైన వెంచర్ మలబార్ నీమ్ ప్లాంటేషన్‌తో 100 గ॥లు కే॥ 1,20,000 రూ.లు మాత్రమే. ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి గోవా టూర్ ఫ్రీ. 7995378289, 9346495355. [H-684265]

■ గజం కేవలం 1199/– Nr. పటాన్‌చేరువు గజం కేవలం 1299/- Nr. Sez జెడ్చర్ల. గజం కేవలం 1999/– Nr. చౌటుప్పల్. DTCP గజం–3399/– Nr. కడ్తల్. సం॥ 9701463709 [HA-8375]

■ ప్రపంచ స్థాయిలో మహాద్భుతంగా అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట దేవస్థానం దగ్గరలో కేవలం 4 లక్షలకే 200 గజాల స్థలం. 9505020202. [HA-51179]

■ హయత్‌నగర్ రామోజీ ఫిల్మ్‌సిటీ ORR కి దగ్గర కేవలం రూ: 4,500/–లకే చ॥గ॥ ఇప్పుడే ఇల్లు కట్టుకునే విధంగా అన్ని Devp. తో ఇండ్ల మధ్య ప్లాట్లు. ఫోన్: 8897836666, 9849364477. [HA-765]

■ Adibatla HMDA అప్రూవ్ All డెవలప్డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-921]

■ వరంగల్ హైవే ఫేసింగ్ L.P.No. 96/2016 గేటెడ్ లే–అవుట్‌లో బ్యాంక్ లోన్ సదుపాయంతో ఇండ్ల స్థలాలు. సంప్ర: 7702113618 [HA-749]

■ AP రాజధాని అమరావతి, ఔటర్ రింగ్‌కి దగ్గరగా మధ్య తరగతి వారికి అందుబాటులో మెయిన్ రోడ్డు ఫేస్ వెంచర్ నందు ప్లాట్స్ చ॥గ॥ 3000/- & CRDA ప్లాట్స్ కలవు. © 9392975859 [B-699657]

■ జన చైతన్య హౌసింగ్ నందు పాస్ బుక్స్ మరియు ప్లాట్లు కొనబడును/ అమ్మ బడును. రాజశేఖర్ జనచైతన్య 9246335812/ 8309108769 [H-695523]

■ కాప్రా మున్సిపాలిటీ మెహర్‌బాబా (B) కాలనీలో సర్వే నెం. 663, 671లో 266.67 చ.గ. S/F ప్లాటు అమ్మకమునకు కలదు. చుట్టూరా ఇళ్ళు మరియు జనప్రియ విల్లాస్ కలవు. స్పాట్ రిజి॥ Ph: 7702297932. [H-684014]

■ ఇన్‌వెస్ట్ గురించి అబ్దుల్లాపూర్ మెట్, శక్తినగర్, బాట సింగారం, కొత్తగూడెం, తుర్కాన్‌పేట్, (గ్రీన్‌సిటీ) వెంచర్‌లోని ప్లాట్లు కొనబడును. 9866614238 [H-684167]

■ అమీన్‌పూర్ Opp: సుల్తాన్‌పూర్ మెడికల్ డివైజెస్ పార్కు, BHEL, చందానగర్, బీరంగూడ దగ్గరలో అందుబాటు రేట్లలో ప్లాట్లు మరి కొద్ది రోజులు మాత్రమే. 9553015654. [HA-11728]

■ నాదర్‌గుల్, ఆదిభట్ల, బడంగ్‌పేట్ నందు ప్లాట్లు కొనబడును/ అమ్మబడును. జె.వి.యాదవ్, B.రవి యాదవ్. ఫోన్: 9392480022, 9059414806. [H-595698]

■ నూతన రాజధాని, కంచికచర్ల దగ్గరలో NH-9, బి.టి. రోడ్ ప్రక్కన, AP CRDA No. 74/2016 అప్రూవల్ ప్లాట్స్, చ॥గ॥ రూ. 1900/–, 2900/–,4500/–,6500. © 92464 60822 [B-685]

PLOT FOR SALE

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్ రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు, చ।।గ।। రూ. 4900/-, 7900/- మీ సొంతం. ✆ 99486 43388 [B-684]

■ శంషాబాద్‌కు దగ్గర 200 చ।।గ।। ప్లాట్లు 3,00,000/- మాత్రమే. EMI 30X7000 RTC Bus రోడ్ ఫేసింగ్ డైరెక్ట్ కంపెనీ ఆఫర్ M.S.ఎస్టేట్. ఫోన్: 9949190981. [HA-5007]

■ పవిత్ర పుణ్యక్షేత్రం యాదాద్రిలో YTDA అప్రూవ్ లే-అవుట్‌లో ప్లాట్లు ఆకర్షణీయమైన ధరలలో లభించుటకు సంప్ర: 7386937708, 8106348036. [HA-771]

■ BB నగర్‌లో గృహ నిర్మాణానికి అనువుగా ఉన్న HMDA లేఅవుట్‌లో 100' సిటీ బస్సు రోడ్డు నందు 150, 200 చ।।గ।। ప్లాట్లు కలవు. EMI సౌకర్యం న్యూ ఇయర్ ఆఫర్ చ।।గ।। 3,699/-. ఫోన్:9949912266. [HA-409]

■ ఆదిభట్ల TCS దగ్గర కొత్త కలెక్టరేట్‌కు ఆనుకుని అన్ని రకాల Devp's గల HMDA, లే అవుట్‌లో ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్ మీరు కోరుకునే వాస్తు ఫేసింగ్‌తో. ఫోన్: 9652616281. [H-684269]

■ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ దగ్గర ORR పెద్ద గోల్కొండ ఎగ్జిట్ నుండి 3 కి.మీ. దూరంలో 600 చ।।గ।।లు. 6 ప్లాట్లు గేటెడ్ కమ్యూనిటీలో 40అ।।ల రోడ్డు. 7658948877, 8185045778. [H-695595]

■ గృహ నిర్మాణానికి అనుకూలం 100 గ।। 99 వేలకే Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ 50% కే. రిజి।। & 50% వాయిదాలు, ఆఫర్ 10 కస్టమర్లకు. ఫోన్: 9542967615. [HA-772]

■ నల్గొండలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేచర్ స్మార్ట్ సిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మ బడును. 80% బ్యాంక్ లోన్, స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యం కలదు. 9866352723, 8121018142. [H-695866]

■ భువనగిరి బైపాస్‌కి 1/2 KM చేరువలో నీలగిరి థియేటర్ ప్రక్కన Prime లోకేషన్ లో HMDA అప్రూవ్ లే-అవుట్ నందు బ్యాంక్ లోన్ సదుపాయంతో ప్లాట్లు. ఫోన్: 9396882299, 9177151699. [HA-774]

■ కాకినాడ స్మార్ట్ సిటీ తూరంగి & కరప ADB రోడ్ పెద్దాపురంలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, 80% బ్యాంక్ లోన్ లభించును. సంప్ర।। 9491253666. [WB-41759]

■ ఆదిభట్ల Near మంగళపల్లి HMDA Layout అభివృద్ధి చెందిన ప్లాట్లు TCS, కలెక్టర్ ఆఫీస్ దగ్గర. KS Reddy-9849108014 [HA-7166]

■ 1199/- చ।।గ।। పటాన్‌చెరువు ORR సమీపంలో HMDA పరిధిలో 120 ఎ।।ల మలబార్‌సిమ్‌లో గేటెడ్ కమ్యూనిటీ ఫాంహౌస్ కలవు. ఫ్రీ సైట్ విజిట్. 9652284828. [H-684304]

■ నూతన రాజధాని అమరావతి నందు CRDA (LP.No:26/2017) చ।।గ।। కేవలం రూ.7999/- మాత్రమే. బ్యాంక్ లోన్ & స్పాట్ రిజిస్ట్రేషన్ సదుపాయం కలదు. 99591 27008, 88012 27266 [G-73]

■ HMDA బీబీనగర్ ప్లాట్లు, వరంగల్ హైవే DTCP, షాద్‌నగర్‌లో ప్లాట్లు & ఫాంలాండ్స్, బ్యాంక్ లోన్స్ కలవు అన్నిచోట్ల ప్లాట్లు/ఇండ్లు అమ్మబడును/ కొన బడును. సిటీ Outcuts. 9391603334, 9248342221 [H-695331]

■ బీబీనగర్ టోల్ ప్లాజా హైవే ప్రక్కన వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు. ఇళ్ళ మధ్యలో కొన్ని ప్లాట్లు కలవు చ।।గ।। 4,500/- మాత్రమే. సాయిలక్ష్మి టౌన్‌షిప్. Ph: 9030211888, 9391791888. [H-695719]

hmda Approved Residential Plots
RAMPALLY @ BOGARAM
Near Warangal High Way
L.P.No.01/LO/PLG/HMDA 2016
★ 1 KM from ORR ★ 4 Min. Drive to Gatkesar ★ Near Srinidhi Engg. College
Pocharam County
Live life your way...
with Bank Loans
✆9100944427, 9642234083

hmda APPROVED PLOTS
L.P.No.1325/lo/ZD-SKP/HMDA/2011
@ KOLLUR and @ MOKILA
★ Near Gachibowli
★ Surrounding by Int. Schools
★ Adjacent Lahari Resorts
★ Near ICFAI University
with Bank Loans
✆9100944427
7993325978

hmda Approved PLOTS FOR SALE
NR.TUKKUGUDA
L.P.No.101/LO/PLG/HMDA 2016
★ Near Srisailam Highway
★ Near Schools & Hospitals
★ 10 Min. Drive from Int. Airport
★ Near ORR, FAB City
★ 30 Min. to Gatchibowli
WITH BANK LOANS
✆9100944427, 9642234083

hmda APPROVED RESIDENTIAL PLOTS
@INDRESHAM
L.P.No.04/LO/PLG/HMDA 2017
NEAR PATANCHERU
Excella Greens
★ Close to ORR ★ Gated Community
★ Near ICRISAT, BDL
★ BHEL Township - 10 Min. Drive
★ Surrounding Colleges, Schools
with Bank Loans
✆9100944427
9642234083

■ ఇల్లు కట్టుకోవడానికి DTCP లేఅవుట్ 60 గ।।. 69 వేలకే. Nr.ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, నియర్ సువర్ణ భూమి ఆఫర్ ఈ రోజు మాత్రమే. 9542637779. [HA-773]

■ పఠాన్‌చెరు, ముత్తంగి, ఇస్నాపూర్, ఇంద్రేషం ప్రాంతాలలో ప్లాట్లు అమ్మబడును, కొనబడును. సంప్ర: 9346802356, 9848276238. [H-695528]

■ గండిమైసమ్మ చౌరస్తా దగ్గరలో సారెగూడెం లక్ష్మీ గణపతి ఎన్‌క్లేవ్‌లో, 300/150 గ।।ల E/F, రిజిస్టర్ ప్లాట్లు అమ్మబడును. 9500 చ।।గ।।కి. ఫోన్: 9246833359, 7386955119. [H-695679]

■ Narapally 250Sq y, in Mahalaxmi Layout, nr.Highway & 1100Sq y, in Prathyusha Enclave Opp: Venkatadri Township ph: 7702194999/ 9246843366. [H-695498]

■ Grand Launching HMDA Approved Indp. Houses, Duplex Villas & Open Plots @ Ghatkesar Nr. Rampally 70% Bank Loans. Ph: 9398166256. [HA-408]

■ Sainikpuri Beside Janapriya Villas GHMC Aproved Gated Community East 183 Sq.Yds, West 166Sq.Yds & North 220 Sq.Yds Plots for Sale. Ph: 9703127766, 9885715039. [H-696269]

■ ECIL, Nagram Near Main Road SN Colony 300Sqyd's W/F Phase-I, CC Road, LRS Full Paid, No Brokarage Ph: 9515363406, 8309784846. [H-684008]

■ Badangpet MCR Colony road No.6, 193 Sq. yds west facing corner plot clear title spot registration for sale. Ph: 9440700918/9849625929 [H-695192]

■ HMDA Approved Plots for Sale. Fully Developed Ready for Construction Just 8 km from ECIL 'X' Roads, Sec-Bad, Near Nagaram. Ph: 9912953627 [H-695674]

■ 100 Acres Mega Project Prelaunching Festival Offer:Per S.Yd.2699/- Only. Loan Avail. Near Shankerpally All Emnities+Club House Life Time Membership Free. 9989366123, 9959440503. [H-684177]

■ J.B.SERENE City HMDA Ibrahimpatnam, Gurunanak College: 540 Acres L.P.No: 0045/17 on Sagar Hiway, Facing 70%. Bank Loan. Ph: 9949049185. [H-695957]

■ Suchitra Circle GHMC Approval Layout Corner Plots Avl., Bank Loan Avl., Near RTO Office & Dandamudi Enclave. Ph: 9000688530. [HA-932]

■ Development / DFBOT/ BOT 1500 Sq.Yds. Nr. Tarnaka, Mettuguda Residential Area, 2 Side Road N/E Facing for Financially Sound Developers 2 Cr R/Adv. Brokers Excuse. Ph: 9885721035. [HA-51387]

■ Adibatla 540 Acrs HMDA Layout Intl. Develop ments (5 floors, club house) Sagar Highway Facing beside Gurunanak Eng. College, ORR, TCS, JB Infra City. Loans Available. 9642900265/8639638161 [H-694086]

■ Near Mokila, Kondakal Village HMDA Approved, Nr. MMTS & Rlwy Coach Factory Plots & Houses @ Reasonable Price. @ T.S. Naidu. 9393012012, 9701234928. [H-10859]

■ Best Investment Approved Plots Multiple Choice @ Fast Developing Areas Ghatkesar Yadadri & Shadnagar Spot Regn. Free Security. 7799195959. [HA-1090]

■ Chilkur Open Plots for Sale 6.6 Lakhs Open Plot Available in 1000, 500, 266 Sq.Yds. Ph: 9866399977, 8122349999. [H-695654]

TO-LET

■ Well Equiped Designed Ready to Start Play School at D.K.Reddy Ameerpet is for lease/Rent. Cont: 9985187777, 6281122497 [H-696446]

■ 2300 Sft. 1st Floor Commercial Space for Rent/ Lease. Coching, Call Centers & Office Purpose. St. John's Road, Archana Arcade beside Sec-bad, Metro Railway Station, East Sec-bad. 9849324523. [H-695862]

■ Banjarahills Road No. 13A, 3 BHK Semi Dlx., Semi Furnished Flat, E/F 100% Vastu, 2200 Sft. Lift+ Car Parking for Tolet. Ph: 9848242587, 8885090999. [H-684168]

■ Cherlapally, Near ECIL, 2/3 BHK Flats and Villas 25 Acre Gated Community, Club House Swimmingpool, Generator Backup Must Visit ! Ph: 9701087656. [H-695436]

■ Nr. Konark Theatre Dilsukh Nagar Commercial Complex Shops for Rent Bathroom + Water Facility. Ph: 9441007799, 9866245935 [H-695492]

■ ECIL to 5km. 2200 sft గల 1^{st} & 2^{nd} Floor Commercial Space for Lease/Rent Hospital, Banks, Office Available. Sathya Narayana Colony. Bus stop. Nagaram. 7382819362, 6281524809 [H-695864]

■ Sri Sri Homes, Almasguda 2 BHK Independent House Plot 294, Contact: 9490302449, 24077456. [H-684170]

WANTED

■ Hyd సిటీలో IOCL పెట్రోల్‌బంకు కొరకు 600 గ।।పైన ప్లాటు రోడ్‌ఫేసింగ్ 70 అడుగుల ల్యాండ్ లీజుకు కావలెను. Ph: 9063455678, 9866677710. [HA-4354]

■ Required 2 to 6 Acres Land with in ORR Radial Roads through out City with 100/60 Ft Wide Road. Ph: 80749 67620/9440807020 (No Brokers). [H-694892]



AGRICULTURE

■ తలకొండపల్లి మండలం, గ్రామం, రంగారెడ్డి జిల్లా 9 ఎకరాల వ్యవసాయ భూమికి నీళ్ళ వసతి కలదు, అమ్మకము కలదు. సంప్ర: 9030378044 [H-694888]

FOR SALE

■ రుద్ర ఎలక్ట్రానిక్స్. LED, LCD, TV'S, Smart Phones, Laptops, AC, Fridge Brand New అమ్మబడును, కొనబడు ను. Ph:9642592872, 8008833050 [H-695928]

■ LED TV కొనబడును EMI క్రెడిట్ కార్డుపై వెంటనే లైన్ కలర్ జిరాక్స్ మిషను కెనాన్ జిరాక్స్ మిషన్ ఆఫీసు టేబులు మరియు AC అమ్మబడును. ఫోన్: 9701559955. [H-695593]

■ LED టీవీలు కొనబడును. శంషాబాద్ వద్ద 200Syd స్థలం గృహనిర్మాణానికి కలదు. వెంటనే అమ్మబడును. గజం: 2800 రూ. Ph: 8074924327, 7095770956. [H-695586]

■ టీ & కాఫీ పేపర్ కప్స్ 65ML/75ML హోల్ సేల్ & రిటైల్ ధరలకే అమ్మకానికి కలవు. ప్లాట్ నెం. 390, వివేకానందనగర్ కాలనీ, కూకట్ పల్లి. Ph: 9912879099, 9912348871. [H-694091]

■ Running Software Institute with Decent Interiors for Sale at Dilsukhnagar. Contact: 6281143980 [H-684187]

HOSTELS

■ DSNRలో మంచి రన్నింగ్‌లో ఉన్న లేడీస్ & బాయ్స్ హాస్టల్స్ అమ్మబడును, కొనబడును & ఖాళీ బిల్డింగ్స్ హాస్టల్స్ కొరకు అద్దెకు ఇప్పించ బడును. సెల్: 99855 63434, 89195 56058 [YA-6474]

TAX CONSULTENCY

■ GST, Firm. society, trust, IT returns, pvt ltd, labour, food license, birth certificates, accounting passport, barcode, attestation services. 8247353063 [H-684163]

ASTROLOGY



■ శ్రీ హనుమాన్ జ్యోతిష్యాలయం శ్రీ పండిత్ T.R. శాస్త్రిగారు ప్రఖ్యాత జోతిష్యులు శ్రీహనుమాన్ ఉపాస కులు గత 30సం।।లుగా హైదరాబాద్‌లో నివసిస్తున్నా రు. జన్మ పత్రిక, మీ రెండు హస్తరేఖలు, ఫోటో చూసి మీజీవిత సంపూర్ణ భవిష్యత్తును శాస్త్రోక్తముగా తెలుప గలరు. విద్య, పరీక్ష, ఉద్యోగం, వ్యాపారంలో లాభ నష్టాలు, వైవాహిక సమస్యలు, సంతానం, వాస్తు దోషం, ఆరోగ్యం, ప్రేమ వివాహం మొ।। స్త్రీ పురుషు ల ఏ సమస్యలకైనా పరిష్కారం. ప్లాట్ నెం. 208, కింగ్స్ రెసిడెన్సీ Opp:శ్రీ వెంకటేశ్వర స్వామిగుడి, శ్రీనగర్‌కాలనీ. 040-48541004, 8296664051. [HA-178]

■ బ్రహ్మనాడి 8700 సం।।నాటి లిపి ఆధారంగా మీ బొటనవేలు చూసి జాతకము పరిష్కారాలు చెప్పబడును. సోమశేఖరరెడ్డి, 3-4-376/30, Old బసంత్ టాకీస్, కాచిగూడ X రోడ్. 9848372482. [HA-51446]

■ మీ అదృష్టరేఖలు మీ అరచేతిలో ఉన్నాయి. మీ కలలు సాకారము చేసుకోండి. కాల్: 7036810123/ 8186868613. సువర్ణవకాశము. [H-695265]

■ కేరళ వశీకర్ణ మాంత్రిక జ్యోతిష్యం. ఉచిత భవిష్యం. ఖచ్చిత పరిష్కారం. స్త్రీ, పురుషుల ఎటువంటి కష్ట సమస్యనైనా 2 గం.ల్లో పరిష్కారం చూపబడును. సంప్రదించండి. శ్రీమణికంఠ ఆచార్య 98458 34890. [V-688782]

■ BABA JALAL SHAH వ్యాపార నష్టం, ఉద్యోగం, సంతానం, విద్య, విదేశీయానం, స్త్రీ/పురుషుల ఏ విధమైన సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కారం. ఫోన్: 8968738377. [H-694938]

■ శ్రీవైష్ణవిదేవి జ్యోతిష్యాలయం,విద్వాన్ పండిత్ శ్రీగురుప్రసాద్ మీ హస్తరేఖలు, జాతక, ము ఖలక్షణము చూసి జాతకము, భవిష్యత్తు తెల్ప గలరు. విద్య, ఉద్యోగము, వివాహ, భార్యాభర్త ల కలహాలు, లవ్, మ్యారేజ్, విదేశీ యానం, స్త్రీ, పురుషుల సమస్యలకు 9 రోజులలో వెంటనే 100% పరిష్కారం. ఇంటి అడ్రస్సు దుర్గానగర్ కాలని, హైద్రాబాద్ సెంట్రల్ వెనుక, పంజగుట్ట, వెంకటేశ్వర స్వామి టెంపుల్ రోడ్డు. ఫోన్: 9908547010. [H-694939]

■ Astrology & Vasthu Courses are Conducted on Sundays Eng/Tel @ Padmarao Nagar, Ameerpet, DSNR. Ph: 9618689361/ 9493191550 [H-695664]

BEAUTY CARE



■ సున్నిపిండి సోప్, హెయిర్ రిమూవర్ ఆయిల్, ఫెరివర్,క్లాసిక్‌బ్యూటీక్రీం,వాటర్ హైర్ ఆయిల్స్, స్త్రీల చెస్ట్‌ఫిట్ ఆయిల్స్ (450/-) బ్యూటీ ప్రొడక్ట్స్ కొరకు: 7901016209. [T-941801]

■ వసంత స్పా ఆయుర్ బాడీ మసాజ్, 100% హైజనిక్ మరియు స్త్రీ, పురుషులకు బ్యూటీ సేవలు. సంప్ర దించండి. ఫోన్: 8099559153 [H-696439]

■ ఫేషియల్స్, హెన్నా, బాడీమసాజ్, బాడీ పాలిసింగ్ *వెయిటలాస్ మసాజ్ *హోమ్ సర్వీస్ లేడీస్‌కు మాత్రమే. సంప్ర: 95021 96373, 97054 12759. [V-5208]

■ Shoba SPA Ayur Body Massage Aroma Body Relax M/F 100% Hygienic Beauty Services. Cont: 9533887325. [H-696440]

WANTED

■ బ్యూటీపార్లర్‌లో పనిచేయుటకు అనుభవం గల మరియు ఫ్రెషర్స్ కావలెను. ట్రైనింగ్ కూడా ఇవ్వబడును. @ Princess Beauty Care గాంధీనగర్, Hyd. 9966231859, 9640903573. [H-694093]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చోక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-695924]

■ మీ బంగారం బ్యాంకులలో గానీ, ప్రైవేట్ సంస్థలు, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడు ను. స్పాట్ క్యాష్. ఫోన్: 8374714873 [H-684018]

■ నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

■ అగర్‌బత్తి/ ఫ్లోరిడా/ టికెట్ ప్యాకింగ్ చేస్తూ రోజూ అధిక ఆదాయం స్త్రీ/పు।। సంపా దించుకోవచ్చు. (హోం డెలివరి), ధన్‌శ్రీ నాంపల్లి. 9030444383, 9704086431. [H-695527]

■ మీ బంగారం బ్యాంకుల్లో గాని ఏ ఇతర సంస్థల్లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 9550961658. [H-695768]

■ శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్ తక్కువ పెట్టుబడి నుండి పేపర్ ప్లేట్ మిషన్స్ అమ్మబడు ను.రామెటీరియల్&ట్రాన్స్‌పోర్ట్‌చార్జెస్‌ఫ్రీ.5సం।। ల బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. 8142865059 [G-676386]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-695769]

■ బాలకృష్ణ పాన్ బ్రోకర్స్ బంగారం మీద తాకట్టు ఇవ్వబడును. మీ బంగారం బ్యాంక్ లేదా వేరే సంస్థలో ఉన్నా కానీ ఆక్షన్‌కి వెళ్లంటే రిలీజ్‌చేసి రీతాకట్టు చేయబడును. (షరతులు వర్తిస్తాయి). 9704517420. [H-684551]

■ మన ఆరోగ్యం కోసం (8.5 PH) గల Alkaline Water ప్యూరిఫైడ్ కంపెనీలో అధిక ఆదాయం సంపాదించే సొంత వ్యాపారం కోసం ఏరియా వారీగా డీలర్స్ కావలెను. సంప్ర: 9393175179. [H-696331]

■ బ్యాంకుల్లో / సంస్థల నుండి తాకట్టు లో ఉన్నా మీ బంగారాన్ని విడిపించి మార్కెట్ ధరకు కొనబడును సంప్రదించండి. ఫోన్:8501962695 [H-695927]

■ మీ బంగారం తాకట్టు ఉన్నచో మా డబ్బు తో విడిపించి తిరిగి డబ్బు సదుపాయం కలదు & ఈ రోజు ఉన్న ఆన్‌లైన్ ధరకు కొనబడును. వెంటనే డబ్బు చెల్లించబడును. ఫోన్: 9133914499, 9133914455. [H-684216]

■ నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-694894]

■ Export కోసం క్యాండిల్స్ కావలెను. మీ ఇంట్లో ఉండి క్యాండిల్ తయారు చేసి రోజుకి అధిక సంపాదన. మీరు తయారు చేసిన క్యాండిల్స్ మేమే తీసుకొంటాము. శిక్షణ ఫీజు: 300/-. ఫోన్: 7075998425, 9502912040. [H-695515]

■ పెట్టుబడి, డిగ్రీలు, వయసుతో పని లేదు. తక్కువ టైంలో ఎక్కువ సంపాదనకై ప్రభుత్వ అనుమతి గల వెంచర్లలో 'ప్లాట్లు' ప్రమోట్ చేయుటకు పార్ట్/ఫుల్ టైం అడ్వయిజర్స్ (స్త్రీ/పు) కావలెను. Ph: 9989747897. [HA-1099]

■ మీ ఇంట్లో ఉండి క్యాండిల్స్ తయారు చేస్తూ రోజుకి అధిక ఆదాయం పొందండి. మీరు తయా రు చేసిన క్యాండిల్స్ మేమే తీసుకుంటాము. శిక్షణ ఫీజు:500/-. Ph:7036583788, 8790356590. [H-695511]

■ మీ ఇంట్లోనే ఉంటూ ట్యూబ్‌లైట్ చోక్ తయారు చేస్తూ ఖచ్చితమైన సంపాదన, తయారుచేసిన సరకు మేమే కొంటాం. బై బ్యాక్ అగ్రిమెంట్‌తో Ph: 8106699575/ 040-27843788 [H-695294]

■ కనీసం కష్టపడే Any నెట్‌వర్క్ లీడర్స్‌కు LIC ఏజెంట్స్‌కు, RMP & PMP లకు ఆశా వర్కర్లకు, హౌస్‌వైఫ్స్, పెట్టుబడిలేని గొప్ప సదావకాశం. Ph: 9346901382 [H-695520]

■ నిరుద్యోగానికి స్వస్తి చెప్పాలని ఉందా..? ఆకాశమే హద్దుగా అవకాశాల జోరు పెరగాలా..? ఆదాయం వైపు అడుగులు వేయాలని ఉందా..? అయితే.. Youtube నేర్చు కోండి. అతితక్కువలో.. LB Nagar. Ph: 8639362015 [H-694883]

■ మా దగ్గర తిరుపూర్ కాటన్ లెగ్గింగ్స్ హోల్ సేల్ రేటుకు అమ్మబడును. 100% కలర్ గ్యారంటీ. సంప్రదించండి. ఫోన్ : 7674821164 [H-684068]

■ పెట్టుబడి కావలెను. ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ యందు అధిక పెట్టుబడి పెట్టండి. పెట్టుబడికి తగ్గ స్థలం రిజిస్ట్రేషన్ చేయబడును. అగ్రిమెంట్, కాల పరిమితి 1 సం।।. 9848941699/ 9848346299 [H-684356]

మిగతా 8వ పేజీలో...

అబిడ్స్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

అబిడ్స్:	97053 48171
అఫ్జల్‌గంజ్:	97040 97897
నాంపల్లి:	97053 47216
సుల్తాన్‌బజార్:	90101 21388
జియాగూడ:	72071 58183
గన్‌ఫౌండ్రీ :	90005 35830
కలెక్టరేట్:	90005 35830



ఎగ్జిబిషన్.. అదిరెన్





ఫారూఖి స్టాల్‌ను ప్రారంభిస్తున్న నరోత్తమ్‌రెడ్డి



అబిడ్స్: ఎగ్జిబిషన్‌కు భారీ ఎత్తున సందర్శకులు తరలివచ్చారు. వీకెండ్ కావడంతో శనివారం 78వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన శాల సందర్శకులతో కళకళలాడింది. శనివారం మధ్యాహ్నం నుంచే సందర్శకుల తాకిడి ప్రారంభమైంది. శనివారం దాదాపు 40 వేలమంది ఎగ్జిబిషన్‌ను సందర్శించినట్లు ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు పి.నరోత్తమ్‌రెడ్డి, కార్యదర్శి చార్యులు వెల్లడించారు. సందర్శకులకు అసౌకర్యాలు కలుగకుండా సొసైటీ ఆధ్వర్యంలో మంచినీరు, ఇతర వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నగదు రహితంపై కానరాని ప్రచారం



నాంపల్లి: కేంద్ర ప్రభుత్వం డిజిటల్ ఇండియాలో భాగంగా ప్రవేశపెట్టిన నగదు రహిత లావాదేవీలు ఆశించిన మేరకు జరగడం లేదు. ప్రజల్లో, వ్యాపారస్తుల్లో సరైన అవగాహన లేకపోవడంతో మూన్నాళ్ల ముచ్చటగానే పరిస్థితి మారింది. అనేక చోట్ల ఈ పథకం ఉద్దేశం ఏమిటో కూడా తెలియడం లేదు. పెట్రోల్ బంకులు, బంగారం, బట్టలు, మాల్ సెంటర్లు, వాణిజ్య సముదాయాలు, ఎలక్ట్రానిక్ దుకాణాలు, సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్ వంటి వాటితో పాటు మరికొన్ని వ్యాపారాల్లో స్వైపింగ్ యంత్రాల వినియోగం తప్పనిసరి. అయితే ఈ స్వైపింగ్ యంత్రాల ద్వారా లావాదేవీలు నిర్వహిస్తే అదనపు పన్ను పడుతుందని ప్రజలు, వ్యాపారస్తులు మాత్రం జీరో మంత్రమే జపిస్తున్నారు. పెట్రోల్ బంకుల్లో స్వైపింగ్ మిషన్లు ఉన్నప్పటికి పనిచేయడం లేదంటూ వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. విద్యావంతులు ఎక్కువగా ఉన్న మహానగరంలోనే ఇలా ఉంటే ఇక గ్రామీణ ప్రాంతాల్లో ఎలా ఉంటుందో వేరే చెప్పాల్సిన పనిలేదు.

పొంచి ఉన్న సైబర్ నేరగాళ్లు..

సైబర్ నేరగాళ్లు క్రెడిట్, డెబిట్ కార్డులను హ్యాక్ చేసి వినియోగదారుడిని, పోలీసులను ముప్పతిప్పలు పెడుతున్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా బ్యాంక్ ఖాతాలోని నగదును క్షణాల్లో వారి ఖాతాకు జమ చేసుకుంటున్నారు. క్రెడిట్, డిబిట్ కార్డులను వినియోగించే ముందు, బ్యాంకు లావాదేవీలు చేసేటప్పుడు ఖాతా ఆధారాలు, పిన్ నంబర్లు వంటివి ఇతరులకు తెలియకుండా జాగ్రత్త వహించాలని బ్యాంకు అధికారులు పేర్కొంటున్నారు.

మొరాయిస్తున్న మిషన్లు..

స్వైపింగ్ మిషన్లు నగదు రహిత లావాదేవీలకు ఉపయుక్తంగా ఉన్నప్పటికి కొన్నిసార్లు పనిచేయడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. నగదు తీసుకుంటేనే ఆలస్యం లేకుండా వినియోగదారులకు సేవలు అందించవచ్చని అంటున్నారు. కార్డు తీసుకుని స్వైప్ చేసేందుకు కనీసం ఐదు నిమిషాల సమయం పడుతోందని పేర్కొంటున్నారు. సర్వర్ డౌన్, కార్డు పనిచేయకపోవడం, పనిచేసినా రసీదు వెంటనే రాకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఫలితంగానే కొందరు వ్యాపారు ఈ నగదు రహిత లావాదేవీలకు స్వస్తి పలుకుతున్నారు. క్యాష్ తీసుకుంటే వెంటనే చిల్లర ఇవ్వవచ్చనే ఆలోచనలో ఉన్నారు.

అప్రమత్తత అవసరం



నగదు రహిత లావాదేవీల వల్ల నేరాలు తగ్గుతాయి. క్రెడిట్, డెబిట్ కార్డు ద్వారా లావాదేవీలు జరిపే వారు అప్రమత్తంగా ఉండాలి. ఏటీఎంల్లో సెక్యూరిటీ గార్డు ద్వారా మాత్రమే లావాదేవీలు జరుపుకోవాలి. షాపింగ్ చేసే సమయంలో కార్డు ద్వారా నగదు రహిత లావాదేవీలు నిర్వహించేటప్పుడు సీసీ కెమెరాల్లో నమోదు కాకుండా పిన్‌కోడ్‌ను ఎంటర్ చేయాలి. –ఇన్‌స్పెక్టర్, సంజయ్ కుమార్

కార్డులు స్వీకరించడం లేదు



పెట్రోల్ బంకుల్లో చాలా చోట్ల కార్డులను స్వీకరించడం లేదు. మిషన్లు వారిదగ్గరున్నప్పటికి పని చేయడం లేదంటున్నారు. మొరాయిస్తున్నాయనే కారణంతో స్వీకరించడం లేరు. జేబులో డబ్బులు లేని వ్యక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

–పసుపులేటి శ్రీనివాసరావు, వినియోగదారుడు

దళితుల మధ్య చిచ్చు పెడితే సహించం



వినతిపత్రం సమర్పిస్తున్న జేఏసీ నేతలు

సుల్తాన్‌బజార్: టీఆర్ఎస్, బీజేపీలు వర్గీకరణ పేరిట దళితుల మధ్య చిచ్చుపెడుతున్నాయని జాతీయ మాలల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు ఆవుల బాలనాథం, రాష్ట్ర అధ్యక్షుడు బేరా బాలకిషన్ మండిపడ్డారు. మాల, మాదిగల మధ్య చిచ్చు పెడుతున్న రిజర్వేషన్లను ఎత్తివేయాలని శనివారం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌లకు వినతిపత్రాలను సమర్పించారు. దళితులను ఎబీసీడీలుగా విభజించాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చ రించారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ప్రభుత్వ నిధులతో మాలలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాడని ఆరోపించారు. బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, దత్తాత్రేయలు మందకృష్ణకు నిధులు సమకూరుస్తూ మాలలపై దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. నాయకులు అభినవ్, లక్ష్మీదేవి, సుశీల, ఆర్ఎస్. రాణి, వివేక్ ఉన్నారు.

దొంగిలించిన సొమ్ము రికవరీ



బాధితురాలికి బంగారు వస్తువులను అప్పగిస్తున్న కుల్సుంపురా పోలీసులు

జియాగూడ: జియాగూడ గోపి హోటల్ సమీపంలోని ఓ ఇంటిముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనం నుంచి మాయమైన విలువైన బంగారు వస్తువులు స్వాధీనం చేసుకున్న పోలీసులు బాధితురాలికి అప్పగించారు. కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్‌రావు వివరాల ప్రకారం.. జియాగూడ సంజయ్‌నగర్‌కు చెందిన లోకేష్(32) వృత్తిరీత్యా కమేలాలో దినసరి కూలీ. శంషాబాద్ ప్రాంతంలో అంతిమయాత్రలో పాల్గొని తిరుగు ప్రయాణంలో జియాగూడ గోపి హోటల్ ప్రాంతంలో నివసించే అల్లుడి ఇంటి ముందు పార్క్‌చేసిన బైక్‌లో నుంచి బంగారు వస్తువులు నెక్లెస్, చైన్, జత కమ్మలు, ఉంగరం, జత కాలిమట్టెలు తస్కరించబడినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని తెలిపారు. పరిసర ప్రాంతాల్లో గల సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించి 5 తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేసి బాధితురాలికి అప్పగించడం జరిగిందని తెలిపారు.

సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం



వర్కింగ్ కమిటీ సమావేశానికి బయలుదేరిన సంజీవరెడ్డి

అబిడ్స్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యల పరిష్కారంలో పూర్తి విఫలం అయ్యాయని అఖిల భారత ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ జి.సంజీవరెడ్డి అన్నారు. శనివారం కేరళ కొచ్చిన్‌లో జరుగుతున్న 295వ వర్కింగ్ కమిటీ సమావేశానికి ఆయన తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కార్మికుల సమస్యలను, వారికి రావాల్సిన హక్కులను కల్పించేది ఏకైక సంస్థ ఐఎన్‌టీయూసీ తప్ప మరే ఇతర కార్మిక సంఘం కాదని స్పష్టం చేశారు. హైదరాబాద్ జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు ఆదిల్ షరీఫ్, కేరళ రాష్ట్ర అధ్యక్షులు నరసింహన్ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

జియాగూడ: ఆల్ ఇండియా జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2018 క్యాలెండర్‌ను అసోసియేషన్ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ మథిర సత్యనారాయణ ఆవిష్కరించారు. శనివారం సంఘం కార్యాలయంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం సంస్థ హైదరాబాద్ జీఎస్ఐ ఎస్ఆర్‌ఏడీ ఎస్ ఎం. శ్రీధర్ మాట్లాడుతూ... ప్రతిఏటా ఎంప్లాయీస్ అసోసియేషన్ ద్వారా నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి అందులో ఎంప్లాయీస్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందుపరచడం హర్షనీయమన్నారు. డిప్యూటీ డీజీ కె. ప్రేమ్‌చంద్, డిప్యూటీ డీజీ స్టేట్ యూనిట్ తెలంగాణ, ఏపీ సి.హెచ్. వెంకటేశ్వర రావు, సెక్రెటరీ జనరల్ ఎస్. అర్జున్‌ప్రసాద్, చైర్మన్ ఎ. మహేష్, చక్రేశ్వర్, బి. శ్రీనివాసరావు, మేఘరాజ్, ఎ. శివశంకర్, ఆనంద కుమార్, జి. మల్లేష్, డీజీ గోక్లే, బి. అజయ్‌కుమార్, కె. నరేందర్, ఎస్. కామేశ్వర్, ఎల్. శ్రీరాములు పాల్గొన్నారు.

స్వచ్ఛ హైదరాబాద్‌కు కృషి చేయాలి



స్వచ్ఛ హైదరాబాద్‌లో పాల్గొన్న మనోహర్ గైక్వాడ్

అబిడ్స్: స్వచ్ఛ హైదరాబాద్‌తో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మంగళ్‌హాట్ టీఆర్ఎస్ నాయకులు మనోహర్ గైక్వాడ్ పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సీతారాంబాగ్ ఆర్కేపేట్‌లో స్వచ్ఛ హైదరాబాద్ నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నరేష్, రఘు పాల్గొన్నారు.

ఆటోవాలా ఇలా అయితే ఎలా..?


భగత్‌సింగ్ బస్టాప్ వద్ద నిలిపిన ఆటోలు

జియాగూడ: భగత్‌సింగ్ చౌరస్తా వద్ద గల 2జే బస్టాప్‌లో ఆటోవాలాల పార్కింగ్‌తో ప్రయాణికులు రోడ్డుపై నిల్చుంటున్నారు. జియాగూడ ప్రధాన రహదారిలో ఉన్న ఈ బస్టాప్ వద్ద కొంతమంది ఆటోవాలాలు అక్రమంగా ఆటోలను నిలిపివేసి గంటలకొద్దీ బాతాకానీ పెడుతున్నారు. దీంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కరంగా మారింది. కనీసం నిల్చోవడానికి సైతం స్థలం లేకపోగా, రోడ్డుపై బస్సుల కోసం ఎదురుచూస్తున్నారు. ఆటోవాలాలు కొంత మంది మహిళలను వేధిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. గోషామహల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వచ్చే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ విభాగం కఠినమైన చర్యలు తీసుకొని ఆటో డ్రైవర్ల ఆగడాలను అరికట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

'చెత్త రహిత డివిజన్‌గా తీర్చిదిద్దుతా'


జీహెచ్ఎంసీ సిబ్బందికి తోపుడుబండిని అందజేస్తున్న మమతా సంతోష్ గుప్తా

సుల్తాన్‌బజార్: గన్‌ఫౌండ్రీని చెత్త రహిత డివిజన్‌గా మార్చేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా అన్నారు. శనివారం జీహెచ్ఎంసీ సర్కిల్ 14 శానిటేషన్ సిబ్బందికి ఆమె చెత్తబండిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గన్‌ఫౌండ్రి డివిజన్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు జీహెచ్ఎంసీ కార్మికులు ఎంతగానో శ్రమిస్తున్నారన్నారని కొనియాడారు. మంచినీటి సమస్య, డ్రైనేజి పనులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని అన్నారు. డీసీ సేవా ఇస్లావత్, ఏఎంహెచ్‌వో శివకుమార్, సంతోష్ గుప్తా, శాంతికుమార్, సంజయ్, శిరీష్, కిరణ్, అజ్జు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బాల భవన్‌లో ముగ్గుల పోటీలు



నాంపల్లి: సంక్రాంతిని పు రస్కరించుకు జవహర్ బాల భవన్ ఆధ్వర్యంలో శనివారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని బాల భవన్ ప్రాంగణంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సృజనాత్మకతను జోడించి పోటాపోటీగా విద్యార్థులు ముగ్గులను వేశారు. బాలభవన్ డైరెక్టర్ ఎం. రాధారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ముఖ్య అతిథిగా విద్యాశాఖ సచివాలయ సెక్షన్ ఆఫీసర్ ప్రమీల హాజరయ్యారు.

శుభాకాంక్షలు..


హుస్సేన్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఉద్యోగులు

నాంపల్లి: సీనియర్ అసిస్టెంట్ నుంచి సూపరింటెండెంట్‌గా పదోన్నతులు పొందిన బల్వీర్, చక్రవర్తి శనివారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం. హుస్సేన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. టీఎన్జీవో సంయుక్త కార్యదర్శి కె.ఆర్. రాజ్‌కుమార్ అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. డీఈఓ యూనిట్ కార్యదర్శి ఎం. భాస్కర్, అసోసియేట్ అధ్యక్షులు డేవిడ్, ఈసీ మెంబర్ ముజాహిద్, నేతలు పాష, హమీద్, విజయ్, భాస్కర్‌రెడ్డి, శేషాచారి, మాణిక్ ప్రభు, అఖిల్, రమేశ్, సూర్య, లక్ష్మణ్, కిరణ్, యాదవ రెడ్డి, రాకేశ్, రతన్, సాదిఖ్, ఇమ్రాన్, అన్వర్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి సంపాదించిన డబ్బుతోనే పేరు ప్రతిష్ఠలు



మాట్లాడుతున్న విద్యావేత్త చుక్కా రామయ్య

నాంపల్లి: మనిషి శ్రమతో సంపాదించుకున్న ధనంతోనే సాంత్వన చేకూరుతుందని, పేరు ప్రతిష్ఠలు వస్తాయని విద్యావేత్త చుక్కా రామయ్య అన్నారు. శనివారం హబీబ్‌నగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని అన్వర్ ఉలూం కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం త్వరలో విడుదల చేయబోయే కానిస్టేబుళ్ల భర్తీ ప్రక్రియకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమం ముగింపు వేడుకలకు హాజరైన చుక్కా రామయ్య మాట్లాడుతూ.. ఉచితంగా వచ్చిన సంపదతో మనిషికి సాంత్వన చేకూరదన్నారు. ఎందుకంటే ఒకరి దయా దాక్షిణ్యాలతో వచ్చిందనే భావన వారిలో కలుగుతుందని చెప్పారు. అలాంటి సంపాదనతో ఆత్మ విశ్వాసం చేకూరదని అన్నారు. నేరాలు చేస్తున్నవారిని కఠినంగా శిక్షించడం కన్నా అతనిలో మార్పును తీసుకురావాలన్నారు. డీసీపీ ఎ.వెంకటేశ్వరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నేరాలు తగ్గుముఖం పట్టాయని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, పీడీ యాక్టులు, సీసీ కెమెరాలు, కట్టడి, ముట్టడి కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయని అన్నారు. పోలీసు వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనదని అన్నారు. గోషామహల్ ఏసీపీ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం త్వరలోనే పోలీస్ కానిస్టేబుళ్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వివరించారు. పోటీని తట్టుకోగలిగే అభ్యర్థులే రాణించగలుగుతారని అన్నారు. హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ పరవస్తు మధుకర్ స్వామి మాట్లాడుతూ... నేరస్తుల్లో సామాజిక మార్పు కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు వివరించారు.

సమస్యల పరిష్కారానికే బస్తీబాట


పాదయాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ మిత్ర కృష్ణ

జియాగూడ: జియాగూడలో గత ఐదు వారాల నుంచి చేపట్టిన బస్తీబాట పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతోందని జియాగూడ కార్పొరేటర్ మిత్రకృష్ణ అన్నారు. శనివారం జియాగూడలోని రంగనాథనగర్ నుంచి బస్తీబాట కార్యక్రమాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు. పలుచోట్ల సీవరేజి సమస్యలు, మంచినీరులో ప్రెషర్, షాబాద్ ఫ్లోరింగ్ లేక, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు భద్రత లేకపోవడంపై స్థానికులు ఫిర్యాదు చేశారు. వారం రోజుల్లోగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కార్పొరేటర్ వారికి హామీ ఇచ్చారు. వడ్ల బస్తీలో ప్రజా ఉపయోగంలో ఉన్న పురాతన బావిలోకి డ్రైనేజీ మురుగునీరు రావడంతో నిరుపయోగంగా మారిందని స్థానికులు కార్పొరేటర్, అధికారుల దృష్టికి తీసుకురాగా వెంటనే సీవరేజి లీకేజీలకు మరమ్మతులకు చేపడతామన్నారు. భీమ్‌నగర్, వెంకటేశ్వర్‌నగర్‌లలో పాత డ్రైనేజీ, సెవరేజ్ లైన్‌లను తొలగించి నూతనంగా పైప్‌లైన్ నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇక్బాల్‌గంజ్‌లో మంచినీరు లోప్రెషర్, దోమల బెడదను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వాటర్‌వర్క్స్ మేనేజర్ ముక్రమ్ బాబా, జీహెచ్ఎంసీ 13 వార్డు ఏఈ శ్రీనివాస్, జాన్, అర్జున్, వార్డు కమిటీ సభ్యులు పి. ముకుందరావు, సంతోషిణి, అనిత, ఏరియా కమిటీ సభ్యులు అత్తాపూర్ రాజేష్, కె. నర్సింగ్‌రావు, ముత్యాలు, సుజాత, అరుణా నాయక్, టీఆర్ఎస్ నాయకులు జడల మోహన్, సంగీత, రాజేష్ పాల్గొన్నారు.

మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి


మాట్లాడుతున్న ముస్లిం ప్రతినిధులు

సుల్తాన్‌బజార్: రాష్ట్రంలోని ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ముస్లిం, మైనారిటీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపకుడు మీర్ ఇనాయత్ అలీ బక్రి, రాష్ట్ర అధ్యక్షుడు తాహెర్ కమాల్ ఖుంద్మిరి తెలిపారు. ఈ మేరకు శనివారం హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ముస్లింలు పడుతున్న ఇబ్బందులను సీఎం కేసీఆర్ గుర్తించి 12 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపినప్పటికీ కేంద్రం తీవ్ర జాప్యం చేస్తోందని వారు మండిపడ్డారు. ఫిబ్రవరి 10న ఎల్‌బీ స్టేడియంలో బహిరంగ సభ నిర్వహించి సీఎం కేసీఆర్‌ను ఘనంగా సత్కరిస్తామని వారు వెల్లడించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మహమూద్ అలీ

నాంపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై టీఆర్ఎస్ నేత మహ్మద్ అహ్మద్ అలీ రూపకల్పన చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఉప ముఖ్యమంత్రి మహ్మద్ మహమూద్ అలీ ఆవిష్కరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నివాస గృహంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎం.ఎస్. ప్రభాకర్, టీఆర్ఎస్ నేతలు అమేర్ రిజ్వాన్, హకీమ్, ఫయాజ్, ఉమర్, ఖాలేద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు


శక్తిగణపతి ఆలయంలో పూజల్లో ఆనంద్‌కుమార్ గౌడ్, ప్రేమ్‌సింగ్‌రాథోడ్

సుల్తాన్‌బజార్: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత పొందవచ్చని టీఆర్ఎస్ నేత ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం గన్‌ఫౌండ్రి డివిజన్ రాంకోఠిలోని శ్రీ శక్తి గణపతి ఆలయంలో మూసీ రివర్ ఫ్రంట్ చైర్మన్ ప్రేమ్‌సింగ్ రాథోడ్‌తో కలిసి ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ... బంగారు తెలంగాణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. నాయకులు శీలం సరస్వతి, రాంబాబు, జగ్గు, మనోహర్, నాగమణిలు పాల్గొన్నారు.

BUSINESS OFFER

■ **E-Book Projects & Call Centre** Projects with minimum 10 Systems are Available for outsourcing. Ph: 9652438681 [HA-8539]

■ **2018 New Year Greetings: Best** Offer Clear Title Plots with Plantations 100% Cash Back Plus 130% Buy Back. Ph:9533816898. [H-696449]

■ **EARN Good Income / Month &** get a FREE* Biz visit to USA starting the Biz with Rs.3 Lakh once now. WhatsAPP Name to 9008026867. [H-695955]

CHITS & DEPOSITS

■ **శ్రీ అభయ చిట్‌ఫండ్‌లో 1 నుండి 5** లక్షల వరకు న్యూ చిట్స్ కలవు పెండింగ్ చిట్స్ ఇవ్వబడును. Simple Surities ఉప్పల్. 040-27203794, 8297755674. [H-695371]

■ **సంక్రాంతి ఆఫర్:- అక్షర చిట్స్ ఫండ్స్‌లో 5** లక్షలు, 10, 15, 25 లక్షల న్యూ వేకెంట్ చిట్స్ కలవు. కా॥వారు T.Sudhakar Rao ABM సంప్ర॥ 7331159546/ 8179948281 [HA-51575]

■ **Commitment available long &** short term chits 1Lakh to 1Crore. Discontinue chits for immediat lifting. Ph: 9985990368 [H-694746]

■ **Chits Are Available For** Immediate Lifting and Discontinue Chits also Period of 25 to 50 Months. Contact: 8019602924 [H-684260]

INSURANCE

■ **గొప్ప ఆఫర్ = 1 కోటి రూ॥ల ఇన్సూరెన్స్ మొదటి** రోజు నుండి 70సం॥ల వరకు కావాలంటే18,000/- చొప్పున ప్రతి 6 నెలలకోసారి న్యూ LIC పాలసీకి కట్టాలి. కట్టిన మొత్తం ప్రీమియం లను మెచ్యూరిటీగా ఇవ్వబడును. సాయ్రాట్ : 9246351657. [HA-17087]

CATERING



CATERING SERVICES

■ **శ్రీ దుర్గా సేవా సమితి బ్రాంచ్-2 గచ్చిబౌలి సంవత్సరిక,** అబ్ధిక, మాసికాది సమస్త పుణ్య కార్యక్రమములు మా వద్ద శాస్త్రోక్తంగా చేయబడును. క్యాటరింగ్, డోర్ టు డోర్ క్యారేజి ఇవ్వబడును. 9959074545, 9618373282. [H-694942]

HEALTH CARE



■ **మధ్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి,** తగ్గడానికి, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. హైదరాబాద్ : హోటల్ శ్రీ కాస్టల్స్, కామత్ హోటల్ ఎదురుగా, నాంపల్లి స్టేషన్ రోడ్, ప్రతీ నెల 7, 14, 21 తేదీల్లో మందులు. [V-647]

■ **ఒకే జామకాయతో అర్షమొలలు, ఫిస్టులా, ఫిషర్స్ మాయం.** కిడ్నీలో రాళ్ళు, కీళ్ళ మోకాళ్ళ నొప్పులు, సెక్స్, వరిబీజం, ఫిట్స్, బట్టతలకు షుగర్‌కు 100% క్యూర్. 50 సం॥రాల అనుభవజ్ఞులు. డా॥తీగల ఆగారెడ్డి. ఫోన్ : 9493576560 [H-694094]

■ **త్రాగుడు (ఆల్కాహాల్) & సిగరెట్, గుట్కా మానం**డి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15 రో॥లో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. etc. కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్ & క్లీనిక్. 9121331666. [H-695822]

■ **Free Dental Chekup and Treatment at Low** Price at JRK Dental Hyderguda, Basheerbagh Opp: Appollo Hospital Offer Valid Till 15th Jan-18. Ph: 8332046180, 9248164653. [H-695367]

ACUPUNCTURE

■ **అరుణ్ ఆక్యూపంక్చర్ సెంటర్ 25సం॥రా**ల అనుభవంగల ఆక్యూపంక్చరిస్ట్ అరుణ్ కుమార్ అన్ని నొప్పులకు మెడ, మడమ, భుజం, వెన్ను, మోకాళ్లు & మైగ్రెయిన్, థైరాయిడ్, సయాటికా, సైనస్, P.C.O.D. వంటి వ్యాధులకు ఖచ్చితమైన చికిత్స ఎటువంటి మెడిసిన్, ఆపరేషన్ సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. నయం కాకుంటే సొమ్ము వాపసు. ఉచిత కన్సల్టేషన్ పార్క్‌లేన్, సికింద్రాబాద్. 9949699469, 8886283977. arunacupuncturecentre.com [H-695857]

ALCOHAL

■ **మద్యం/మత్తు పదార్థాల వ్యసనం, మీ ఆరోగ్యంను** కుటుంబాన్ని మరియు ఆర్థిక వ్యవస్థను విచ్చినం చేస్తుంది. ఇది ఒక ప్రాణాంతక వ్యాధి. ప్రపంచ ప్రఖ్యాత ట్రీట్‌మెంట్‌కై సంప్ర॥ 9959644207 [H-684161]

■ **మీ ఇంట్లో త్రాగుడుకు బానిసైనవారు ఉన్నారా?** త్రాగేవారికి తెలియకుండా త్రాగుడు 15 రోజులలో మాన్పించవచ్చు. ఇప్పటికే వేలాదిమంది మానేశారు. ఫోన్: 9666070552/9666491238 [H-684504]

AYURVEDIC

■ **అన్ని దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు** వ్యాధి మూలాల చికిత్సకై కీళ్ళ నొప్పులు, థైరాయిడ్, మధుమేహం, సెక్స్ సమస్యలు ఆయుర్వేద& హోమియోపతి చికిత్సకై సంప్ర: SHS CLINIC - 9030025858 [HA-038]

■ **ఆదివాసి ఆయుర్వేద వనమూలికల** నవయవ్వన అద్భుత దివ్య ఔషధం. దాంపత్య సమస్యలకు శక్తి కలిగించును. పురుషుల శరీరము నందు నరాలలో అతి శక్తి పెంచును వయస్సు పైబడిన వారు సైతం వాడ వచ్చును. 9030102200, 9989274075. [HA-750]

■ **మీ ఆరోగ్యం మీ చేతులలోనే, పేషెంట్స్‌కు** శుభవార్త, ఫ్రీ కన్సల్‌టెన్సీ, ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవు రండి చూడండి వాడండి చెక్ చేసి, రిజల్ట్ వచ్చింది 10 మందికి చెప్పండి. 9346901382 [H-695521]

■ **Meghaspa: AROMA, Thai** sweedish & Relax Therapies for Body Relax & Pain Relief by Experts, Kukatpally. Ph: 9963262299. [H-684308]

■ **Aroma, Thai Sweedish & Relax** Therapies for Body Relax & Pain Relief by Experts, Ameerpet. Ph: 9581434645, 7330791855 [H-684307]

PHYSIOTHERAPY

■ **Sai Ranyatha Physiotherapy Clinic,** Home Visit Avilable. Opp. Hanuman Temple , Nizampet Village. For Apmt: 040-48526777, 9700719727. Flat 20% Off Senior Citizens. [H-694096]

HOME NEEDS




PEST CONTROL

■ **OM KSR Pest Control చెదలు ప్లైఉడ్/**డోర్స్, కబోర్డ్స్, ఫర్నిచర్ నుండి పౌడర్ రాలుట 10సం॥ గ్యా॥ లిజర్డ్, బొద్దింకలు, కిచెన్, స్ప్రే జెల్ Rs. 499/-.ఫోన్:9550446581, 9666566081. [H-695635]

■ **హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్ వారి వాసన లేని** మరకలు పడని ISI కెమికల్స్‌లతో చెదలు, బొద్దింకలను నివారించి 5 సం॥ గ్యారెంటరి ఇచ్చే సంస్థ. 9059989604, 7981533849. [HA-1457]

PERSONAL CARE



CHANGE OF NAME

■ **I, Sreelakshmi Venkateshwararao** Nasaka (Old Name), D/o. Venkateshwara Rao Nasaka, R/o. H.No. 2-4-827/2, Flat No. 202, Sree Soudha Apartment, New Nagole Colony, Kottapet, RR-500035. Changed My Name as SREE LAKSHMI RAO NASAKA (New Name) for All Perpose. [HA-317]

■ **I, MANUPADI RAJASRI w/o MOGILI** NARSIMHA r/o 6-43, Badangpet, RR Dist, TS. I had changed my name as MOGILI RAJASRI through an affidavit. [H-684306]

■ **I B.Mallesh S/o. B.Lingamaiah Goud** R/o. H.No. 1-33, Bandlaguda, Gandipet (M), R.R.Dist, T.S., Changed My Name As: BURRA MALLESH GOUD [H-695529]

LOST

■ **I, SHARIFA ZUBEDA, W/o. Late Habeeb** Hussain Bin Ahmed, R/o H.No: 18-10-202, Barkas, Keshogiri, Hyd, TS. Lost my Passport Bearing No. K1389631. While Travelling from my Home to Ismail Nagar, Bandlaguda, Hyd, TS on Dt: 25.9.2017. If Anybody Found. Ph: 9591637800 [HA-4339]

■ **I, Shaik Ahmed Ali, age:58, S/o. Late** Shaik Mohmmed Ali. Prasant add. H.no: 18-1-350/11/36/A, Yousufian colony, Chandrangutta, Hyd. Lost Passport no: 06262597. While shiftting House at Reyasathnagar. Ph:9885397187. [H-695497]

OLD AGE HOME

■ **అరుణప్రియ వృద్ధాశ్రయం (New) అన్ని** వసతులతో, అందుబాటు ధరలలో @ వసంత్‌నగర్, KPHB. సంప్రదించండి. Ph: 9492102113, 9492102114. [H-694095]

TOURS & TRAVELS



■ **18-01-18న గంగాసాగర్ 22యా॥, 15రో॥** 21,500/-. 22-02-18న 85 వైష్ణవ దివ్య దేశాలు 18రో॥. 26/3న 8 జ్యోతిర్లింగాలు, పంచద్వారకలు. 3/5న ఛార్‌ధామ్ 15రో॥. భాస్కరరావు 9848486847 [H-684017]

■ **జనవరి 19న గోవాసిటీ+కర్ణాటక 20క్షేత్రాల** ACయాత్ర, జనవరి30న శిరిడి+5జ్యోతిర్లింగాలతో 21క్షేత్రాల యాత్ర, ఫిబ్రవరి8న రామేశ్వరం+30క్షేత్రాలు లక్ష్మీటూర్స్ 98662 46466 [B-579398]

■ **మార్చి 8 కర్ణాటక యాత్ర- 7500/-, ఏప్రిల్ 6** నేపాల్ టూర్ -12,500/-, మే 24 కేరళ యాత్ర - 7,900/-, జూన్ 11-రామేశ్వరం యాత్ర - 6,800. వసతి+ భోజనం. 7702108471, 9440734701. [HA-6638]

■ **19/2 పూరీ, బైద్యనాథ్, కామాఖ్యా, గంగాసాగర్** యాత్ర 15 రో॥ 18 క్షే॥ 30/4 నేపాల్, ముక్తినాథ్, అయోధ్య, నైమిషారణ్య యాత్ర. 14 రో॥ 12 క్షే॥ 17/5 చార్‌ధామ్ యాత్ర. శాస్త్రీ. ఫోన్: 7382006226 [HA-10776]

■ **సాయిటూర్స్ గుజరాత్: ఉజ్జయిని, సోమనాథ్, నాగనాథ్,** FEB-5 MH; షిరిడి, సోలాపూర్, అష్టగణపతులు JAN- 11, FEB-16, తమిళనాడు రామేశ్వరం JAN-19, కేరళ గురువాయర్ మున్నార్ FEB-26 రై॥ వ॥ భో॥. ఫోన్: 9848664831 [HA-942]

■ **మార్చిలో నేపాల్, ముక్తినాథ్ యాత్ర 12 రో॥, ఏప్రిల్** 12 వైష్ణవిదేవి, శ్రీనగర్, అమృత్ సర్ యాత్ర, * మే లో చార్ దామ్ యాత్ర, * జూలైలో అమర్‌నాథ్ యాత్ర, జంగం శ్రావణ్ స్వామి (శరణప్ప). 9704841370 [HA-16754]

■ **27/1 గంగాసాగర్ + కామక్య, 18/2 & 6/2 కాశీ,** 9/2 & 2/3 రామేశ్వరం, 20/2 & 10/4 పంచద్వారక, 20/2 & 6/3 దివ్యదేశ, 5/2 & 13/3 కేరళ +శబరి, 26/4 చార్‌ధామ్, సాయి చరణ్ ట్రావెల్స్. ఫోన్ : 93983 36779. [V-599930]



■ **డైరెక్ట్ జాబ్: తెలుగు టెలీకాలర్స్ & ఆల్** జాబ్స్ M/F స్టాఫ్ కావలెను. జీ: 12,000/+ P/F టైం, Qly: 10th-P.G, ఆల్ ఏరియాస్. ఫోన్: 9885569686, 9666394227. [H-684411]

■ **మీరు మీ ఇంట్లోనే ఉంటూ సంపాదించుకొనే** అవకాశం టికిలి డిజైన్ చేస్తూ రోజుకి ఎక్కువ సంపాదించుకోవచ్చు. (ట్రైనింగ్ ఇవ్వబడును) డైరెక్ట్ (100% గ్యారంటీ). సంప్ర: 9100410961. [H-695638]

■ **100% కన్సల్టెన్సీకాదు! స్పాట్ జాయినింగ్. MNC** కంపెనీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ మేనేజ్‌మెంట్ కై M/F, D/N, P/F, స్టాఫ్ కావలెను. Q:10th-PG,. Sal: 10K-20K. ఫోన్: 9704060937, 9704060867. [H-695490]

■ **సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా ఏరియాలలో** బాచ్‌పల్లి, మియాపూర్, కొండాపూర్, రాయదుర్గం, మాదాపూర్ లలో పనిచేయుటకు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ రూము కలదు. ఫోన్: 7981886053, 9949119704. [H-695597]

■ **ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు ప్లెక్సి ఫిటింగ్** & ఆపరేటర్స్ కావలెను. వ:18-25 సం॥లు. Only జెంట్స్ కావలెను. మంజు థియేటర్ దగ్గర సికింద్రాబాద్. 8886024602, 9290272034. [H-695267]

■ **UBER Bike Taxi : మీ 2 వీలర్‌ని** ట్యాక్సీగా నడుపుతూ గంటకి రూ. 100/- సంపాదించండి. వెంటనే 040-39594004 పై కాల్ చేయండి. [H-679934]

■ **కొత్తగా ప్రారంభించబడిన ప్రముఖ సంస్థలో** పనిచేయుటకు టెలీకాలర్స్, టీం లీడర్స్, HR మరియు మార్కెటింగ్ ఏజెంట్స్ కావలెను. Age: 18 yrs. to 35. ఫోన్: 9666827586. [H-684458]

■ **మార్కెటింగ్ అంటే భయం వద్దు టైం వేస్ట్** చేయకుండా ట్యాలెంట్‌తో పని చేసే వారికి మంచి జీతం, మంచి కమీషన్. స్త్రీలు/ పురుషులు. ఫోన్: 9959000012, 9515124342 [H-684112]

■ **నిరుద్యోగ యువతి, యువకులకు J&J Hot** Max (P) Ltd. వారి ఆధ్వర్యంలో DDU-GKY సహకారంతో ఉచిత శిక్షణ. ఫార్మసి అసిస్టెంట్ నందు ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. ఫోన్: 9347711224, 9346611224. [H-684209]

■ **ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్** ఎగ్జిక్యూటివ్స్ Male/Female కావలెను. Freshers ok Qly: 10th to డిగ్రీ above జీతం: 12,000/- no Target. Ph: 8019423999 [H-694036]

■ **ప్రముఖ సెక్యూరిటీ సంస్థ కొరకు హైదరాబాద్‌లో** పని చేయుటకు సె॥గార్డ్స్ (అనుభవం, వయస్సుతో పని లేదు) కావలెను. జీ॥ 7 వేలు, రూం+ భోజనం ఫ్రీ. సంప్ర॥ 9502445169, 9160352584 [H-695298]

■ **స్టార్ హోటల్స్‌కై బాయ్స్/గర్ల్స్ డైలీ పేమెంట్.** పార్ట్‌టైం: 300, ఫుల్ టైం: 600, కం॥ల్లో హెల్పర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్, హౌస్ కీపింగ్. జీ॥ 8000-18000/- రూం+మీల్స్ ఫ్రీ. Ph: 9603149512. [H-684408]

■ **పెద్ద వారికి సేవచేయుటకు యువతీ** యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ **గచ్చిబౌలి రామ్‌కీ టవర్స్ ప్రాంతంలో** పనిచేయుటకు హౌస్‌కీపింగ్ చేయుటకు స్త్రీలు కావలెను. మంచి జీతం+ ESI+ PF సౌకర్యం కలదు. ఫోన్:9059346289, 9030001313, 9963691552. [H-684455]

■ **ఉద్యోగ అవకాశం. ప్రా॥కం॥లో Jobs. యువకులు** కా॥. Sal:12,000+ ఇన్సెంటివ్స్ (నోటార్గెట్) Q: 10th/ ఇంటర్ / డిగ్రీ. కన్సెల్టెన్సీ కాదు. A: 18-30, ప్రెషర్స్‌కు 2 నెలలు ట్రైనింగ్ ఇచ్చి ఫిక్స్‌డ్ సాలరీ. 7893393129. [H-684303]

■ **డ్రైవర్లు కావలెను. సంప్రదించండి:** ఫోన్ నం. 8179266673. [H-694042]

■ **Hand Writing వర్క్‌చేయుటకు** స్త్రీ/పు॥ కావలెను. మీ పూర్తి Details Type చేయండి. మంచి జీతం కలదు. ఫోన్: 9492827042. [H-695374]

■ **సెక్యూరిటీ గార్డ్స్/ASOలు ప్రముఖ** హాస్పిటల్ పంజాగుట్ట, శివరాంపల్లి 9,000/- 8 గం॥/ W/o. ESI/PF ఫోన్: 9182044010/ 040-48512157 [HA-037]

■ **కూకట్‌పల్లి ఏరియాలో పని చేయుటకు మార్కెటింగ్** ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. Age: 25-32 సం॥ టూవీలర్ తప్పని సరిగా ఉండవలెను. జీ॥ 10,000/- ఇన్సెంటీవ్స్+ పెట్రోల్ అలవెన్స్. ఫోన్: 9100815098, 9502123162 [H-684302]

■ **ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేయుటకు బేబి** ఆఫ్‌సెట్, డి.టి.పి ఆపరేటర్స్, బైయిండర్స్ వెంటనే కావలెను. మంచి జీతము+ రూం. సంప్ర:9000080273. [HA-4778]

■ **హైదరాబాద్‌లో సీనియర్ సిటిజన్ జంటను** చూసుకోవటానికి 45 నుండి 55 వయస్సు గల తెలుగు చదవగల తెలంగాణకు చెందిన ఆడమనిషి కావలెను. వసతి కలదు. సంప్ర: 7337595910. [H-694887]

■ **స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజి, నాదర్‌గుల్** ఆశోకలే ల్యాండ్, స్వరాజ్ మజ్దా బస్సులు నడుపుటకు హెవీ లైసెన్సు, బ్యాడ్జి నంబర్ గల డ్రైవర్లు కావలయును. IDPL, మెహిదీపట్నం, ECIL, రామంతాపూర్ JBS ప్రాంతముల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. భోజనం, PF, ESI, సదుపాయములు కలవు. ఫోన్: 9392119522, 9966631090. [HA-1594]

■ **అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే కాల్ సెంటర్లకు M/F** స్టాఫ్ LB నగర్, DSNR, ఉప్పల్, ECIL, సి॥బాద్, అ॥పేట్, KPHB, మె॥పట్నం, బ॥హిల్స్, హై॥సిటీ. Q: 10th-PG జీ॥ 8-18K P/F డే/నైట్. ఫోన్:8801237500 [H-684119]

■ **మేనేజర్ హోదాలో రియల్ రంగంలో** ట్రైనింగ్‌తో నేర్చుకొని ఆఫీస్ నుండి నెలకు అధిక సంపాదన కొరకు సంప్ర: 8977553388, 8143781985. [HA-2210]

■ **LB Nagar లో గల Mantrini Fashion నందు** సేల్స్ గాల్స్‌గా పనిచేయుటకు inter-Degree చదివిన అభ్యర్థులు కావలెను. టైం:11am-9pm జీతం: 7000-10000/- వరకు. 95810 54054 [G-676334]

■ **DCM, Bolero వెహికల్స్ నడుపుటకు** బ్యాడ్జి నం. హెవీ లైసెన్స్ గల డ్రైవర్స్ కావలెను. SSB గ్యాన్వలైజింగ్, రోడ్ నం.5, నాచారం. ఫోన్: 7032999117. [HA-15202]

■ **ప్రముఖ స్టార్ హోటల్స్‌కై హౌస్ కీపింగ్** బాయ్స్ & కిచెన్‌క్లీనింగ్ బాయ్స్ వెంటనే కా॥ జీ॥ 9500/- 8 గం॥ 26 రో॥ రూం+భో॥ కల్పించబడును. ఫోన్: 7093153181, 9573531688 [HA-8771]

■ **అర్జంటుగా ప్రముఖ లిమిటెడ్ కం॥లకై** డెలివరీ(బైకర్స్), కా॥సెం॥, HR, Admin, Acnts, కం॥ ఆపరేటర్. D/N. కా॥. Q:10th-PG, B.Tech, MBA. జీ:Up to 20K. Ph:9666458157 [H-684264]

■ **ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయు**టకు మార్కెటింగ్ టీమ్స్ & ఎగ్జిక్యూటివ్స్ వెంటనే కావలెను. మంచి జీతం+ కమీషన్ కలదు. సంప్ర:8919109679, 8686145177. [H-695707]

■ **స్పాట్ జాయినింగ్! బాలానగర్, L.B.నగర్,** హయత్‌నగర్, చింతల్, మియాపూర్ ఏరియాల్లో హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥వైజర్స్ కా॥. జీ॥ 11-18K. రూం+మీల్స్+బస్ సౌకర్యం. 7799450346 [H-695921]

■ **రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్, వార్డెన్స్** (F), టె॥కా॥ (F), సూ॥మార్కెట్ సేల్స్ పర్సన్స్, అకౌంటెంట్, డ్రైవర్స్, ఆ॥ బాయ్స్, కావలెను. ఫోన్: 7995356150, 8106518625. [H-695821]

■ **కొత్త అవకాశం, ఎక్కువ ఆదాయం** కొరకు AGM, GMగా చేరి సంపాదించుకోండి Fresh/ExP స్త్రీ/పులు HMDA సైట్స్ Office కొత్తపేట్. ఫోన్: 9000738918 [H-684121]

■ **అర్జెంటుగా క్యాటరింగ్ బాయ్స్ (పార్ట్ టైం: 300, ఫుల్** టైం: 600), సెక్యూరిటీ గార్డ్స్: (8 Hrs, 12 Hrs) All ఏరియాస్ హెల్పర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీ॥ 9-17 వేలు. రూం + మీల్స్. 9398915299 [H-684409]

■ **తార్నాక వాటర్ ప్లాంట్‌లో** పనిచేయుటకు ఆటో డ్రైవర్లు, హెల్పర్లు కావలెను. జీతం+ రూం సౌకర్యం కలదు. Cont: 9246346688. [H-684180]

■ **ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్** చేయుటకు యువతీ/ యువకులు కావలెను. Good Salary+ కమీషన్. రిటైర్డ్, గృహిణులు, VRS & స్టూడెంట్స్. సంప్ర: 8121231101. [H-684120]

■ **అర్జెంటుగా సెక్యూరిటీగార్డ్స్ కావలెను.** కొంపల్లి మరియు సిటీ ఏరియాలలో పని చేయుటకు 12 గం॥లు డ్యూటీ రూం+ భోజన సౌకర్యం. Ph: 9000705361, 8019373043. [H-694891]

■ **అర్జెంట్‌గా సెక్యూరిటీ గార్డ్స్/సూపర్**వైజర్స్ కావలెను. రూం+ భోజనం ఫ్రీ. Age: 18-50 వరకు, ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 7093405092/7093405093 [H-684063]

■ **ఇంట్లోవుండి ఇంటిపని వంటపని** చేయుటకు ఆడ పనిమనిషి కావలెను. Age: 40 సం॥లోపు. భోజనం+వసతి. జీ: 7-8 వేలు. Ph: 7330791855. [H-695098]

WANTED

■ మార్కెటింగ్ మిత్రులకు స్వాగతం రియల్‌ఎస్టేట్ లేక ఏ ఇతర మార్కెటింగ్‌లో అనుభవం ఉన్నా సంప్రదించగలరు. Part & Full Time Cell: 94913 40396 [YA-6484]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం హైదరాబాద్‌లో ముసలి వారికి సేవచేయుటకు స్త్రీ/పు 100 మంది వెంటనే కావలెను. వ: 20–50 సం॥, మంచి జీతం కలదు. భోజనం, వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 9515119570, 98493 26690. [B-0886509]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, హౌస్ కీపింగ్ (M/F) కావలెను. సంప్ర॥ 9032688849/ 040-48555762/763 [H-694544]

■ అమీర్‌పేట I Max టైలర్స్ వారికి ప్యాంట్ మేకర్స్ కావలెను. ఇంటి వద్దకే వర్కు ఇవ్వబడును. సంప్ర: అమీర్‌పేట్ X రోడ్ రెహమత్ కాంప్లెక్స్. Ph: 9000441114. [H-695706]

■ PEC సర్వీసెస్ నందు పనిచేయుటకు Sr/Jr ప్లంబర్స్ కావలెను. Vehicle must, జీ:10-12K, పెట్రోల్+ఇన్సెంటివ్స్ & హెల్పర్స్ కావలెను. Sec-bad. Ph:9849999144/155 [H-695762]

■ Wanted AC టెక్నీషియన్స్ 3 సం॥ల అనుభవం గల అభ్యర్థులు కావలెను. మంచి జీతం+వసతి S.R.AIR Conditioners మయూరి మార్గ్, బేగంపేట. సంప్ర: 9396449655, 9849423997. [H-694781]

■ మలేషియన్ టౌన్‌షిప్ డీమార్టు దగ్గర్లో KPHB, నిజాంపేట చుట్టు ప్రక్కల నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్ వైజర్స్ కావలెను. ఫోన్:8885596717, 9989998855. [HA-939]

■ స్పాట్ జాయినింగ్. Sal: 15-20K, ప్రైవేట్ బ్యాంక్ ఏజెన్సీలలో 550 ఖాళీ పోస్టులకై M/F స్టాఫ్ కావలెను. P/F టైం, Q:10th-P.G., Age: 18-45. ఫోన్: 7097050128, 7661993243. [H-684266]

■ హోటల్‌లో పనిచేయుటకు సౌత్ ఇండియన్ టిఫిన్స్ మరియు చైనీస్, టీ, బిర్యాని, షోర్మా మాస్టర్స్, వేటర్స్ కావలెను. మంచి జీతం+ PF +ESI. Ph: 9704731479. [H-684019]

■ 5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్: 600–1200/–, బాయ్స్: 400–800/–. P/F టైం రూం+ మీల్స్, స్పాట్ పేమెంట్స్. ఫోన్: 8096038057, 9676289047. [H-684128]

■ మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగినవారు (Male) కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 15,000+కమీషన్ (నో టార్గెట్) Q: 10th/ఇంటర్/డిగ్రీ/MBA పాస్/ ఫెయిల్. A: 20-30yrs. Ph: 7993757846. [H-684305]

■ అర్జెంట్‌గా నాగోల్‌లోని ఆఫీస్‌లో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. వ: 18–25 సం॥, Q: 10th-డిగ్రీ, Married/ Unmarried. సంప్ర: 7386064440 [H-684410]

■ ఇంట్లోనే ఉంటూ పెద్దవారికి సేవ చేయుటకు నమ్మకమైన స్త్రీలు కావలెను. వసతి+భో॥, జీతం: 9000/-. సెల్: 9160816296 [H-695600]

■ ప్రముఖ సైనేజ్ కంపెనీ కొరకు అనుభవం కలిగిన Fitters/ITI ఫ్రెషర్స్, లైట్ స్ట్రక్చరల్ ఫ్యాబ్రికేషన్ తెలిసినవారు కావలెను. సెల్: 9963 942425, Email:kaladhar@imazzle.com [H-684181]

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు టెలికాలర్స్ కావలెను. ఆఫీస్: ఉప్పల్, మంచిజీతం+ ఇన్సెంటివ్ ఇవ్వబడును. Contact:8309812034 [H-684186]

■ కాఫీ డే నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. Qly: 10th & above, Age: 28 below, మంచిజీతం+ఇన్సెంటివ్ కలవు. Contact: 9000104465/ 9000304928 [H-684184]

■ ప్రముఖ MNC లో నెలకు 30,000/- to 50,000/- వరకు సంపాదించే అద్భుత అవకాశం. P/F టైం. హౌస్‌వైఫ్స్, రిటైర్డ్, సెల్ఫ్ ఎంప్లాయిస్ '0' ఇన్వెస్ట్‌మెంట్. 7893555407 [H-684601]

■ ఓల్డేజ్ హోంలో పని చేయుటకు బెడ్‌సైడ్ అటెండర్స్, ఆయాలు, నర్సులు, సూపర్ వైజర్స్, భార్యభర్తలు కావలెను. మంచి జీతము. ఇక్కడే ఉండే వారికి ప్రాధాన్యత. ఉప్పల్. 9391682326 [H-695499]

■ నిజాంపేట్ కారు డ్రైవర్ కమ్ బాడి గార్డ్ కావలెను. ఫుడ్ + వసతి సౌకర్యం కలదు. [Only Batchlors] సంప్రదించండి. 9177090260 [HA-1830]

■ KPHB రియల్ ఎస్టేట్ కం. కొరకు ఏజెంట్స్ రిక్రూట్‌మెంట్‌లో అనుభవం ఉన్న HR/ మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. జీతం: 15,000. 7032910995/7661921999 [HA-1831]

■ ఆఫీస్‌లో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం+ ఇన్సెంటివ్స్ నో టార్గెట్స్. LIC ఏజెంట్స్‌కి, హౌస్‌వైఫ్స్‌కి కూడా అవకాశం. Ph: 9177367226, 8500829257 [H-684020]

■ లుక్స్ (Looks) బ్యూటీపార్లర్ బోడుప్పల్ నందు పనిచేయుటకు బ్యూటీషియన్స్ లేడీస్ టైలర్స్ కటింగ్ మాస్టర్స్ (జంట్స్) కావలెను. Ph: 7799433313, 9030162016. [H-684022]

■ మెడికల్‌హాల్‌లో పనిచేయుటకు అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. మంచి వేతనం సంప్ర: కరుణ మెడికల్ హాల్, నల్లకుంట. Ph: 9848188674. [H-684021]

■ స్త్రీ/పురుషులు సెక్యూరిటీగార్డ్స్ 8 గంటలు జీతం:9K-18K, 12 గంటలు జీతం: 10K-22K, ASO సూపర్‌వైజర్స్ జీతం: 12K-18K హౌస్‌కీపింగ్. M/F, జీతం: 6K-10K. Ph: 8886644410, 8142888988. [H-695376]

■ ఎలక్ట్రీషియన్లు కావలెను. హౌస్ వైరింగ్‌లో 1 లేక 2 సం॥ల అనుభవము గల హెల్పర్లు మరియు ఎలక్ట్రీషియన్లు కావలెను. Ph: 9959613219. [H-696332]

■ లేడీస్ హాస్టల్‌కి లేడీ వార్డెన్లు కావలెను. దోమలగూడ, అబిడ్స్‌లో పనిచేయుటకు ఇంటర్/ డిగ్రీ. మంచి జీతము+వసతి. శ్రీలక్ష్మినివాసం గర్ల్స్ హాస్టల్. Ph: 8712377772. [H-694941]

■ ఫీల్డ్ ఆఫీసర్లు ASO సెక్యూరిటీ గార్డ్స్ & SO (ఎక్స్ సర్వీస్ మాత్రమే) బేగంపేట & రామాంతపూర్ ఏరియాల కొరకు కావలెను. సంప్ర: 9030776216, 7799347625. [H-684309]

■ మెడికేర్ మెడికల్ ఏజెన్సీలో హిమాయత్ నగర్‌లో 2 వీలర్ లైసెన్స్ కల్గిన డెలివరీ బాయ్ కావలెను. 040–66139444, 9246199301. [H-695599]

■ బ్రాహ్మణపల్లి (తుర్కయంజాల్, నాగార్జున సాగర్ రోడ్డు)లో ప్రముఖ ఫార్మా కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్ 1-2 సం॥ అనుభవం (లేడీస్) కావలెను. Ph: 9849016762. [HA-784]

■ జూనియర్ సివిల్ ఇంజినీర్స్ Prefab టెక్నాలజీలో అనుభవం గల వారు కావలెను. & సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. L.B.నగర్. సంప్రదించండి. 9676799844. [H-695636]

■ MNC కంపెనీలో పనిచేయుటకు రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్ వైఫ్స్, బిజినెస్ పర్సన్స్ కావలెను. జీతం: 20,000/– ఆపైన P/F టైమ్ సంప్ర॥ 9490524630, 9949960103. [H-695639]

■ ఇంట్లో ఉండి ఇంటి పని, వంట పని & పిల్లలను, పెద్దలను, వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు ఆడా, మగ, భార్యభర్తలు కావలెను. జీతం: 12,000/- – 20,000/- + ESI, PF. Call: 9966286721 [HA-51580]

కావలెను

రిలయన్స్ సంస్థ నందు పనిచేయుటకు ఈ క్రింది సిబ్బంది కావలెను.
- ఎలక్ట్రీషియన్స్ - ITI (వైర్‌మెన్ హోల్డర్)
- సూపర్‌వైజర్స్ - Diploma/ B.Tech
- ప్లంబర్స్ & కార్పెంటర్స్ (సీనియర్స్)

ఆకర్షణీయమైన జీతం మరియు ESI+PF సదుపాయాలు కలవు.
Contact
7674952345 / 8008932345

■ 20 సం॥ల లోపు యువకులు (SSC) మా షాపులో హెల్పర్లుగా కావలెను. (7000/- జీతం) 9.00 am - 7.00 pm. దిల్‌సుఖ్‌నగర్ 9000779933 [HA-755]

■ అమెరికాలో ఇంటిపని, వంటపని చేయుటకు అమెరికా వీసా కలిగిన 40 సంవత్సరములు పైబడిన స్త్రీ కావలెను. వీసా ఉన్నవారు మాత్రమే. ఫోన్: 8106354343, 9010035444. [H-695934]

■ అగ్రిటోన్ 4.5 (మొక్క పెరుగుదల ఎరువు) గుంటూరు, నెల్లూర్, రాజమండ్రి హెడ్‌క్వార్టర్లలో సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. వయస్సు: 25 నుండి 30 సం॥లు, అర్హతలు : ఏదైన డిగ్రీ లేదా డిప్లమా. సంప్రదించగలరు : (0) 8056193131, ఇ-మెయిల్: vmsagar@ bmpl.net, కంపెనీ :BM Bio Energy-Chennai. [H-827005]

■ For Students At Secunderbad clock tower Part Time opportunity. Message or Whats App -Name; Age; occupation; place Ph:9032369911 [HA-2201]

■ Req. SR Accountant Sal: 20,000/- Exp-5yrs Tally Must & Graphic Designer Coraldraw, Illustrator, Photoshop must Ayyappa Society, Madhapur. 9393552401, 7674839187. [H-695823]

■ Work from Home Earn 20 to 40K PM in Real Estate Business, Edu/Age No Bar. Ph: 9246558487, 7396054218. [HA-2222]

■ Wanted Field Officers for Security Agency in Sec-bad Exp: 7 years, Age: below 40 yrs, Salary: 20,000/-. Call 9618739150, 9704389610, 9010444465. [H-695640]

■ Wanted Office Assistant Female MM, Qlty: Inter Computer MS Office ADD Green Chill Air conditining Transport Rd. Nr. Diamond Point Circle, Sikh Village, Sec-bad. 9246261556, 9030021556. [H-694943]

■ Wanted Telecallers Marketing Executives & Pickup Executives for Reputed Telecom, Good Salary + Incentives @ Yousufguda. 040-40028747/8019307133 [HA-266]

■ Urgent Required Marketing Managers (M/F) for Health Product. Sal: 13,000/- - Inc. (30 Vacancies) Call. 6300184447 (9.30 am to 6.30 pm) [H-695496]

■ Wanted Helpers/ Sales Girls for Food Supplying Janatha Petrole Bunk, Opp. NPA-Shivarampally, English, Hindi, Telugu Speaking is must- come with CV Contact: 9347215516/ 9391086220 [H-684182]

■ Wanted Freshers B.Tech/ Diploma/ MBA, Deg., Work in Evergreen Air Conditioning & Refrigeration Industry Sales & Service. Ph:9849023649/ 9704333649 [H-684268]

■ Experiences Sales Executives, Drivers and Offices Staff Required in Garments Field. Please Contact: 040-64551645 [H-684502]

■ Wanted Accountant (Tally must) with MS-Office, Qly: Degree & Also Req. Office Boy. Cont: 9885844745/ 9010788165/ 8885544745 [H-684355]

REQUIRED FIELD EXECUTIVES

(Fixed Salary + Conveyance & Incentives)
(TEAM LEADER Min -2 yrs Experience)
For a Reputed Verification Agency
Walk-In-Interview
Add: 416,4th floor, Model House, Dwarakapuri Colony, Sai Baba Temple Road, Panjagutta, Hyderabad.
7396251366, 8326266934

■ Wanted Lady Professional beautician at Anu Beauty Parlour & Spa - Mansoorabad, Vanastalipuram. 9160098360/ 8919906641 [H-684175]

■ Urgently required Female Tele Callers & Male Co-Ordinators fixed sal. For personal loan services near D-Mart Sanath Nagar Hyd. Ph: 9949091916 [H-684354]

■ Req. Recpt. cum Telecaller Good Comm. Skills & Fluency in Eng., Tel., Hindi for Family Selon & SPA @ Banjarahills-12. Ph: 9959463588. [HA-10567]

■ Secunderabad Urgently Required Female Telecallers (50). Age below 30 Years Fixed Salary: 8,000+ incentives. 7093806007, 9346580020. [HA-1820]

■ Wanted Delivery Boys, Executives, Lady Computer Operator for Medical Agency Preferably Kukatpally Areas. Ph: 9440061631/ 9849328601 [H-694731]

■ Office-Cum-Field Assistant Graduate with Two Wheeler 1 Year Experience Sua Gifts Kachiguda. Ph: 9948084012/ 040-27554139/ 9849187055 [HA-51152]

■ Wanted Female Telecaller Sal (6,000 to 10,000) Qua: 10th to Any Degree and Wanted Mail Marketing person Salary (10,000). Ph: 9989995236. [HA-51406]

■ Wanted DRA Certified Collection Executives, Telecallers with Computer Knowledge for Reputed Collection Agency. Attractive Sal+Allowance+ Incentive. Ph: 9121380936, 9121895309. [H-684009]

■ Wanted experianced car driver in call center with badge number preferd uppal, sec-bad, basheerbag, champapet. urgently. Ph: 9966113652 [H-695190]

■ Urgent required for Female Tele callers and House Wife also Applicable and Marketing Executives. Good Salary + Incentives. 9848285557/ 9133558353 [H-684172]

■ Mother Land DIAGNOSTICS & Welnes, Center Immidately required lab Technician/ Pharmasist/ Telecallers/ Co-Ordinetors KPHB, Hyd. 8919607701, 8885967111/222 [H-694041]

■ Wanted Collection Executives for Bank Recovery's at Dilsukh nagar, Uppal, Tarnaka & Ameerpet Area. Ph:8247013100, 6281506313. [H-679700]

■ Urgently Wanted Tele Callers and Field Executives, Collections Executive for (DSA)Banking With good salary Plus Incentives. contact : 9059447573 [H-696447]

■ Urgently Wanted Female Telecallers for Nagole Area. Good Salary 6K-8K+ incentives. Call: 9346749346, 9676855347 [H-696448]

■ Wanted Experienced Hardware Engineer With Own Vehicle. Salary Depends On Experience. Contact RAVI: 9849224752. [HA-1461]

■ Wanted Candidates for Baggage Loading Cleaning to work with Menzies bobba Ground Handling Service Pvt. Ltd. Age: 20 to 35 yrs. Should hold Passport & Year of issuance Should be After 2014 Walk in Interview on 8-1-18. Ph: 9248123084. (No Brokers Contact Direct) [HA-4324]

■ MNC Jobs & Any Degree Salary 10K to 25K Above Telecallers 10th to P.G., Salary: 8K to 16K & Supervisors Sal: 10K to 20K. Ph: 8142888988, 7799601792. [H-695373]

■ Wanted Computer Operators (10 No.s) Exp/ Fresh, (M/F) Telugu/ English/ Hindi Languages, Sal: 8K-15K & Lady Helpers. Contact: 8367463179, 9666271532. [H-684259]

■ Req. Exp. Telecallers & Field Executives for Reputed Bank Sector at Suchitra. Ph: 9182614977, 9676600147 [H-684258]

■ Wanted Photoshop Designers Exp. or Fresher Location Ameerpet & KPHB. Ph:9908767411, 040-66887411 (Direct Job Not Consultancy). [H-684552]

■ Wanted 3 Years Exp. Accountant for Reputed Real Estate Company English, Telugu, Hindi must at Ameerpet. Ph: 9912182727. [H-695526]

FACULTY TEACHERS

■ "Tendril My School" Wanted Exp. Teachers & Admin Staff for Nursery to Primary with good communication Skills Gokul Plots, Kukatpally. Ph : 9642001040 / 9985689601 [H-694077]

■ Required Experienced Qualified Social & English Teacher for Higher Classes Salary: 10K-15K at Old Safilguda SRKVN School. 9866368594. [H-684013]

■ Wanted Maths, Phy-Science, Social, English, Hindi from V to X Class and Hindi, Eng, Dance from Nursery to IV Class, Nadergul, Kongara. 8790190846, 8099093579. [H-684178]

■ Wanted Principal, Teachers Nursery to 10th, Receptionist & PRO's Boduppal. Ph: 8500903999. [H-695372]

■ Lady Teachers for Play School & Evening Tuitions (I to X all Subjects) for Sainagar & Samathapuri at Nagole. The Best Academy. Ph:9701111484/ 8297491383 [H-695575]

■ Samskara Gurukula Wanted Teachers LKG to V Confident & Fluent in English Maredpally, Contact: 8978372065, 8790285712. [H-691290]

■ Wanted Young Lady Teachers to handle GK, Moral Science, Spoken English and DTP Operator with English Fluency Geeta Talent High School, Temple Alwal. Ph: 9948873748, 9949179264. [H-695377]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆర్‌జె హంట్ ఎంపిక



మాదాపూర్: హైదరాబాద్‌లో మొట్ట మొదటిసారి బాలీవుడ్ ఆర్‌జె హంట్‌ను ఎంపిక చేశారు. మాదాపూర్‌లోని ఇనార్బిట్‌మాల్‌లో శనివారం ఫీవర్ 94.3 ఎఫ్‌ఎం బాబు క్రిష్టోను ఎంపిక చేశారు. ఇతనికి గాయకుడు శ్రీరాంచంద్ర రూ.94.3 వేల చెక్కను అందజేశారు.

గానసభలో ఏసీ ఆడిటోరియం ప్రారంభం



నవీన్‌ను సన్మానిస్తున్న కృష్ణమోహన్‌రావు

చిక్కడపల్లి: కళలు సమాజహితానికి ఉపయోగపడతాయని, ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంలో త్యాగరాయ గానసభ నిర్మాణం కోసం స్థల సేకరణ జరిపిన మహనీయుడు గుండవరపు హన్మంతరావు అని తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. గానసభలోని మొదటి అంతస్తులో హన్మంతరావు పేరిట ఇదివరకే ఉన్న కళావేదికను ఏసీ ఆడిటోరియంగా అన్ని హంగులతో ఆధునీకరించి శనివారం సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. గానసభ అధ్యక్షుడు కళాజనార్దనమూర్తి, వంశీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజు హాల్ ఫాల్‌సీలింగ్ కోసం రూ.60 వేలు, హాల్ అభివృద్ధి కోసం శంకరం వేదిక అధ్యక్షులు యలవర్తి రాజేంద్ర ప్రసాద్, రూ.50 వేలు , ఏభూషీ పోషం పటేల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఏభూషీ యాదగిరి రూ.10 వేలు , వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వైఎస్ఆర్ మూర్తి రూ.20 వేలు ఇస్తామని సభలో ప్రకటించారు. కార్యక్రమంలో హన్మంతరావు తనయుడు, సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్, గానసభ కార్యవర్గ సభ్యుడు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గానసభకు లిఫ్టును అందజేసిన ఎస్సీ ఎల్త్రానిక్స్ అధినేత గోమాత నవీన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇనుకొండ సనీలా చంద్రశేఖర్, విద్యార్థులతో శాస్త్రీయ సంగీత కార్యక్రమం నిర్వహించారు.

సీఐల బదిలీలు

సాక్షి,సిటీబ్యూరో: రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా ఇన్‌స్పెక్టర్ల బదిలీలు జరిగాయి.14 మందికి స్థానచలనం కలిగిస్తూ రాచకొండ కమిషనర్ మహేష్ భగవత్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.మరో 15 మంది ఎస్సైలకు ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతులు కల్పించి వివిధ పోలీస్ స్టేషన్లలో పోస్టింగ్ ఇచ్చారు.

'డబుల్'కు కొత్త ట్రబుల్!

డబుల్ బెడ్‌రూం ఇళ్లపై రూ. 500 కోట్ల అదనపు భారం



సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి కష్ట కాలం వచ్చింది. జీహెచ్ఎంసీతో కాంట్రాక్టు ఒప్పందం కుదుర్చుకునేప్పుడు టన్నుకు రూ.30 వేలుగా ఉన్న స్టీలు ధర ఇప్పటికే 46 వేలకు పెరిగింది. త్వరలో ఇది రూ.50 వేలకు చేరే అవకాశం ఉందని అంచనా. దీంతో ప్రస్తుతం డబుల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మిస్తున్న బిల్డర్లు అయోమయంలో పడ్డారు. పెరిగిన ధరలతో పనులు చేయలేక పనులకు బ్రేక్ ఇచ్చారు. ఒక్కో ఇంటికి దాదాపు రెండున్నర నుంచి మూడు టన్నుల స్టీలు వరకు వాడుతున్నారు. రెండున్నర టన్నులు లెక్కేసుకున్నా ఒక్కో ఇంటిపై అదనపు స్టీలు వ్యయమే రూ.50 వేలవుతుంది. ఈ లెక్కన గ్రేటర్‌లో నిర్మిస్తున్న లక్ష ఇళ్లకు వెరసి రూ.500 కోట్ల అదనపు భారం పడనుంది. ఈ నేపథ్యంలో దాదాపు వారం రోజులుగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మిస్తున్న బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రుల చుట్టూ, గృహనిర్మాణ శాఖ ఉన్నతాధికారులు, జీహెచ్ఎంసీ మేయర్, కమిషనర్ల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికే పలువురు మంత్రులకు విజ్ఞాపన పత్రాలందజేశారు. తాజాగా శుక్రవారం మునిసిపల్ మంత్రి కె.తారకరామారావును కలిసి పెరిగిన స్టీలు ధరలకనుగుణంగా ధరలు పెంచాలని కోరారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి ప్రస్తుతం నగరంలో లేనందున ఆయన వచ్చాక సంప్రదించి ఆలోచిస్తామన్నట్లు వారు తెలిపారు. సిమెంట్ ధర పెరిగినా తమపై ప్రభావం పడకుండా బస్తాసిమెంట్ రూ.230కే ఇచ్చేలా ఏర్పాటు చేసిన ప్రభుత్వం, పెరిగిన స్టీలు ధరలకనుగుణంగా ధరలు పెంచాలని వారు కోరుతున్నారు. సిరిసిల్లా ఇసుక క్వారీ నుంచి ఇసుక తెచ్చుకునేందుకు అవకాశముంది. వేసవి కాలం రానుండటంతో నిర్మాణాల సంఖ్య భారీగా పెరగనున్న నేపథ్యంలో నిర్మాణ కార్మికుల కొరత ఏర్పడనుంది. మరోవైపు ఇటుకల ఉత్పత్తి తగ్గి, ధరలు పెరిగాయి. ఈ నేపథ్యంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం తమకు తీవ్ర ఇబ్బందిగా మారిందని బిల్డర్లు వాపోతున్నారు. రేటు పెంచనిదే ఈ ఇళ్లు కడుతున్న వారెవరూ పనులు చేయలేరని చెబుతున్నారు.

- అనూహ్యంగా పెరిగిన స్టీల్ ధరలు
- టన్ను రేటు రూ.30 వేల నుంచి రూ.46 వేలకు పెరుగుదల
- త్వరలో రూ.50 వేలకు చేరే అవకాశం
- గ్రేటర్‌లోని లక్ష ఇళ్లపైనా ప్రభావం
- ఇటుకలు, కూలీలకూ కష్టకాలమే...

గ్రేటర్‌లో పరిస్థితి ఇదీ..

జీహెచ్ఎంసీలో మొత్తం లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు టెండర్లు పూర్తయ్యాయి. వీటిల్లో స్లమ్స్‌లో పాత ఇళ్లను కూల్చి వాటిస్థానే కొత్తగా (ఇన్‌సిటు విధానం) 30 బస్తీల్లో 10, 269 ఇళ్లు నిర్మించనుండగా, ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో మిగతా 89,731 ఇళ్లు నిర్మించనున్నారు. వీటిల్లో ఇన్‌సిటు పద్ధతిలో 30 ప్రాంతాల్లో, 59 ఖాళీ ప్రదేశాల్లో ఇళ్ల నిర్మాణం ప్రారంభమైనట్లు అధికారులు పేర్కొన్నారు.

నష్టానికి పనిచేయలేం..

పెరిగిన స్టీలు ధరతో రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంపై వెయ్యి కోట్లకు పైగా అదనపు భారం పడనుంది. ఈ పరిస్థితుల్లో అధిక ధరలతో పెట్టుబడులు పెట్టడం కష్టం. నష్టానికి ఎవరూ పనిచేయలేరు.

– అనిరుధ్, వైస్‌ప్రెసిడెంట్, బిల్డర్స్ అసోసియేషన్, హైదరాబాద్

ప్రభుత్వం స్పందించాలి

స్టీలు ధరలు అంతర్జాతీయంగా పెరిగినందున తగ్గే పరిస్థితి కనిపించడం లేదు. ధర భారీగా పెరిగినందున ఏ కాంట్రాక్టరూ పనిచేయలేడు. ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోగలదన్న నమ్మకముంది. తప్పకుండా స్పందించాల్సిందే.

– ఎన్.జనార్దన్‌రావు, మాజీ వైస్ ప్రెసిడెంట్, బిల్డర్స్ అసోసియేషన్, హైదరాబాద్

సమాజ శ్రేయస్సుకు జర్నలిస్టుల కృషి భేష్



మాట్లాడుతున్న మాడభూషి శ్రీధర్

ఉస్మానియా యూనివర్సిటీ: మీడి యా రంగంలో వ్యాపార ధోరణులు పెరుగుతున్నప్పటికీ కొంత మంది జర్నలిస్టులు అంకితభావంతో పనిచేసి సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారని కేంద్ర సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్ అన్నారు. శనివారం ఓయూ జర్నలిజం విభాగం, టీజేఏ సంయుక్త ఆధ్వర్యంలో 'ఎలక్ట్రానిక్ మీడియా–నైతిక విలువలు' అనే అంశంపై సదస్సు జరిగింది. జర్నలిజం విభాగం హెడ్ ప్రొ.స్టీవెన్‌సన్ అధ్యక్షత వహించగా శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారం కోసం ఎంతో మంది జర్నలిస్టులు నిజాయితీగా పని చేస్తున్నారన్నారు. అవినీతిని ప్రోత్సహించేలా తప్పుడు వార్తలు రాయడం నేరం అని, అందుకు శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీవోఎస్ ప్రొ.బాలస్వామి, టీజేఏ నాయకులు శ్రీశైలం, లక్ష్మణ్, హసీనా తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

కుషాయిగూడ: గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన శనివారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కాప్రా, మాధవపురి కాలనీలో నివసించే రిటైర్డ్ ఉద్యోగి వి.విద్యాసాగర్ ఇంట్లో పనిమనిషిగా ఉన్న రాజేశ్వరి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ క్రమంలో అనారోగ్య సమస్యలు తాళలేక తాను ఉంటున్న గదిలోనే శుక్రవారం రాత్రి విషం తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఉదయం విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ లభ్యమైన కూల్‌డ్రింక్ బాటిల్, మోనోసిల్ అనే పురుగుల మందు సీసాను స్వాధీనం చేసుకున్నారు. ఘటన స్థలంలో లభ్యమైన ఆధారాలను బట్టి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని బావిస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

రివర్స్ గేర్!

జీహెచ్ఎంసీ 'మహా' బడ్జెట్‌కు ప్రభుత్వం బ్రేక్

రూ.13,150కోట్ల నుంచి రూ.6100కోట్లకు తగ్గే అవకాశం



సాక్షి, సిటీబ్యూరో: రాబోయే ఆర్థిక సంవత్సరానికి (2018–19) గతంలో మున్నెన్నడూ కనీవినీ ఎరుగని విధంగా రూ 13,150 కోట్ల మహా బడ్జెట్‌కు జీహెచ్ఎంసీ రూపకల్పన చేయగా, ప్రభుత్వ ఆదేశాలతో రివర్స్ గేర్ పడింది. గతంలో దాదాపు రూ. 3500 కోట్లుగా ఉన్న బడ్జెట్‌ను గత నాలుగైదేళ్లుగా క్రమేపీ పెంచుతూ వచ్చారు. అలా ప్రస్తుతం నడుస్తున్న ఆర్థిక సంవత్సరానికి రూ.5643 కోట్లకు పెంచారు. ఉన్నట్లుండి వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏకంగా రూ.13,150 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించగా, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సైతం అందుకు ఆమోదం తెలిపింది. ఇక జీహెచ్ఎంసీ పాలకమండలిలో ఆమోదానికి మమ అనిపించి, ప్రభుత్వానికి సమాచార నిమిత్తం తెలపాల్సి ఉన్న తరుణంలో బ్రేక్ పడింది. భారీ మొత్తాలతో బడ్జెట్‌ను ఆమోదిస్తున్నప్పటికీ, ప్రతియేటా దాదాపు రూ.3 వేల కోట్లకు మించి ఖర్చు చేయలేకపోతుండటం, జీహెచ్ఎంసీకి వస్తున్న ఆదాయం కూడా ఆమేరకే ఉండటాన్ని ప్రస్తావిస్తూ 'సాక్షి'లో కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ మహాబడ్జెట్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, మూసీ ప్రక్షాళన–సుందరీకరణ, హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హెచ్ఆర్‌డీసీ)వంటి ప్రాజెక్టులు కూడా ఉండటాన్ని గుర్తించిన ప్రభుత్వం వీటిని జీహెచ్ఎంసీ బడ్జెట్‌నుంచి తొలగించాలని సూచించినట్లు తెలిసింది. దీంతో, ప్రాజెక్టుల కోసం ప్రత్యేకంగా మరో బడ్జెట్‌కు జీహెచ్ఎంసీ సిద్ధమైనట్లు సమాచారం. అంటే రెగ్యులర్ బడ్జెట్‌తోపాటు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నుంచి నిధులందే పథకాలకు, స్పెషల్ పర్పస్ వెహికల్స్(ఎస్‌పీవీ)గా ఉన్న ఆయా సంస్థల ద్వారా ఖర్చు చేసేవాటికి మరో బడ్జెట్ రూపొందించాలని అధికారులు సిద్ధమయ్యారు. స్టాండింగ్ కమిటీ ఆమోదం పొందిన రూ.3,150 కోట్ల బడ్జెట్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు రూ 6317 కోట్లు , మూసీ సుందరీకరణ, ప్రక్షాళనలకు సంబంధించి రూ.377.75 కోట్లు, హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పేరిట మరో రూ. 377.75 కోట్లు కేటాయించారు. ఇవన్నీ వెరసి రూ.7013.14 కోట్లు. 'మహాబడ్జెట్' నుంచి వీటిని వేరే బడ్జెట్‌కు తరలిస్తే మిగిలేది దాదాపు రూ.6077కోట్లు. ఇందుకు కాస్త మార్పుచేర్పులు చేసినా దాదాపుగా జీహెచ్ఎంసీ బడ్జెట్ రూ.6100 కోట్లకు అటూఇటుగా ఉండనుంది. ఈమేరకు రూపొందించే కొత్త బడ్జెట్‌ను జరుగబోయే స్టాండింగ్ కమిటీ సమావేశం ముందుంచనున్నారు. కాగా ప్రత్యేక పథకాలు, ప్రాజెక్టుల కోసం ఎన్నడూ లేనివిధంగా రెండో బడ్జెట్‌కు అధికారులు సిద్ధమవుతున్నా...ఇది సాంకేతికంగా సాధ్యమేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకే ఏడాది రెండు బడ్జెట్‌లు ఎలా ఆమోదిస్తారనే ప్రశ్న తలెత్తుతోంది.

ప్రమాణాల పంజగుట్ట



రాజ్‌నాథ్ సింగ్‌తో ఉత్తమ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు

- మోడల్ పోలీస్ స్టేషన్లలో రెండో స్థానం
- దేశవ్యాప్తంగా పోటీ పడ్డ 140 పోలీస్ స్టేషన్లు
- క్లిష్ట పరీక్షల్లో నెగ్గి సత్తా చాటిన 'సిటీ' స్టేషన్
- కేంద్ర హోంమంత్రి నుంచి ట్రోఫీ అందుకున్న ఇన్‌స్పెక్టర్ రవీందర్

పంజగుట్ట: దేశవ్యాప్తంగా 140 పోలీస్‌స్టేషన్లు ఒక్క ట్రోఫీ కోసం పోటీ పడ్డాయి. హైదరాబాద్ కమిషనరేట్ కంటే విస్తీర్ణంలో పెద్దవి పదుల సంఖ్యలోని కమిషనరేట్లు ఎగరేసుకుపోవాలని ఉవ్విళ్లూరాయి. అంత పోటీని తట్టుకుని ఏకంగా త్రీ బెస్ట్ పోలీస్‌స్టేషన్లలో నగర కమిషనరేట్‌లోని పంజగుట్ట నిలిచింది. ట్రోఫీని దక్కించుకుంది. నాణ్యత ప్రమాణాల్లో హైదరాబాద్ కమిషనరేట్ కీర్తిని మరో సారి దేశవ్యాప్తంగా చాటింది.

అత్యున్నత ప్రమాణాలతో..

ఉన్నతమైన ప్రమాణాలు పాటించే ది బెస్ట్ మోడల్ పోలీస్‌స్టేషన్లను ఎంపిక చేసే బాధ్యతను కేంద్ర హోంశాఖ క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అప్పగించింది. దేశవ్యాప్తంగా మొత్తం 140 పోలీస్‌స్టేషన్లు ఎంట్రీలోకి వచ్చాయి. అత్యధికంగా మహారాష్ట్రలోని పూణే కమిషనరేట్ నుంచి 14 స్టేషన్లు, ఏపీలోని రెండు, తెలంగాణ నుంచి జూబ్లీహిల్స్‌తో పాటు పంజగుట్ట ఎంట్రీకి వెళ్లాయి. అయితే క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 100 మందికి పైగా అభిప్రాయాలు సేకరించింది. రహస్యంగా ఈ రెండు పోలీస్‌స్టేషన్ల పనితీరు, మౌలిక సదుపాయాలు వంటి వంద ప్రమాణాలపై ఆరా తీసింది. కేసుల దర్యాప్తు తీరుతెన్నులు, నేరస్తులకు పడే శిక్షాశాతం, పోలీసుల ప్రవర్తన, బాధితుల అభిప్రాయం, ఠాణా వాతావరణం, పోలీస్ విధి, స్టేషన్, ఫైళ్ల నిర్వహణ తదితరాలను లెక్కలోకి తీసుకున్నారు. ఇలా 140 పోలీస్‌స్టేషన్ల నుంచి టాప్ 10 ఠాణాలను కేంద్ర హోంశాఖ ఎంపిక చేసింది. వీటి నుంచి 'ది బెస్ట్ త్రీ' స్టేషన్లను కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రకటించారు. ఇందులో హైదరాబాద్ కమిషనరేట్‌లోని పంజగుట్ట స్టేషన్ రెండో స్థానంలో ఉండడం కమిషనరేట్ సత్తాను దేశవ్యాప్తంగా మరోసారి చాటినట్టయింది. శనివారం మధ్యప్రదేశ్‌లోని టెకన్‌పూర్ బీఎస్ఎఫ్ క్యాంపులో ప్రారంభమైన ఆలిండియా డీజీపీల సదస్సులో రాజ్‌నాథ్ సింగ్ నుంచి ది బెస్ట్ సెకండ్ పోలీస్‌స్టేషన్ ట్రోఫీని డీజీపీ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పంజగుట్ట ఇన్‌స్పెక్టర్ రవీందర్ అందుకున్నారు.

పర్యాటకం.. నిరాశాజనకం!



సాక్షి, సిటీబ్యూరో: రాష్ట్ర రాజధానిలో పర్యాటకాభివృద్ధి పరిస్థితి మూడు అడుగులు ముందుకు.. ఆరడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన పలు ప్రాజెక్టుల పనులను ఆ పిదప పట్టించుకోకపోవడం సర్వసాధారణమైంది. సహజ సిద్ధమైన అందాలకు నెలవైన భాగ్యనరం పర్యాటకంగా ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ శాఖల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు యత్నిస్తున్నా... పనులు మాత్రం పూర్తిస్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదు. నిధులున్నా కొత్త ప్రాజెక్టులకు రూపకల్పన జరగటం లేదు.

- ముందుకు కదలని పలు ప్రాజెక్టుల పనులు
- ఆచరణకు నోచుకుని అంతర్జాతీయ ప్రమాణాలు
- నిధులున్నా.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

నామమాత్రం.. హెలీ టూరిజం..



తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ గగన విహారానికి తెర తీసింది. హెలీ టూరిజం పేరుతో విదేశాల్లోని అనుభవాలను గనగర సందర్శకుల చెంతకి తీసురావాలని పర్యాటక శాఖ ప్రయత్నించింది. వీకెండ్‌లో ఈ సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. చివరికి అది ప్రధాన పండుగలకే పరిమితమైంది.

ఆచూకీ లేని డిస్నీల్యాండ్

అమెరికాలో చిన్నారుల వింత ప్రపంచం డిస్నీల్యాండ్. ఈ తరహాలోనే 300 ఎకరాల్లో రూ.25 వేల కోట్లతో దీన్ని నిర్మించనున్నామని టూరిజం శాఖ ప్రకటించింది. అందరూ ఎంతో ఆనందపడిపోయారు. కానీ ఇప్పటి వరకు ఆ ఊసే లేకుండాపోయింది.

మోనోరైలు.. హుళక్కి..

హుస్సేన్ సాగర్ చుట్టూ మోనో రైలు పెట్టి... ఎవరు ఎప్పుడైనా ఎక్కడైనా ఎక్కి దిగేలా రూపకల్పన చేశారు. అది ఒక్క అడుగు ముందుకుపడలేదు. శంషాబాద్ విమానాశ్రయం వైపు ఉన్న బుద్వేల్‌లో సాహస జలక్రీడలు, జలగర్భంలో ఆక్వేరియం.. హోటళ్లు ఇలా చాలా అంశాలు ప్రస్తావించారు. గండిపేట్, హిమాయత్‌నగర్ చెరువు ఆయకట్టులో 10 గోల్ఫ్ కోర్సులను తయారు చేసి విదేశీయులు విమానంలో అలా వచ్చి ఇలా ఆడుకుని వెళ్లేలా తీర్చిదిద్దాలని సంస్థ ఆలోచన చేసింది. ఇవన్నీ ఆచరణలోకి రాలేదు.

సమన్వయ లోపం..

టూరిజం కార్యదర్శి బుర్రా వెంకటేశానికి, టీఎస్‌టీడీసీ ఎండీకి, టూరిజం కమిషనర్‌కి మధ్య సమన్వయ లోపంతో సిటీ పర్యాటకాభివృద్ధి శాపంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టూరిజం సెక్రటరీ బుర్రా వెంకటేశాన్ని అనుసరించాల్సిన టూరిజం కమిషనర్, టీఎస్‌టీడీసీ ఎండీ వ్యక్తిగత ఈగోలతో పర్యాటక అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఈ విషయం సీఎం పేషీ వరకు వెళ్లినట్లు సమాచారం.

దారిమళ్లుతున్న నిధులు..

టూరిజం శాఖ అభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సి నిధులు దారి మళ్లుతున్నాయి. అయినా పట్టించుకొనే నాథుడే లేకుండాపోయారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రభుత్వం టూరిజం శాఖకు రూ. 29.92 కోట్లు కేటాయించింది. నగరంలోని టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధికి ఖర్చు చేయాల్సింది పోయి, వ్యక్తిగత ప్రాజెక్టులతో అధికారుల చెంతకు వచ్చే వారికి రూ. లక్షలు కేటాయిస్తున్నారు. దీంతో కొత్త ప్రాజెక్టులు ఆచరణలో అమలుకు నోచుకోవడంలేదని ఆరోపణలున్నాయి.

పర్యాటకుల సేవలకు బస్సులు రెండే..



విదేశాలలో అత్యంత ప్రాచుర్యం పొంది ఇండియాలోకి వచ్చిన ఈ హోప్ ఆన్ హోప్ ఆఫ్(హెచ్‌ఓ హెచ్‌ఓ) ట్రెండ్ హైదరాబాద్‌లోనూ ప్రవేశపెట్టారు. నగరంలో దీన్ని 9 ప్రాంతాల నుంచి ఈ సేవలు ప్రవేశ పెట్టారు. తొలుత నాలుగు బస్సులు ప్రారంభించారు. ఢిల్లీ దాదాపు 2 లక్షల మంది ప్రయాణికులు ఇక్కడ ఈ బస్‌ల సేవలని వినియోగించుకుంటున్నారు. కానీ ఇక్కడ కేవలం రెండు బసులను మాత్రమే నడుస్తున్నాయి.

దశ దిశా లేని దుర్గం చెరువు..



దుర్గం చెరువులోకి కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు మళ్లింపు, జూబ్లీహిల్స్‌- మైండ్ స్పేస్‌లను కలుపుతూ వంతెన నిర్మాణం. కృత్రిమ నీటి జలపాతాల నిర్మాణం. ప్రకృతి సహజసిద్ధమైన కొండ రాళ్లతో పార్కు. పర్వతారోహణకు సన్నాహాలు. కొండలను ఎక్కేందుకు (రాక్ క్లైంబింగ్) ఏర్పాట్లు. కళాఖండాల ప్రదర్శనాలయం నిర్మాణం. 1500 మంది కూర్చునే విధంగా ఓపెన్ ఎయిర్ థియేటర్ ఇవన్నీ ఏర్పాటు కావాల్సి ఉంది. జూబ్లీహిల్స్‌- ఇనార్బిట్ మాల్‌ను చెరువుకు అడ్డంగా రూ. 184 కోట్లతో వంతెన నిర్మించాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. కానీ పనులే ప్రారంభం కాలేదు.

అతీగతీ లేని జల క్రీడల వనం



నగర శివార్లలోని ప్రొ. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చేరువలో ఉన్న బుద్వేల్ ప్రాంతంలో 30 నుంచి 50 ఎకరాల విస్తీర్ణంలో జలక్రీడల వినోదాత్మక పార్కును నిర్మించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని రెండేళ్ల క్రితం ప్రభుత్వం ప్రకటించింది. టీఎస్‌టీడీసీ చైర్మన్ పేర్వారం రాములు అప్పట్లో ఈ ప్రాంతాన్ని పర్యాటక, రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించారు. కానీ దీనిపై ఇంతవరకు స్పష్టతే లేదు.

కియోస్క్.. పనిచేయవ్..



మహా నగరం ప్రత్యేకతలు తెలుసుకునేలా సందర్శకుల కోసం 20 ప్రాంతాల్లో కియోస్క్ మిషన్లు ఏర్పాటు చేశారు. 90 శాతం యంత్రాలు పనే చేయటం లేదు. అయినా పర్యాటక శాఖ అధికారులు, గాని టీఎస్‌టీడీసీ అధికారులు గాని వాటి వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు.

ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య



మాసబ్‌ట్యాంక్ సంక్షేమ భవన్ ఎదుట ధర్నాలో పాల్గొన్న కృష్ణయ్య తదితరులు

మెహిదీపట్నం: పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎల్బీనగర్ ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్, ఎంసీఏ, పీజీ ఇంటర్ కోర్సుల విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లించడంతో పాటు బీసి కాలేజీ హాస్టళ్లకు స్వంత భవనాలు నిర్మించాలని కోరుతూ శనివారం మాసబ్ ట్యాంక్ భవనంలోని సంక్షేమ భవనం ఎదుట తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, నీల వెంకటేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. ఇంజినీరింగ్, మెడిసిన్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, డిగ్రీ, ఇంటర్ కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు బకాయిలను చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రతి జిల్లాలో బీసీ కాలేజీ హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించడంతోపాటు జిల్లాకో స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నాయకులు నంద గోపాల్, రామకృష్ణ, అనంతయ్య, కుమార్, సీను, రాజేందర్, సదానందం, పవన్, మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీల వైద్య సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్
- ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

శేరిలింగంపల్లి: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్‌ఎంపీ, పీఎంపీల వైద్యసేవలు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఆర్‌ఎంపీ, పీఎంపీ, కమ్యూనిటీ పారామెడికల్ అనుభవ వైద్యుల సంఘం జేఏసీ చైర్మన్, ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం శేరిలింగంపల్లి నల్లగండ్లలోని రవీందర్‌రెడ్డి గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆర్‌ఎంపీ, పీఎంపీ, పారా మెడికల్ అనుభవ వైద్యుల సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. వెంకట్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు రౌతు కనకయ్య, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

భలే బాల మేధావి!

- 350 ప్రశ్నలకు 6 నిమిషాల 45 సెకన్లలో సమాధానాలు
- అబ్బురపరిచిన అయిదేళ్ల యల్లమిల్లి జోనార్ధన్
- తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు



జోనార్ధన్‌కు ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న వెంకటాచారి

లాలాపేట: 18 అంశాల నుంచి సుమారు 350 ప్రశ్నలకు కేవలం 6 నిమిషాల 45 సెకన్లలోనే సమాధానాలు చెప్పి అబ్బురపరిచాడు అయిదేళ్ల వయసున్న యల్లమిల్లి జోనార్ధన్. సురజారాం, ప్రవీణ దంపతుల కుమారుడు జోనార్ధన్ మత గ్రంథాలు, వాటిలోని సారాంశాలు, జాతీయ చిహ్నాలు, ప్రజాదరణ పొందిన పుస్తకాలు, రచయితలు, దేశంలోని రాష్ట్రాలు, రాజధానులు, సౌరమండలం, శాస్త్రజ్ఞులు, స్వాతంత్ర్య సమరయోధులు, వారి నినాదాలు, ప్రపంచ పటంలో దేశాలను గుర్తించడం, ముఖ్యమైన సందర్శన ప్రదేశాల పేర్లు, ఇతర జనరల్ నాలెడ్జ్ తదితర అంశాలపై టక్కున సమాధానాలు చెబుతున్నాడీ చిన్నోడు. ఈ మేరకు శనివారం లాలాపేటలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రధాన కార్యాలయంలో మాస్టర్ జోనార్ధన్ మేధాశక్తిని న్యాయ నిర్ణేతలు పరీక్షించారు. అతి చిన్న వయసులోనే అత్యధిక ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ అపారమైన మేధాశక్తిని సంపాదించుకున్న బాలుడిగా గుర్తిస్తూ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు కల్పించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. చింతపట్ల వెంకటాచారి దీనికి సంబంధించిన ధ్రువీకరణ పత్రం, జ్ఞాపిక అందజేశారు.

సాక్షి హైదరాబాద్ Weekend Sunday 7 January 2018 12-13

స్పెషల్ ఫ్లవర్స్.. ఇకెబనా అదుర్స్..





ఇకబెనా పూలను పరిశీలిస్తున్న ఎస్పీ సింగ్, వెంకటేశం..

అమీర్‌పేట: ఇకెబనా ప్రత్యేక ఫ్లవర్ షో ఆకట్టుకుంది. ఇంటర్నేషనల్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో శనివారం అమీర్‌పేట హోటల్ మ్యారీగోల్డ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన ఈ షోను ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్.పి.సింగ్ ప్రారంభించారు. అసోసియేషన్ సభ్యులు మొక్కల ప్రాధాన్యతను వివరించారు. టూరిజం శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ ఫ్లవర్ షో అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. తమ చాప్టర్‌లోని 25 మంది సభ్యులు పెంచిన అందమైన పూలను ఇక్కడ ఉంచామని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం సాయంత్రం వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందన్నారు.











అభిమాన సందడి..

మలక్‌పేట: దిల్‌సుఖ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కేఎల్ఎం ఫ్యాషన్ మాల్‌ను శనివారం టాలీవుడ్ తారలు విజయ్ దేవరకొండ, అను ఇమ్మాను యేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఫొటోలకు ఫోజులిస్తూ సందడి చేశారు. కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా దుస్తులు అందుబాటులో ఉన్నాయన్నాని నిర్వాహకులు తెలిపారు. కాగా సినీతారలను చూసేందుకు అభిమానలు పెద్ద సంఖ్యలో రావడంతో ఆ ప్రాంతం రద్దీగా మారింది.

ఎగిరే గాలిపటమా.. సమస్యలు వినిపించుమా..!

మణికొండ: రంగురంగుల గాలిపటాలు వినువీధిలో సందడి చేశాయి. దారానికి ఈ చివర ఆశల ఆనందాన్ని కట్టుకుని.. ఆ కొసన మబ్బుల సీమలో ప్రజల సమస్యలను వినిపించాయి. నగర శివారు నెక్నాంపూర్ పంచాయతీ పరిధిలోని చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు పడుతున్న సమస్యలను నేతలకు తెలియజెప్పేందుకు శనివారం వినూత్న వేడుకకు శ్రీకారం చుట్టారు. ప్రత్యేక 'కైట్ ఫెస్టివల్'ను నిర్వహించి స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌ను ఆహ్వానించారు. తమ చుట్టూ ఉన్న సమస్యలను వారికి తెలియజెప్పి పరిష్కరించాలని విన్నవించారు. నేతలు మాట్లాడుతూ.. స్థానికులకు ఉన్న చెరువుశుద్ధి, తాగునీరు. రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామని, త్వరలోనే పరిష్కారం లభిస్తుందని హామీ ఇచ్చారు.



పావురాన్ని ఎగురవేసి కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి



ఎగరాలి పైపైకి..



గాలిపటాన్ని ఎగరవేస్తున్న అలకాపూర్ వాసులు





గాలిపటాలతో చిన్నారులు..

Smart ఇండియా

• ఎలక్ట్రిక్ & సోలార్ స్పెషల్ • హైటెక్స్‌లో ఆకట్టుకున్న ఎగ్జిబిషన్





గచ్చిబౌలి: సాంకేతిక రంగంలో దూసుకుపోతున్న భారత్ పరిశ్రమలు తమ అద్భుత ఆవిష్కరణలు, ఉత్పత్తులను నగరంలో ప్రదర్శనకు ఉంచాయి. మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఉంచిన ఎలక్ట్రిక్ వాహనాలు, సౌర విద్యుత్ ఉపకరణాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. 16 స్టాల్స్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, 58 స్టాల్స్‌లో సోలార్ విద్యుత్ పరికరాలను ఉంచారు. ఇవి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రూపొందించారు. ఈ ప్రదర్శన ఆదివారం కూడా కొనసాగుతుంది.

ఈవెరిటో @ 140



మహీంద్ర సంస్థకు చెందిన ఈ వెరిటో ఎలక్ట్రిక్ కారు ఇది. బ్యాటరీ సహాయంతో నడిచే ఈ వాహనం గంటకు 85 కిలో మీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. 8 గంటలు చార్జింగ్ చేస్తే 140 కిలో మీటర్లు ప్రయాణించవచ్చు. కేంద్ర ప్రభుత్వం ఈఈఎస్ఎల్ ఆర్డర్‌లో 150 కార్లు కొనుగోలు చేసింది. వెర్షన్‌ను బట్టి రూ.11 లక్షల నుంచి రూ.12.4 లక్షల వరకు ధర ఉంది. కాలుష్య రహితమైన ఈ కార్లు సిటీ ప్రయాణానికి ఎంతో అనుకులం.



ఈ-2 ఓ ప్లస్@110

ఇదీ మహీంద్ర కంపెనీకి చెందినదే. 'ఈ 2 ఓ ప్లస్' కారు బ్యాటరీ సహాయంతో నడుస్తుంది. 4 గంటలు చార్జింగ్ చేస్తే 110 కిలో మీటర్లు ప్రయాణం చేయవచ్చు. దీని బేసిక్ ధర రూ.8.2 లక్షలు, టాప్ మోడల్ రూ.11.2 లక్షలు. హైదరాబాద్‌లో ఈ తరహా కార్లు ఆరింటిని కొన్నారని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

నారోయిన్ గూడ్స్ ఆటో

సుమా జురు 500 కిలోల బరువును తరలించేందుకు 'నారోయిన్ గూడ్స్ ఆటో' సౌకర్యవంతంగా ఉంటుంది. ఏడు గంటలు చార్జింగ్ చేస్తే 100 కిలో మీటర్లు ప్రయాణం చేస్తోంది. దీని ధర రూ.1.25 లక్షలు. మూడు సంవత్సరాల క్రితమే మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీల్లో వీటి అమ్మకాలు చేపట్టారు. త్వరలో హైదరాబాద్‌లోనూ తిరగనున్నాయి.



'కంఫర్ట్ ఆటో' సూపర్

లోహియా ఆటో ఇండస్ట్రీస్‌కు చెందిన 'కంఫర్ట్ ఆటో' బ్యాటరీ సహాయంతో నడుస్తుంది. డ్రైవర్‌తో పాటు నలుగురు ప్రయాణించవచ్చు. ఏడు గంటలు చార్జింగ్ చేస్తే 100 కిలో మీటర్లు ప్రయాణం చేయవచ్చు. పెద్ద చక్రాలు, ఎల్ఈడీ లైట్లు, మ్యూజిక్ సిస్టం, మొబైల్ చార్జింగ్, యూఎస్‌బీ సౌకర్యం ఉన్నాయి. గత డిసెంబర్‌లో నోయిడాలో ఈ ఆటోను లాంచ్ చేశారు. వీటి వాడకానికి తెలంగాణ ప్రభుత్వం రెండు నెలల క్రితమే అమోదం తెలిపింది. దీని ధర రూ.1.2 లక్షలు.



వీధుల్లో సూరీడు..

త్రైవ్ సోలార్ ఎనర్జీ కంపెనీ స్ట్రీట్ లైట్‌ను రూపొందించింది. 3 ఓల్ట్స్ నుంచి 36 ఓల్ట్స్ లైట్లను అందిస్తోంది. వీటి ధర రూ.3,500 నుంచి రూ.40 వేల వరకు ఉంది. మహబూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రభుత్వం వీధి దీపాలను కొనుగోలు చేసిందని, ప్రభుత్వ పాఠశాలల్లో సైతం అమర్చినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

ఇంటికి.. నీటికీ సోలార్

అక్షయ సోలార్ పవర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సోలార్ ప్యానళ్లను ప్రదర్శనకు ఉంచింది. మూడు ఓల్ట్స్ నుంచి 325 ఓల్ట్స్ కెపాసిటీ గల ప్యానల్స్‌ను ఉత్పత్తి చేస్తోంది. దీన్ని ఇంటి రూఫ్ టాప్, సోలార్ పంపు కోసం ఉపయోగించుకోవచ్చు. వీటి ద్వారా 3/5 హార్స్‌పవర్ మోటార్లు పనిచేస్తాయి.



మీరూ 'పవర్' చూపొచ్చు..

ఇంటి పైకప్పు మొత్తం సోలార్ ప్యానల్‌గా ఉపయోగించుకునే విధంగా విశాఖ ఇండస్ట్రీస్ ప్యానల్స్‌ను ప్రత్యేకంగా రూపొందించింది. సిమెంట్, ఇనుప రేకులకు బదులుగా వీటిని ఉపయోగించుకోవచ్చు. ప్యానల్స్ నుంచి వచ్చే విద్యుత్‌ను వాడుకోవచ్చు. గ్రిడ్‌కు కనెక్ట్ చేసుకుంటే ఆరేళ్లలో సోలార్ ప్యానళ్ల కోసం పెట్టిన పెట్టుబడి తిరిగి వస్తుంది.



ఇండోర్ ట్రాన్స్‌పోర్టేషన్



దీన్ని పరిశ్రమల్లో ఒక చోట నుంచి మరోచోటకు వెళ్లేందుకు ఉపయోగిస్తారు. చిన్నగా, ఒక్కరు ప్రయాణించేందుకు వీలుంటుంది. 8 గంటలు చార్జింగ్ చేస్తే 35 కిలో మీటర్లు ప్రయాణం చేయవచ్చు.

రియో, వి-48 ఎలక్ట్రిక్ స్కూటర్లు

లిథియం, అయాన్ బ్యాటరీతో రియో ఎలక్ట్రికల్ స్కూటర్ నడుస్తుంది. అంపెర్ వెహికిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ దీన్ని తయారు చేసింది. నాలుగు గంటలు చార్జింగ్ చేస్తే 70 కిలో మీటర్లు ప్రయాణించవచ్చు. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే 1000 రియో స్కూటర్లు తిరుగుతున్నాయి. వి-48 ఎలక్ట్రికల్ స్కూటర్ నాలుగు గంటలు చార్జింగ్ చేస్తే 70 కిలో మీటర్లు ప్రయాణించవచ్చు. త్వరలో సిటీ రోడ్లపై తిరిగేందుకు కంపెనీ ప్రతనిధులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సౌర బల్బులు..

అత్యవసర పరిస్థితులలో సౌర విద్యుత్ బల్బులను ఉపయోగించుకోవచ్చు. సన్ ఫోర్స్ పవర్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ హోంలైటింగ్, పవర్ బ్యాంక్, ఆఫ్ గ్రిడ్, సోలార్ స్ట్రీట్ లైట్‌లను ప్రదర్శనకు ఉంచింది.

నాట్యానందం..

మాదాపూర్: శిల్పారామంలోని ఆంఫి థియేటర్ శనివారం నాట్య ప్రదర్శనలతో మురిసింది. రాధారాణి నేతృత్వంలో చిన్నారులు చేసిన భరతనాట్య ప్రదర్శన విశేషంగా అలరించింది. రాధారాణి పర్యవేక్షణలో అఖిల, వైష్ణవి, అనిల్, విభూతి, విభూషి, రితిక, జనయ తన్మయి, ప్రాఖల్య అద్భుత హావ భావాలతో ఆకట్టుకున్నారు.



దేశంలోనే తెలంగాణ నంబర్ వన్

రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావు



బెల్ ఎంఐజీ కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు

శేరిలింగంపల్లి : దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉందని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావు అన్నారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని బెల్ ఎంఐజీ కాలనీలో సుమారు రూ. 7 కోట్ల వ్యయంతో చేపట్టనున్న మంజీర పైపు లైన్, ఇతర అభివృద్ధి పనులకు ఎంపీలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి శనివారం రాత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ మిషన్ కాకతీయ, విద్యుత్, లా అండ్ ఆర్డర్, ఐటీ తదితర రంగాలు అభివృద్ధి అగ్ర భాగాన ఉన్నాయని వివరించారు. హైదరాబాద్ నగరంలో రూ.250 కోట్లతో చెరువులు, కుంటలను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులను అభివృద్ధి చేశామని, ఇక నగరంలోని చెరువులను ఇరిగేషన్, మున్సిపల్ శాఖలు సంయుక్తంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. చెరువుల చుట్టు వాకింగ్ ట్రాక్, పార్కుల అభివృద్ధి డ్రైనేజీ మళ్లించి అవసరమైత్ ఎస్‌టీపీ ప్లాంట్ల నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి చేసిన చెరువులను స్థానిక కాలనీ సంఘాలకు అప్పగించన్నునట్లు వివరించారు. అదే విధంగా మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో మన కూరగాయల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే 50 సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. రైతుల నుంచి నేరుగా కూరగాయలను కొనుగోలు చేసి వినియోగదారులకు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. శేరిలింగంపల్లి పరిధిలో ఐదు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే గాంధీ, జోనల్ కమిషనర్ హరిచందనను కోరారు. ఇటీవల కాలంలో వ్యాధుల బారిన పడిన పది మందిలో ఐదు మంది క్యాన్సర్ వ్యాధికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీనగర్ డివిజన్ అభివృద్ధికి వి. సింధుఆదర్శ్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. బెల్ ఎంఐజీ కాలనీలో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని, అదే విధంగా కాలనీలోని సాయిబాబా, ఇతర మందిరాలను కాపాడుతామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, అంజయ్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పనాగేష్ యాదవ్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు సపానదేవ్, ఆదర్శ్‌రెడ్డి, మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

మెగా, ఓమెగా విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ మాలతిరెడ్డి



కాగ్నిజెంట్ ప్రతినిధులతో మాలతిరెడ్డి

హబ్సిగూడ: విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో మెగా, ఓమెగా విద్యాసంస్థలు ముందంజలో ఉన్నాయని మెగా, ఓమెగా విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ కసిరెడ్డి మాలతిరెడ్డి అన్నారు. హబ్సిగూడ మెగా, ఓమెగా డిగ్రీ కళాశాల, ఘట్‌కేసర్‌లోని మహిళా డిగ్రీ కళాశాల, ఈసీఐఎల్, బోడుప్పల్‌లోని మెగా డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులకు శనివారం హబ్సిగూడలోని మెగా, ఓమెగా కళాశాలలో కాగ్నిజెంట్ కంపెనీ వారు ఏర్పాటుచేసిన జాబ్ మేళాను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కాగ్నిజెంట్ ప్రతినిధులు అఖిలేష్, ఎప్తాకరణ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, నైపుణ్యత ట్రెయినర్ విజయానంద్, వైస్ ప్రిన్సిపాల్ నవతారెడ్డితో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌గా లింగయ్య



చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీ షిరిడీ సాయి బాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్‌గా డాక్టర్ కె.లింగయ్య ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రస్తుత చైర్మన్‌గా ఉన్న బి.వెంకటయ్య, జాయింట్ సెక్రటరి-3 ఎం.సాయికుమార్ పదవీ కాలం సంవత్సరం పూర్తి కావడంతో నూతన చైర్మన్‌గా లింగయ్య, జాయింట్ సెక్రటరీగా ఆర్.శివశంకర్‌తో ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఎన్. శివారెడ్డి ప్రమాణ స్వీకారం చేయిస్తారని ప్రస్తుత చైర్మన్ వెంకటయ్య తెలిపారు.

రసాయన శాస్త్ర విద్యార్థులకు మంచి భవిష్యత్

డాక్టర్ శ్యామ్ సూర్యనారాయణ



మాట్లాడుతున్న డాక్టర్ శ్యామ్ సూర్యనారాయణ

తార్నాక: రసాయనశాస్త్రం చదివిన విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని, డ్రైవ్ హెచ్ఆర్ఎస్ సీఈవో శ్యామ్ సూర్యనారాయణ అన్నారు. రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ దక్కన్ చాప్టర్ ఆధ్వర్యంలో శనివారం తార్నాకలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) కెమ్‌కెరీస్ ఇండియా పేరుతో సైన్స్ విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. సదస్సులో ఆయన ముఖ్యవక్తగా మాట్లాడుతూ ప్రస్తుతం కెమిస్ట్రీకి మంచి భవిష్యత్తు ఉందని, కెమిస్ట్రీ అనుబంధం పరిశ్రమల్లో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. అయితే ఉన్నత చదువులుపూర్తిచేసిన విద్యార్థులు ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పొందలేకపోవడానికి ప్రధాన కారణం వారిలో నైపుణ్యం లేకపోవడమేనన్నారు. విద్యార్థులు చదువు పూర్తి చేశాక ఏయే కంపనీలకు తమ బయోడేటాను ఎలా తయారుచేస్తే అవకాశాలు వస్తాయనే విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ దక్కన్ చాప్టర్ కార్యదర్శి డాక్టర్ పీసపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులకు కెమికల్ రంగంలో ఉన్న ఉపాధి, ఉద్యోగావకాశాలు తెలియజేయడం, నైపుణ్యాలను పెంపొందించేందుకే ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ ప్రతినిధులు అభిరామ్, శాస్త్రవేత్తలు డాక్టర్ రాజేశ్వర్,డాక్టర్ ప్రభుశంకర్, డాక్టర్ ఆర్‌బీఎన్ ప్రసాద్,ఫర్జానా నాయుడు,డాక్టర్ కే శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి

ఎస్సీ కమిషన్ జాతీయ సభ్యుడు కె.రాములు



సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు కె.రాములు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు కె.రాములు అన్నారు.శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆలిండియా జనరల్ ఇన్సరెన్స్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ రీజన్ యూనిట్ ఆధ్వర్యంలో '' భారత దేశంలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి పట్ల ఎన్‌జివోలు, ఎస్సీ, ఎస్టీ సంఘాల పాత్ర'' అనే అంశంపై సదస్సు జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాములు మాట్లాడుతూ పదోన్నతులు, బదిలీలు, వేధింపుల విషయాలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నిజామాబాద్ జిల్లాలో బీజేపీ నాయకుడు భరత్ రెడ్డి దళితులను నీటి గుంతలో గుంజీలు తీయించినందుకు అతన్ని అరెస్టు చేయించామన్నారు. అంతేకాకుండా ఓరియంటల్ ఇన్సరెన్స్ కంపెనీని దర్శించినప్పుడు ఆ కంపెనీ డీజీఎం పంకజ్ ఖన్నా ప్రొటోకాల్ పాటించనందుకు అతనితో పాటు మరో ముగ్గురు ఆర్ఎంలపైనా కేసులు పెట్టామన్నారు. ఆలిండియా జనరల్ ఇన్సూరెన్స్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్, వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ యూనిట్ అధ్యక్షుడు సీహెచ్ కాంతరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అగ్రకులాల వారు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపైన వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆలిండియా జనరల్ ఇన్సరెన్స్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ దిలీప్ పవర్జీని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డాక్టర్ ఎస్. ముత్తు, ఎస్.నాగరాజు, జి.నాగయ్య, అశోకన్ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకోసం పాదయాత్ర



సమావేశంలో మాట్లాడుతున్న దాముక కమలాకర్

రాంగోపాల్‌పేట్: సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ త్వరలో రాష్ట్ర వ్యాప్త పాదయాత్ర చేపట్టనున్నట్లు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ టీచర్స్ అండ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దాముక కమలాకర్ అన్నారు. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. శనివారం ఆయన సికింద్రాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగుల ఉజ్వల భవిష్యత్, వారి కుటుంబ సంక్షేమం కోసం ప్రతి ఉద్యోగి కదలి రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఆదివారం జరగబోయే రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మాచన రఘునందన్, రాష్ట్ర సహ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

సహ చట్టం సహకారంతో అవినీతిని అంతమొందించాలి

కేంద్ర సమాచార కమిషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధర్



సమాచారహక్కుచట్టం క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

హిమాయత్‌నగర్: పన్నుల రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తున్న మొత్తం తిరిగి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేరాలంటే ఆయా పథకాల్లో జరుగుతున్న అవినీతిని సమాచారహక్కు చట్టంతో వెలికితీయాలని కేంద్ర సమాచార కమిషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధర్ పిలుపునిచ్చారు. శనివారం బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో 'సమాచార హక్కు వికాస సమితి' ఆధ్వర్యంలో సమాచార హక్కుచట్టం-2005, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రశ్నించే వ్యక్తులను తాను సమర్థిస్తానన్నారు. సెక్షన్-4120 కింద అధికారులు పూర్తి సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి వ్యక్తి అవినీతిపై పోరాడాలని పిలుపునిచ్చారు. చట్టంపై ప్రజలకు సరైన అవగాహన లేదని, ఆర్టీఏ యాక్టు రూపకర్త డాక్టర్ సుభాష్‌చంద్ర అగర్వాల్ మాట్లాడుతూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కాచం సత్యనారాయణగుప్తా, అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సింగం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఎం, గవర్నర్ దళిత వ్యతిరేకులు

కేంద్ర మాజీ మంత్రి సర్వే



మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ

చంచల్‌గూడ: వర్గీకరణకు సంబంధించి అఖిల పక్షాన్ని రమ్మని ప్రధాన మంత్రి అపాయింట్‌మెంట్ ఇచ్చినా సీఎం కేసీఆర్ రద్దు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ పేర్కొన్నారు. చంచల్‌గూడ జైలులో ఉన్న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిను శనివారం సర్వే, మాజీ ఎంపీ రాజయ్య కలిశారు. ఈ సందర్భంగా సర్వే మాట్లాడుతూ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని చెప్పిన వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా వెళ్లిపోయారన్నారు. కేసీఆర్ దళిత వ్యతిరేకి కాబట్టే మాదిగలను, మాలలను మంత్రి చేయలేదన్నారు. గవర్నర్ టీఆర్ఎస్ కార్యకర్తగా వ్యవహరిస్తున్నారని ఆయన వ్యవహారశైలి సరిగాలేదన్నారు. గవర్నర్ కూడా దళిత వ్యతిరేకి అని వ్యాఖ్యానించారు. జైలులో పెట్టడం వల్ల ఉద్యమాలు ఆగవని, వర్గీకరణ తమ జన్మ హక్కు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే మంద కృష్ణ దీక్షలు, ధర్నాలు చేస్తున్నారన్నారు.

‘భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు..’



కె. శ్రీనివాస చారి

తెలుగు పండిట్,
సూర్యాపేట.

6. శతక మధురిమ

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. (మార్కులు 5)

1. **భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు, రెండవ పుష్పంబు దయాగుణం, బతి విశిష్టం బేకనిష్టా సమోత్సవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తి యోగవిధానం బవి లేని పూజల మదింగైకోవు సర్వేశ్వరా**

ప్రతిపదార్థం
సర్వేశ్వరా = ఓ సర్వేశ్వరా
భవయ + అర్చన = నీ పూజ
సేయుచో = చేసేటప్పుడు
సత్యంబు = సత్యం, ఎన్నన్ = పరిగణించగా
ప్రథమ పుష్పంబు = మొదటి పుష్పం
దయాగుణంబు = దయాగుణం
రెండవ పుష్పంబు = రెండో పుష్పం
అతి విశిష్టంబు = మిక్కిలి గొప్పదైన
ఏక నిష్టా = ఏకాగ్రతతో
సమ+ఉత్సవ సంపత్తి = నిండిన ఆనందం
తృతీయ పుష్పము = మూడో పుష్పం
అది = ఆ పూజ
భాస్వత్ = బాగా ప్రకాశించే
భక్తి సంయుక్తి = భక్తితో కూడిన
యోగ విధానంబు = యోగ విధానం
అవి = ఆ సత్యం, దయ, ఏకాగ్రత
లేని పూజలన్ = లేని పూజలను
మదిన్ = నీ మనసులోకి
కైకోవు= గ్రహించవు కదా

2. **సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్ గురు పాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్ స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమన్ చిత్తంబునన్ సన్మనోహర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా! నీతి వాచస్పతి!**

ప్రతిపదార్థం
నీతి వాచస్పతి = నీతిలో బృహస్పతిలాంటి వాడవైనా
సురభిమల్లా = ఓ సురభిమల్లా!
ఔదలన్ = తలవంచి
గురుపాద = గురువు పాదాలకు
ఆనతి = మొక్కేవాడు, ఈగి = దాన గుణమునూ
చెవులందున్ = చెవులందు
విన్కి = శ్రద్ధగా వినేవాడు
వక్త్రంబునన్ = ముఖమునందు
స్థిర = స్థిరమైన, సత్య+ఉక్తి = సత్యమైన మాట
భుజంబులన్ = భుజములందు
విజయమున్ = విజయాన్ని
చిత్తంబునన్ = మనసులో
సత్ = చక్కనైన, మనోహర = ఇంపైనటువంటి
సౌజన్యం = మంచితనం
కల్గినన్ = కలిగి ఉన్న
బుధుండు = పండితుడు
సిరి = సంపద, లేక + ఐనన్ = లేకున్ననూ
విభూషితుండె = అలంకరించి
భాసిల్లున్ = ప్రకాశిస్తాడు

పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.

1. పొత్తంబై కడునేర్పుతో.........శ్రీలొంక రామేశ్వరా!
పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు సంవిత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వాయత్తంబైన కృపాణమై యరుల నాహారించు మిత్రుండు, ప్రోచ్ఛిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీలొంక రామేశ్వరా!

భావం: ఓ శ్రీలొంక రామేశ్వరా! మిత్రుడైనవాడు పుస్తకం మాదిరిగా మిక్కిలి నేర్పుతో మంచిని బోధిస్తాడు. కార్యసఫలతలో విలువైన ధనంలా ఉపకరిస్తాడు. శత్రునాశనంలో స్వాధీనమైన కత్తిలా సహాయపడతాడు. నిండు మనసై సుఖాన్ని ఇస్తాడు.

2. **ఊరూరం జనులెల్ల ..... రాజుల జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా!**
ఊరూరం జనులెల్ల భిక్షమిడరో యుండం గుహల్గల్గవో చీరానీకము వీధులందొరకదో, శీతామృత స్వచ్ఛవాః పూరం బేరుల బారదో తపసులం బ్రోవంగ నీ వోపవో బేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

భావం: ఓ శ్రీకాళహస్తీశ్వరా! తినడానికి అడిగితే ఎవరైనా భిక్షం పెడతారు. నివసించడానికి గుహలున్నాయి. వస్త్రాలు వీధుల్లో దొరుకుతాయి. తాగడానికి అమృతం వంటి స్వచ్ఛమైన నీరు నదుల్లో దొరుకుతుంది. తాపసులను కాపాడటానికి నీవున్నావు. అయినా ఈ ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయిస్తారో తెలియదు.

3. **ఘనుడవ్వాడగు ..... విశ్వనాథేశ్వరా!**
ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయ, క్షంబూని సర్వం సహా జన దైన్యస్థితి బోనడంచి సకలశాపేశలానంద జీవన సంరంభంబు పెంచి, దేశ జననీ ప్రాశస్త్యమున్ పంచునో అనిందపూర్వ యశస్వి యాతడగు నన్నా! విశ్వనాథేశ్వరా!

భావం: ఓ విశ్వనాథేశ్వరా! ఎవరైతే త్యాగంతో కూడిన క్షను చేసి, జనులందరి నస్థితిని రూపుమాపి, అందరికీ సుకుమారమైన, ఆనంద జీవిత సుఖాన్ని పంచి, మాతృదేశపు గొప్పదనాన్ని విశదపరుస్తారో వారే గొప్పవారవుతారు. అపూర్వమైన కీర్తిమంతులవుతారు.

సామర్థ్యం: వ్యక్తీకరణ - సృజనాత్మకత

కవి పరిచయాలు (మార్కులు 3)

1. **ధూర్జటి**
రాసిన శతకం పేరు: శ్రీకాళహస్తీశ్వర శతకం.
శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవుల్లో ధూర్జటి ఒకరు. ఈయన 16వ శతాబ్దానికి చెందినవారు. ధూర్జటి రాసిన ప్రబంధం పేరు ‘శ్రీకాళహస్తి మహాత్మ్యం’. రాయల ఆస్థానంలో ఉండి కూడా ‘రాజుల్ మత్తుల్ వారి సేవ నరకప్రాయం’ అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ధీశాలి.

2. **ఎలకూచి బాలసరస్వతి**
అనువాద శతకం పేరు: సుభాషిత త్రిశతి
జీవిత కాలం: 17వ శతాబ్దం
(**మూలం:** భర్తృహరి – సంస్కృతం)
ఎలకూచి బాలసరస్వతి జలప్రోలు సంస్థానానికి చెందిన సురభి మాధవరాయల ఆస్థాన కవి. ఈయన తెలుగులో తొలిసారిగా త్ర్యర్థి కావ్యమైన ‘రాఘవ యాదవ పాండవీయం’ను రాశారు. భర్తృహరి సంస్కృతంలో రాసిన ‘సుభాషిత త్రిశతి’ని తెలుగులోకి అనువదించారు.

3. **కంచర్ల గోపన్న:**
రాసిన శతకం: దాశరథి శతకం
జీవిత కాలం: 17వ శతాబ్దం
కంచర్ల గోపన్న ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందినవారు. ఈయన ‘భక్త రామదాసు’గా కీర్తిపొందారు. శ్రీరాముడి భక్తుడు. శ్రీరాముడిపై ఎన్నో కీర్తనలు రాశారు. దాశరథి శతకాన్ని రాశారు. భద్రాచలంలో శ్రీరామాలయాన్ని నిర్మించారు. తన కవిత్వంలో ఉపయోగించిన శబ్ద అలంకారాలు ఈయనకు ప్రత్యేక వన్నె తెచ్చాయి.

4. **కాకుత్థ్సం శేషప్ప కవి**
రాసిన శతకం: నరసింహ శతకం
జీవితకాలం: 18వ శతాబ్దం
కాకుత్థ్సం శేషప్ప కవి జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాంతానికి చెందినవారు. ఈయన నరసింహ, నరహరి, నృకేసరి శతకాలను రాశారు. ‘ధర్మపురి



రామాయణం’ అనే యక్షగానాన్ని రాశారు. ఈయన రచనల్లో భక్తి తత్పరత, తాత్త్విక చింతన, సామాజిక స్పృహ కనిపిస్తుంది. ఈయన రాసిన నరసింహ శతక పద్యాలు తెలంగాణ ప్రాంతపు జానపదులు అలవోకగా పాడుకుంటారు.

5. **గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ**
రాసిన శతకం: విశ్వేనాథేశ్వర శతకం
గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ మెదక్ జిల్లాకు చెందినవారు. ఈయన ‘కవితా కళ్యాణి, అవధాన సరస్వతి, వాగీశ్వర స్తుతి, ఆద్యమాతృక, పద్యోధ్యానం’ అనే గ్రంథాలు రాశాడు. దాదాపు మూడు వందలకు పైగా అష్టావధానాలు చేశారు. ‘అవధాని శశాంక, ఆశుకవితా కేసరి’ అనే బిరుదులను పొందారు. హిందోళ రాగంలో ఈయన పద్యపఠన విన్యాసం ప్రత్యేకమైంది.

6. **నంబి శ్రీధరరావు:**
రాసిన శతకం: శ్రీలొంక రామేశ్వర శతకం
నంబి శ్రీధర్‌రావు నిజామాబాద్ జిల్లాకు చెందినవారు. ఈయన ‘శ్రీమన్నింబాచల మహాత్మ్యం, శ్రీమన్నింబగిరి నరసింహ శతకం’ అనే గ్రంథాలు రాశారు. కవిరాజు ఈయన బిరుదు.

లఘు సమాధాన ప్రశ్నలు (మార్కులు 3)

1. శతక ప్రక్రియ గురించి వివరించండి?
2. భక్తియోగ విధానం ఎలా ఉంటే భగవంతుడు అంగీకరిస్తాడు?
3. ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయించకూడదు?
4. సంపదలు లేకున్నా ప్రకాశించాలంటే మనం ఏం చేయాలి?
5. కంచర్ల గోపన్న దృష్టిలో శ్రీరాముడి గొప్పతనాలు ఏమిటి?
6. అపూర్వ కీర్తిమంతుడిగా పేరు రావాలంటే ఏయే పనులు చేయాలి?
7. ఉత్తమ మిత్రుడి ధర్మాలు ఏవి?
8. ఎలాంటి ప్రవర్తన ఉన్న వారిని నరరూప రాక్షసులు అంటారు.

వ్యాసరూప ప్రశ్నలు (మార్కులు 6)

1. శతక పద్యాల్లోని నీతి మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషించి రాయండి?
2. ‘శతక మధురిమ’ పాఠం ద్వారా మనం అలవర్చుకోవాల్సిన, అలవర్చుకోకూడని మంచి గుణాలు ఏవి?

సృజనాత్మక ప్రశ్నలు (మార్కులు 5)

1. శతక మధురిమ పాఠంలోని ఏదైనా పద్యం ద్వారా నీతికథ రాయండి?
2. నీ దృష్టిలో అపూర్వ కీర్తిమంతుడెవరో, అతడి గురించి అభినందన పత్రం రాయండి?
3. నీకు నచ్చిన మిత్రుడిని ప్రశంసిస్తూ కవిత/ పద్యం రాయండి.
4. నేడు సమాజంలో చాలా మంది నరరూప రాక్షసులు ఎందుకు అవుతున్నారో వివరిస్తూ ఒక వ్యాసం రాయండి.

సామర్థ్యం భాషాంశాలు (పదజాలం) (మార్కులు 10)

కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1. **భాసిల్లు:** ప్రపంచ తెలుగు మహాసభలతో తెలుగుభాష ఎంతగానో భాసిల్లింది.
2. **ఉద్బోధించు:** మా నాన్నగారు మాకు ఎల్లప్పుడూ మంచి మాటలు ఉద్బోధిస్తారు.
3. **దైన్యస్థితి:** బ్రిటిష్ పాలనతో భారతీయులు ఎంతో దైన్యస్థితిని అనుభవించారు.
4. **నరరూప రాక్షసుడు:** ప్రజల కష్టాలను పట్టించుకోని పాలకుడు ఒక నరరూప రాక్షసుడు.

పర్యాయ పదాలు

1. **ఏనుగు:** గజము, కరి, వాగము
2. **స్నేహితులు:** మిత్రులు, నిచ్చెలులు, సఖులు
3. **కత్తి:** కృపాణం, అసి
4. **బంగారం:** కనకం, స్వర్ణం, పసిడి

ప్రకృతి- వికృతి

1. దిశ – దెస
2. సముద్రం– సంద్రం
3. రాజు – రాయడు
4. పుస్తకం – పొత్తము
5. పృథివి – పుడమి
6. భిక్షము – బిచ్చం
7. ఆకాశం – ఆకసం
8. కార్యము –కర్జము
9. శ్రీ – సిరి

భాషాంశాలు (వ్యాకరణాంశాలు) (మార్కులు 10)

కింది వాక్యాలు చదివి, విడదీసి సంధుల పేర్లు రాయండి.

1. బుద్ధిమంతురాలు = బుద్ధిమంత + ఆలు (రుగాగమ సంధి)
2. అచ్చోట = ఆ + చోట (త్రికసంధి)
3. దివ్యౌషధం = దివ్య + ఔషధం (వృద్ధి సంధి)
4. సాహసవంతురాలు = సాహసవంత+ ఆలు (రుగాగమ సంధి)
5. సమైక్యత = సమ + ఐక్యత (వృద్ధి సంధి)
6. ఎక్కాలం = ఏ + కాలం (త్రిక సంధి)
7. సర్వేశ్వర = సర్వ+ ఈశ్వర (గుణ సంధి)
8. కాళహస్తీశ్వరా = కాళహస్తి+ ఈశ్వర (సవర్ణదీర్ఘ సంధి)

కింది పద్యపాదానికి గణ విభజన చేసి, గురు లఘువులు గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పండి.

1. భండన | భీముఁడా | ర్తజన | బాంధవుఁ
∪ I I | ∪ I ∪ | I I I | ∪ I I
డుజ్వల | బాణతూ | ణకో
∪ I I | ∪ I ∪ | I ∪
పై పద్యంలో భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలున్నాయి. కాబట్టి ఉత్పలమాల పద్యం.

2. ఊరూరం | జనులె | ల్ల భిక్ష | మిడరో
∪ ∪ ∪ | I I ∪ | I ∪ I | I I ∪
యుండంగ | హల్గల్గ | వో
∪ ∪ I | ∪ ∪ I | ∪
పై పద్యంలో మ, స, జ, స, త, త, గ అనే గణాలున్నాయి. కాబట్టి శార్దూల పద్యం.

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director, DBS, Hyderabad

Model Questions

BANK
POs, Clerks
Banking Special Awareness

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
a) 1999 b) 1995
c) 1991 d) 1987
e) 1982
2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
a) New Delhi, India
b) Beijing, China
c) Manila, Philippines
d) Tokyo, Japan
e) None of the above
3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
a) New Delhi
b) Chennai c) Hyderabad
d) Mumbai
e) Bengaluru
4. The Managing Director (MD) of HDFC Bank is:
a) Rajnish Kumar
b) Uday Kotak
c) Shikha Sharma
d) Chanda Kochha
e) Aditya Puri
5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
a) Central Govt.
b) Company law Board
c) High Court
d) Supreme Court
e) No appeal can be made
6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
a) NABARD
b) SEBI c) RBI
d) Finance Ministry
e) Government of India
7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
a) Securitization
b) Factoring c) Forfaiting
d) Bancassurance
e) None of the above
8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
a) Limited Liability Partnership
b) Private Ltd Co.
c) Proprietorship firm
d) JHF cannot join as a partner in a firm
e) Public Limited Company
9. National savings certificate matures at the end of:
a) 3 years b) 4 years
c) 5 years d) 6 years
e) 7 years
10. What is the expanded form of the term ALM used in banking sector?
a) Asset Liability Maintenance
b) Asset Liability Management
c) Asset Liability Manipulation
d) Asset Liability Maximization
e) Asset Liability Matching
11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
a) Mother b) Legal guardian
c) Father d) Eldest brother
e) None of the above
12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
a) CIBIL b) CRISIL
c) ICRA d) ONICRA
e) None of the above
13. Bank's Lien is:
a) General lien b) Particular lien
c) Contingent lien
d) Special lien e) c & d
14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
a) General Insurance Business (Nationalizations) Act, 1972
b) Insurance Act, 1938
c) Insurance Amendment Act, 2002
d) IRDA Act, 1999
e) None of the above
15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
a) ICICI Bank
b) Vijaya bank
c) Central bank
d) Canara bank
e) Dena Bank
16. What does the letter 'S' denotes in the term IFSC?
a) Subscriber b) State
c) System d) Source
e) Systematic
17. Within how many days the CPIO has to provide information under RTI Act?
a) 15 days b) 20 days
c) 30 days d) 45 days
e) 60 days
18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
a) 1956 b) 1968
c) 1949 d) 1962
e) 1971
19. What is the full form of 'MAT'?
a) Maximum Alternate Tax
b) Minimum Alternate Tax
c) Maximum Alternate Time
d) Minimum Alternate Time
e) Minimum Applicable Tax
20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above
21. Who among the following regulates the Indian Corporate Debt Market?
a) RBI b) NABARD
c) SIDBI d) SEBI
e) PFRDA
22. "Basel Committee on Banking Supervision"s is also known as:
a) Bank for International Settlements Committee
b) Banking Regulation Committee
c) Financial Stability Board
d) Global Financial System
e) None of the above
23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above
24. Which one of the following set up core banking infrastructure for rural banks?
a) IBA b) NABARD
c) RBI d) SIDBI
e) RIDF
25. What is 'fiat money'?
a) The currency backed by Government Guarantee
b) The currency backed by tangible assets
c) The currency backed by gold reserves
d) The currency backed by budgetary support
e) None of the above
26. Where is the head office of SMERA?
a) Chennai b) Gurugram
c) New Delhi d) Mumbai
e) Bengaluru
27. The Frequent changes made by Banks to their product profile is called?
a) Product Control
b) Product Enhancement
c) Product Enrichment
d) Product Marketing
e) None of the above
28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
a) It can now be issued as a standalone facility
b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
c) CPs can be underwritten by a bank
d) It can be issued for a minimum period of 7 days
e) Loan can be sanctioned against Commercial Paper
29. _____ account is opened by the investor while registering with an investment broker.
a) Fixed Deposit Account
b) Savings Bank Account
c) Recurring Account
d) Demat Account
e) None of the given options is true
30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
a) Bear Market
b) Bull Market c) Pig Market
d) High Market
e) None of the above
31. Currency swap is an instrument to manage:
a) Interest Rate Risk
b) Currency Risk
c) Cash flows in different currencies
d) All of the Above
e) None of the given options is true
32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
a) 5 digits b) 10 digits
c) 11 digits d) 7 digits
e) 9 digits
33. Reporting of dubious transactions has to be made to which agency?
a) FIU b) DRI c) SEBI
d) NIA e) RBI
34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
a) 5 years b) 10 years
c) 15 years d) 20 years
e) 25 years
35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
a) Canara bank
b) Punjab National Bank
c) ICICI Bank-Robotic locker facility
d) Dena Bank e) HSBC
36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
a) 1 month b) 3 months
c) 6 months d) 9 months
e) 1 year
37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
a) Vidya Lakshmi
b) Vidya Saraswathi
c) Graduate Loan
d) Trun Vidya e) Prouda Vidya
38. NSDL is the first and largest depository in India, established in:
a) August 2003 b) August 1991
c) August 1989 d) August 1999
e) August 1996
39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
a) Bind the financer to obey the guidelines of the regulator
b) Keep the financer with adequate capital
c) Make necessary provisions as applicable
d) Only a & b
e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

విద్యార్థినిపై చేయిచేసుకున్న డ్యాన్స్ టీచర్

చైతన్యపురి: విద్యార్థులను కొట్టిన డ్యాన్స్ టీచర్‌పై సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన మేరకు.. కొత్తపేట శ్రీకృష్ణవేణి నగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో డ్యాన్స్ టీచర్ ప్రభాకర్ అనుచరుడు అజయ్ గత గురువారం పిల్లలకు నృత్యం నేర్పిస్తున్నాడు. ఆసమయంలో కొంతమంది పిల్లలు డ్యాన్స్ మధ్యలోఆపి క్లాస్‌కు వెళ్లారు. దీంతో కొంతమందిని చేత్తో కొట్టాడు. అంబేద్కర్‌నగర్‌కు చెందిన అక్షయ(నాలుగో తరగతి)చెవిపై బలంగా తగిలింది.దీంతో బాలిక తల్లి దండ్రులు ప్రిన్సిపాల్‌ను నిలదీశారు.అనంతరం బాలిక మేనమామ రాజేష్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ విషయంపై బాలల హక్కుల సంఘం గౌరవ అధ్యక్షుడు అచ్యుతరావు మాట్లాడుతూ..విద్యార్థును దండించిన డ్యాన్స్ టీచర్‌తో పాటు ప్రిన్సిపల్ శోభాపట్వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాలల హక్కుల సంఘం ఆధ్వర్యంలో సరూర్‌నగర్ పోలీసులకు పిర్యాదు చేశామన్నారు. శ్రీచైతన్య, నారాయణ వంటి కార్పొరేట్ స్కూల్లు పిల్లలకు శాపంగా మారాయన్నారు. వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

చైన్ స్నాచర్ బరితెగించాడు

జీడిమెట్ల: ఓ చైన్‌స్నాచర్ ఏకంగా ఇంటి మొదటి అంతస్తు బాల్కనీలో నిలుచున్న గృహిణి మెడలోంచి రెండు తులాల పుస్తెల తాడు తెంపుకుని పరారైన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన మేరకు.. చింతల్ సాయి కాలనీకి చెందిన వీరారెడ్డి భార్య పద్మ శనివారం ఉదయం 5 గంటలకు మనుమరాలు హర్షిణిని ట్యూషన్ సెంటర్‌లో దింపి ఇంటికి వచ్చి మొదటి అంతస్తు బాల్కనీలో నిలుచుంది.

వెనుక నుంచి హఠాత్తుగా వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడ గట్టిగా పట్టుకుని మెడలోని రెండు తులాల పుస్తెలతాడును తెంచుకుని పరారయ్యాడు. తోపులాటలో కింద పడిన పద్మ లేచి చూసేసరికే పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నటుడు విజయ్ ఆత్మహత్య కేసు.. లాయర్ శ్రీనుకు ముందస్తు బెయిల్

బంజారాహిల్స్ : గత నెల 11న యూసుఫ్‌గూడలోని తనప్లాట్‌లో ఆత్మహత్య చేసుకున్న కమెడియన్ విజయ్‌సాయి ఆత్మహత్య కేసులో రెండో నిందితుడిగా ఉన్న లాయర్ శ్రీనివాస్‌కు కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో విజయ్‌సాయి భార్య వనితా రెడ్డి ఇంకా బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోలేదు. ఆమెకు మరో నోటీసు ఇచ్చేందుకు జూబ్లీహిల్స్ పోలీసులు సిద్ధమవుతున్నారు.

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

15.28 లక్షల నగదు స్వాధీనం



క్రికెట్ బెట్టింగ్ కేసు వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ విశ్వప్రసాద్




నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న నగదు, లాప్‌టాప్‌లు

గచ్చిబౌలి : ఐదుగురు సభ్యులు గల క్రికెట్ బెట్టింగ్ ముఠాను అరెస్ట్ చేసినట్లు మాదాపూర్ డీసీపీ విశ్వప్రసాద్ తెలిపారు. శనివారం గచ్చిబౌలిలోని మాదాపూర్ డీసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. మాదాపూర్, శంషాబాద్ ఎస్ఓటీ పోలీసులు, బాచుపల్లి పోలీసులు కలిసి శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో ప్రగతినగర్‌లోని లక్ష్మి నిలయం పెంట్‌హౌస్ పై దాడి నిర్వహించారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. రెంటచింతల గుంటూరుకు చెందిన గొంటు రవికిరణ్ రెడ్డి (33), అడ్డగుట్టకు చెందిన కాసాని కోటి రెడ్డి (30), కైకారం గ్రామం, ఉంగటూరు మండలం పశ్చిమ గోదావరికి చెందిన గున్ను అప్పన్న (42), రెంటచింతలకు చెందిన ఎం. అజయ్‌రెడ్డి (23)లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు. మెయిన్ బుకీగా వ్యవహరిస్తున్న పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన వెంకిబాబు పరారీలో ఉన్నారని తెలిపారు. నిందితుల నుంచి మూడు లాప్ టాప్‌లు, ఒక నోట్ ప్యాడ్, ఒక కమ్యూనికేటర్, 26 నోకియా పోన్లు, 17 మొబైల్ పోన్లు, సామ్‌సాంగ్ ఎల్ఈడీ టీవీ , ఇన్నోవా కారు, రెండు స్కోరింగ్ బుక్స్, నాలుగు చెక్ బుక్‌లు , నాలుగు డెబిట్ కార్డులు, రెండు ఆధార్ కార్డులు, 15,28,460 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇండియన్ ఐపీఎల్ మ్యాచ్‌ల మాదిరిగా ఆస్ట్రేలియాలో ప్రతి సంవత్సరం జనవరి, ఫిబ్రవరిలో ప్రీమియర్ మ్యాచ్‌లు నిర్వహిస్తారని డీసీపీ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 1.40 గంటల నుంచి బ్రిస్ బ్రెయిన్ హీట్స్, పెర్త్ స్కాచర్స్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరుగుతోందని తెలిపారు. ఈ క్రమంలోనే మ్యాచ్ ఫలితం ఏ విధంగా కొనసాగుతోందని ఆన్‌లైన్‌లో బెట్టింగ్ కాసిన వారికి తెలియజేస్తారని చెప్పారు. త్వరితగతిన డబ్బులు సంపాదించాలనే ఆశతో రవికిరణ్‌రెడ్డి మెయిన్ బుకీ వెంకిబాబుతో బెట్టింగ్ నిర్వహించేందుకు వ్యూహం పన్నాడని తెలిపారు. కాసాని కోటిరెడ్డి ఆధ్వర్యంలోనే బెట్టింగ్ జరుగుతుందని అన్నారు. మెయిన్ బుకీ వెంకిబాబు పట్టుబడితే క్రికెట్ బెట్టింగ్ ఎక్కడెక్కడ నిర్వహిస్తున్నారో తెలిసే వీలుంటుందని చెప్పారు. రవికిరణ్‌రెడ్డి అప్పటికే రెండు, మూడు మ్యాచ్‌లలో వచ్చిన నగదును వెంకిబాబుకు చేరవేశాడని వివరించారు. క్రికెట్ బెట్టింగ్‌తో పాటు జూదం ఆడేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని మాదాపూర్ డీసీపీ హెచ్చరించారు.

శుభ కార్యానికెళ్లొచ్చేలోగా ఇల్లు గుల్ల

పహాడీషరీఫ్: శుభకార్యానికి వెళ్లొచ్చే సరికి ఇంట్లో చోరీ జరిగింది. ఈ సంఘటన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన మేరకు.. కొత్తపేట గ్రామానికి చెందిన మాజీద్(30) శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి తన కుటుంబ సభ్యులతో కలిసి బండ్లగూడలోని బంధువుల శుభకార్యానికి వెళ్లాడు. తిరిగి రాత్రి 11. 15 గంటల సమయంలో వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా అల్మారా తెరిచి ఉండడంతో వస్తువులన్నీ చిందర వందరగా పడి ఉన్నాయి. అల్మారాలో దాచిన 15 తులాల బంగారు ఆభరణాలతో పాటు ఒక రాడో గడియారం, రెండు సెల్‌ఫోన్లు చోరీకి గురైనట్లు గుర్తించాడు. బయటి తాళం వేసింది వేసినట్లే ఉండి దొంగతనం జరగడాన్ని బట్టి చోరీ జరిగిన ఇంటి పక్కనే నిర్మాణంలో ఉన్న ఇంటి నుంచి ఈ ఇంట్లోకి దొంగలు ప్రవేశించినట్లు భావిస్తున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. ఘటనా స్థలాన్ని క్రైమ్ డీసీపీతో పాటు వనస్థలిపురం ఏసీపీ రవీందర్ రెడ్డి, బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ మోహన్ రెడ్డి, ఎస్ఐ సుధాకర్‌లు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.



ఇంట్లో చిందరవందరగా పడి ఉన్న వస్తువులు

ఫేస్‌బుక్ పరిచయం.. వాట్సప్ వేధింపులు

నిందితుడిని అరెస్టు చేసిన షీ టీమ్ సభ్యులు



ముస్తాఫా ఖాన్

సాక్షి, సిటీబ్యూరో: సోషల్ మీడియా ద్వారా యువతిని వేధిస్తున్న ఓ యువకుడిని నగర షీ టీమ్ సభ్యులు శనివారం అరెస్టు చేశారు. నగర క్రైమ్ అండ్ సిట్ అడిషనల్ పోలీసు కమిషనర్ స్వాతిలక్రా కథనం మేరకు.. నిందితుడు ముస్తాఫా ఖాన్ ఫేస్‌బుక్ ద్వారా పంపిన ఫ్రెండ్ రిక్వెస్ట్‌ను బాధితురాలు యాక్సెప్ట్ చేసింది. ఆ తర్వాత వీరిద్దరూ గోల్కొండ కోటలో కలిశారు. తన స్నేహితురాళ్లతో కలిసి ముస్తాఫాఖాన్‌ను కలిసిన బాధితురాలు గోల్కొండ కోటలో సెల్‌ఫోన్‌లో కెమెరా సహాయంతో ఫొటోలు తీసుకున్నారు. ఆ తర్వాత కొన్ని రోజులకు పెళ్లి చేసుకుందామని బాధితురాలిని కోరాడు. అయితే అప్పటికే ఆమెకు మరొకరితో ఎంగేజ్‌మెంట్ అవడంతో అందుకు తిరస్కరించింది. ఇది మనస్సులో పెట్టుకున్న ముస్తాఫాఖాన్ గతంలో గోల్కొండ కోటలో దిగిన ఫొటోలను బాధితురాలికి కాబోయే భర్త వాట్సాప్ నంబర్‌కు పంపి ఆమెతో ప్రేమలో ఉన్నానని, పెళ్లి చేసుకోవద్దని హెచ్చరించాడు. ఆ తర్వాత తనను పెళ్లి చేసుకోకపోతే చంపుతానంటూ బాధితురాలిని కూడా బెదిరించాడు. దీంతో ఆమె షీ బృందాన్ని సంప్రదించింది. ఆ వెంటనే రంగంలోకి దిగిన షీ సభ్యులు ఆ నేరానికి సంబంధించిన పూర్తి డేటాను సేకరించి లంగర్‌హౌస్ ఠాణా పరిధిలో ముస్తాఫాఖాన్‌ను అరెస్టు చేసి స్థానిక పోలీసులకు అప్పగించారు. అలాగే షీటీమ్స్ ఏసీపీ డి.కవిత ఆదేశాల మేరకు సంజీవయ్య పార్కుకు వెళ్లిన షీ టీమ్ సభ్యులు ఈవ్‌టీజింగ్ చేస్తున్న నలుగురిని పట్టుకొని షీ టీమ్ కార్యాలయానికి తరలించారు.

చెరువులో పడి మహిళ మృతి

శామీర్‌పేట్: మతిస్థిమితం లేని మహిళ నీటి గుంతలో పడి మృతి చెందింది. ఈ సంఘటన శనివారం శామీర్‌పేట ఠాణా పరిధిలో జరిగింది. శామీర్‌పేట ఎస్ఐ గజేందర్ తెలిపిన మేరకు.. శామీర్‌పేట గ్రామానికి చెందిన ఎన్.లక్ష్మి(45) కొంతకాలంగా మతి స్థిమితం లేక బాధపడుతోంది.లక్ష్మి భర్త కూడా ఇటీవలే మరణించడంతో తన ఇద్దరు పిల్లలను బంధువులు తుర్కపల్లిలోని అనాధ ఆశ్రమంలో చేర్పించారు.శామీర్‌పేట గ్రామ ంలో ఉంటూ మద్యం మత్తులో ఉన్న లక్ష్మి శనివారం కాలకృత్యాలు తీర్చుకోవడానికి శామీర్‌పేటలోని చెరువు సమీపంలోకి వెళ్ళి ప్రమాదవశాత్తు చెరువులోని కుంటలో పడి మృతి చెందింది. సమాచారం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గజేందర్ తెలిపారు.

మూడో అంతస్తునుంచి పడి మహిళ మృతి



ప్రమాదంలో మృతి చెందిన నీలవేణి..

జీడిమెట్ల: ప్రమాదవశాత్తు ఓ మహిళ మూడో అంతస్తు నుంచి కింద పడి మృతి చెందాడు. ఈ జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన మేరకు.. శ్రీకాకుళం జిల్లా టెక్కలి కి చెందిన కృష్ణ, నీలవేణి(30) భార్యాభర్తలు. వీరు బతుకుదెరువు కోసం 2007లో నగరానికి వలస వచ్చి షాపూర్‌నగర్ న్యూ ఎల్బీనగర్‌లో ఉంటూ జీడిమెట్ల లోని ఓ పరిశ్రమలో పనిచేస్తున్నారు. న్యూఎల్బీనగర్‌లోని లక్ష్మారెడ్డి ఇంటి మూడో అంతస్తులో అద్దెకు ఉంటున్నారు. శుక్రవారం రాత్రి 11 గంటలకు కృష్ణ మాత్రలు తేవడానికి కిందికి వెళ్లి వచ్చేసరికి ఇంట్లో భార్య కనిపించలేదు. కుమారుడిని అడగగా తెలియదని చెప్పాడు. మూడవ అంతస్తు నుంచి కింద కు చూడగా రోడ్డుపై పడి ఉన్న నీలవేణి కనిపించింది. రక్తపు మడుగులో ఆమె మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఊరేగింపులో అపశృతి- తల్వార్ తగిలి బాలుడు మృతి



ఊరేగింపులో తల్వార్ తగిలి మృతి చెందిన బాలుడు సయ్యద్ హమీద్

గచ్చిబౌలి: ఊరేగింపులో అపశృతి చోటుచేసుకుంది. తల్వార్ మెడకు తగలడంతో ఓ బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ రాంబాబు తెలిపిన మేరకు.. శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో హుస్సేనీ షావలి దర్గాకు చెందిన మహ్మద్ గౌస్ ఎంగేజ్‌మెంట్ బరాత్ నిర్వహించారు. స్థానికంగా ఉండే పెళ్లి కూతురు ఇంటికి నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా వెళుతున్నారు. మహ్మద్ జునైద్(19) అలియాస్ చోటు జాన్ తల్వార్ తిప్పుతుండగా పక్కనే ఉన్న సయ్యద్ హమీద్(15) మెడకు తగిలి తీవ్ర గాయమైంది. వెంటనే టోలీచౌకీలోని 3ఎం హస్పిటల్‌కు తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం నానల్‌నగర్‌లో ప్రీమియర్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే సయ్యద్ హమీద్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. హుస్సేనీ షావలిలోని కాకాతీయ స్కేల్‌లో 9వ తరగతి చదివే సయ్యద్ హమీద్ పెళ్లి కొడుకు బంధువేనని పోలీసులు తెలిపారు. నిందితుడు మహ్మద్ జునైద్‌ను అదుపులోకి తీసుకున్నారు. తల్లి కైరన్ బేగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అట్టహాసంగా 'ఫిస్ట్‌బాల్' టోర్నమెంట్ ఆరంభం

➡ 'సాక్షి' ఎరీనా వన్ యూత్ ఫెస్ట్
➡ తెలంగాణ వ్యాప్తంగా హాజరైన క్రీడాకారులు

నేరేడ్‌మెట్: వర్ధమాన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 'సాక్షి' ఆధ్వర్యంలో ఎరీనా వన్ యూత్ ఫెస్ట్‌లో భాగంగా రెండు రోజులపాటు కొనసాగున్న ఫిస్ట్‌బాల్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది. శనివారం అల్వాల్‌లోని పల్లవి మోడల్ స్కూల్‌లో ఈ పోటీలు ప్రారంభయ్యాయి. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి జూనియర్, డిగ్రీ కళాశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాకారుల రాకతో సందడి నెలకొంది. జూనియర్, సీనియర్ విభాగాల్లో జరిగిన ఈ పోటీలు ఆద్యంతం ఆసక్తిగా కొనసాగాయి. ఆయా జిల్లాల క్రీడాకారులు ఉల్లాసంగా, ఉత్సాహంగా పోటీల్లో తలబడ్డారు. పల్లవి మోడల్ స్కూల్ అడ్మిస్టేషన్ అధికారి విఘ్నేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఖాజీనజిమొద్దీన్, వెంకట్,కోశాధికారి పీవీఎల్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అతిథు లు మాట్లాడుతూ యూరప్ (జర్మని)కు చెం దిన ఫిస్ట్‌బాల్ క్రీడను, క్రీడాకారులను ప్రో త్సహించేందుకు టోర్నమెంట్ నిర్వహించడ ం, కొత్త క్రీడను ప్రాచుర్యంలోకి తీసుకురావాలనే సాక్షి చేస్తున్న కృషి అభినందనీయమన్నా రు. బాలుర జూనియర్, సీనియర్ విభాగంలో


పోటీలకు హాజరైన క్రీడాకారులు



పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి.

విజేతలు వీరే

సీనియర్ బాలికల విభాగంలో విల్లామేరీ ప్రథమ, ద్వితీయ స్థానంలో టిక్సా ఇనిస్టిట్యూట్ నిలిచింది. ఇక జూనియర్ బాలికల విభాగంలో మొదటి స్థానంలో టిక్సా ఇనిస్టిట్యూట్, ద్వితీయ స్థానాన్ని విల్లామేరీ కళాశాల దక్కించుకుంది.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

చాంద్రాయణగుట్ట: సాక్షి ఎరీనా వన్ క్రికెట్ పోటీలుఉత్సాహంగా జరుగుతున్నాయి. పోటీల్లో విద్యార్థులు హోరా.. హోరీగా తలపడుతున్నారు. చాంద్రాయణగుట్టలోని అరోరా ఇంజనీరింగ్, టెక్నాలాజికల్ అండ్ రీసెర్చ్ అకాడమీలో జూనియర్ విభాగంలో మొదటి రౌండ్‌లో మహవీర్, లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజీలు బరిలోకి దిగగా...లిటిల్ ఫ్లవర్ కాలేజీ 39 పరుగుల తేడాతో విజయం సాధించింది. 56 పరుగులు సాధించిన వేణు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. రెండో రౌండ్‌లో వెస్లీ, అరోరా కాలేజీలు తలపడగా 77 పరుగుల తేడాతో వెస్లీ కాలేజీ విజయం సాధించింది. 76 పరుగులు సాధించిన అద్నాన్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. మదీనాగూడ శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ, ఒమేగా జూనియర్ కాలేజీలు తలపడి మూడో రౌండ్‌లో 43 పరుగుల తేడాతో శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ విజయం సాధించింది. 30 పరుగులు చేయడంతో పాటు మూడు వికెట్లు తీసిన ప్రశాంత్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. విజ్ఞాన్ వరల్డ్ వన్ జూనియర్ కాలేజీ, హైదర్‌నగర్ శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలు తలపడిన మ్యాచ్‌లో విజ్ఞాన్ కాలేజీ 51 పరుగుల తేడాతో విజయం సాధించింది. 74 పరుగులు చేసిన రాంబాబు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు.



క్రికెట్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

సింక్రోని ఫైనాన్షియల్‌కు సత్కారం


జ్ఞాపిక అందజేస్తున్న మంత్రి కేటీఆర్

మాదాపూర్: ' ప్రయాస్' సృజనాత్మక కార్యక్రమంతో సింక్రోని ఫైనాన్షియల్ వాలంటీర్లు చురుకుగా నిర్వహిస్తునందుకుగాను జీహెచ్ఎంసీ సత్కరించింది. మియాపూర్‌లో నిర్వహించిన హమారా షెహర్‌లో భాగంగా శనివారం రాష్ట్ర ఐటీ మంత్రి కల్వకుంట్ల తారాక రామారావు జ్ఞాపికను అందజేశారు. ప్రయాస్ అనేది నగరాన్ని శుభ్రంగా తీర్చిద్దేందుకు నగర చుట్టుప్రక్కల ప్రాంతాలను మెరుగుపరిచేందుకు డిజైన్ చేసిన కార్యక్రమమని తెలిపారు. సింక్రోని ఫైనాన్షియల్ వాలంటీర్లతో ఈ తరహా ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచనున్నట్లు తెలిపారు. వివిధ ప్రదేశాలలో రంగులు వేసి అందంగా మలుస్తున్నట్లు తెలిపారు. పైలెట్ ప్రాజె క్టుగా గత నెల రోజులుగా నిర్వహిస్తున్న సందర్భంగా సింక్రోని ఫైనాన్షియల్ సిబ్బందిని మెమొంటోలతో సత్కరించినట్లు తెలిపారు.

గవర్నర్‌ను బర్తరఫ్ చేయాలి

పంజగుట్ట: వర్గీకరణ కోసం 23 సంవత్సరాలుగా ఉద్యమం గాంధేయమార్గంలో జరుగుతుండగా ఈ రెండు నెలల్లో ప్రభుత్వ నిర్వాకం వల్ల ఎన్నో మలుపులు తిరుగుతోందని వివిధ పార్టీల నేతలు, పలు సంఘాల నాయకులు అన్నారు. వర్గీకరణ కోసం అలుపెరుగకుండా పోరాడుతున్న మందకృష్ణను ప్రభుత్వం అకారణంగా అరెస్టు చేసిందని, వెంటనే ఆయనపై, మాదిగ నాయకులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకుని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే దానికి గవర్నర్ వత్తాసు పలుకుతున్నారని, వెంటనే కేంద్రం స్పందించి గవర్నర్‌ను బర్తరఫ్ చేయాలని కోరారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఎమ్ఆర్‌పీఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ .. గవర్నర్ దళితులకు వ్యతిరేకంగా ఉన్నాడని, ఈ నెల 5న కాంగ్రెస్ నాయకులు ఆయనను కలిసేందుకు వెల్లగా ఆయన వ్యవహరించిన తీరే అందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు. గవర్నర్‌ను ఆ సీటులో కూర్చొపెట్టిందే సోనియా, మన్మోహన్ సింగ్‌లే అన్న విషయాన్ని ఆయన మరిచిపోయారన్నారు. ఇలాంటివ్యక్తులు గవర్నర్‌గా ఉంటే ఆ పదవి మీద మర్యాద పోతుందని, వెంటనే గవర్నర్‌ను బర్తరఫ్ చేయాలన్నారు. తెలంగాణ ఇంటిపార్టీ అధ్యక్షులు డాక్టర్ చెరుకు సుధాకర్ మాట్లాడుతూ .. తన కార్యాలయంలో కూర్చుని మంద కృష్ణ దీక్ష చేయడం నేరమేఅయితే స్వాతంత్ర్యం కోసం పోరాడిన గాంధీ మహాత్ముడు నేరస్థుడేనా అని ప్రశ్నించారు. మాజీ ఎంపీ రాజయ్య మాట్లాడుతూ ..ఆయన దళితులకే కాదు మహిళలకు కూడా గౌరవం ఇవ్వడంలేదని విమర్శించాడు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, విరసం నేత ప్రొఫెసర్ కాశీం పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో సర్వే సత్యనారాయణ

హోంగార్డులను విధుల్లోకి తీసుకోవాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య


మాట్లాడుతున్న కృష్ణయ్య

హిమాయత్‌నగర్: ఏడెనిమిది సంవత్సరాల పాటు వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తించిన హోంగార్డులను విధుల నుంచి తొలగించడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అన్నారు. తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. వివిధ పోలీస్‌స్టేషన్‌లు, ఆర్టీసీ శాఖలలో హోంగార్డులు, డ్రైవర్‌లుగా పనిచేశారన్నారు. వీరి సేవలను ఉ పయోగించుకున్న ప్రభుత్వం విధుల నుంచి తొలగించడం బాధాకరమన్నారు. తొలగించిన వారందర్నీ విధుల్లోకి తీసుకుని అంగన్‌వాడీ, ఆశా వర్కర్‌లకు ఇచ్చిన మాదిరిగానే జీతాలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, నందగోపాల్, రాజేందర్ పాల్గొన్నారు.

నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం: కోదండరాం

రాంగోపాల్‌పేట్: నేరెళ్ల ఘటన బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ప్రజా సంఘాలు, జేఏసీ ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట్ నుంచి నెరెళ్లకు పాదయాత్రగా బయలుదేరే ముందు సికింద్రాబాద్ క్లాక్ టవర్ ప్రాంతంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు నెలలు గడిచిపోయినా.. రాష్ట్రపతితో పాటు ప్రభుత్వాలకు నెరెళ్ల బాధితులకు న్యాయం చేయాలని కోరినా ఇప్పటికీ ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇసుక మాఫియా నేరెళ్లలో ప్రమాదాల పేరిట ఎంతో మందిని హత్య చేశారని అన్నారు. విరసం నేత వరవరరావు మాట్లాడుతూ నేరెళ్ల ఘటనపై ఎస్పీ మీద కేసు నమోదు చేయలేదని, ఎక్కడా బాధితులకు కనీసం చికిత్స కూడా అందకుండా చూ శారని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీగా వెళుతున్న నాయకులు

ఉపరాష్ట్రపతి రాక సందర్భంగా నేడు, రేపు ట్రాఫిక్ ఆంక్షలు

సాక్షి, సిటీబ్యూరో: భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు రాక సందర్భంగా నగరంలో ఆది, సోమవారాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆదివారం మధ్యహ్నం మూడు నుంచి 3.50 గంటల వరకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని వెంకయ్యనాయుడు నివాసం వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని నగర పోలీసు కమిషనర్ శ్రీనివాసరావు శనివారం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. సోమవారం బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని వెంకయ్య నాయుడు నివాసం నుంచి రెయిన్‌బో ఆస్పత్రికి, 9.35 గంటల నుంచి 10.15 గంటల వరకు రెయిన్‌బో ఆస్పత్రి నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టు వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని తెలిపారు.

ముస్లిం ఫ్యామిలీ కౌన్సెలింగ్‌కు విశేష స్పందన

సాక్షి సిటీబ్యూరో: చిన్న చిన్న సమస్యలు దంపతుల మధ్యరావడం సహజమని, అంత మాత్రానికే విడాకులు తీసుకోరాదని ఫ్యామిలీ కౌన్సిలింగ్ కమిటీ చైర్మన్ రిటైర్డ్ జస్టిస్ ఇస్మాయిల్ తెలిపారు.శనివారం హజ్‌హౌస్‌లో ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించారు. కమిటీ సభ్యులు నాజిరుల్ ఖజాత్, ఖాజీల రాష్ట్ర ప్రతినిధి, కమిటీ కన్వీనర్ మహ్మద్ ఇక్రాముల్లా, ముస్లిం పర్సానల్ లా బోర్డు సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు. దాదాపు 150 మందికి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు.

బ్రాహ్మణ సంక్షేమానికి కేసీఆర్ కృషి



మాట్లాడుతున్న కే.వి.రమణచారి

హిమాయత్‌నగర్: బ్రాహ్మణుల సంక్షేమానికి పాటుపడటమే కాదు బ్రాహ్మణులను సమున్నతంగా గౌరవించేతత్వం ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అని ప్రభుత్వ సలహాదారులు కే.వీ.రమణచారి కొనియాడారు. ఆలిండియా బ్రాహ్మణ్ ఫెడరేషన్, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య జాతీయ కార్యవర్గ సమావేశాన్ని హిమాయత్‌నగర్‌లోని కుబేరా హోటల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రమణచారి మాట్లాడుతూ..కేసీఆర్‌ను బ్రాహ్మణ మిత్ర అవార్డుతో సత్కరించాలన్న ఫెడరేషన్ నిర్ణయం సుముచితమైందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ వేణుగోపాలచారి, ఏపీ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ వి.ఆనంద సూర్య, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు భవర్‌లాల్ శర్మ, ప్రధాన కార్యదరిశ డాక్టర్ ప్రదీప్ జియోతీ, ముఖ్య సలహాదారులు కోట శంకర శర్మ, చంద్రశేఖరశర్మ పాల్గొన్నారు.

తల్లి తలకే వెల!

- కన్నతల్లినే కడతేర్చేందుకు కుమారుడు, కూతుళ్ల పన్నాగం
- రూ.లక్ష సుపారీ ఇచ్చి చంపించాలనుకున్న సంతానం
- వంద గజాల ఇంటి కోసమే అఘాయిత్యానికి పథక రచన
- కుట్రను భగ్నం చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

అంబర్‌పేట: పోలీసుస్టేషన్‌కు కుమారుడు ఎందుకు వెళ్లాడో.. ఆకలితో ఉన్నాడేమోనని ఆ కన్నతల్లి హృదయం తల్లడిల్లింది. కొడుకు కోసం టిఫిన్ తీసుకుని మరీ పోలీసుస్టేషన్ మెట్లెక్కింది. తీరా కన్నకొడుకు, కూతుళ్లే తనను కడతేర్చడానికి పథకం పన్నారని తెలుసుకుని నిలువునా వణికిపోయింది. పది నెలలు మోసి.. కని పెంచి, విద్యాబుద్ధులు చెప్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన కుమారుడు, కుమార్తెలే రూ.లక్ష సుపారీ ఇచ్చి తనను హత్య చేయించాలన్న కుట్ర విషయం బయటపడటంతో ఆ మాతృమూర్తి శోకతప్త హృదయమై విలవిల్లాడింది. ఆర్థిక సంబంధాల ముందు మానవ సంబంధాలు దిగదుడుపే అవుతున్నాయనేందుకు ఈ ఉదంతమే నిదర్శనంగా నిలుస్తోంది. శనివారం అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న సంఘటకు సంబంధించిన వివరాలను ఇన్‌స్పెక్టర్ ఏపీ ఆనంద్‌కుమార్ వెల్లడించారు. గోల్నాక తులసీరామ్‌నగర్‌కు చెందిన కుమారి (45), జంగారెడ్డి దంపతులు. జంగారెడ్డి కొన్నేళ్ల క్రితం మృతిచెందారు. వీరికి సీత, సుజాత, లక్ష్మి కూతుళ్లు, శివారెడ్డి ఓ కుమారుడు ఉన్నారు. వీరంతా వివాహాలు చేసుకొని వేర్వేరు చోట్ల స్థిరపడ్డారు. కుమారి మాత్రం ఇంట్లో ఒంటరిగా ఉంటోంది. ఆమెకు 100 గజాల ఇల్లు ఉంది. దీనిని వేరే వ్యక్తులకు ఇవ్వాలనుకుంది. ఈ విషయాన్ని కుమారుడు, కూతుళ్లు పసిగట్టారు. తల్లి కుమారిని ఎలాగైనా అడ్డు తొలగించాలనుకున్నారు. ఇందుకోసం పథకం రచించారు. వ్యూహంలో భాగంగా అంబర్‌పేట అహ్మద్‌నగర్‌కు చెందిన రషీద్ (37)తో చర్చించారు. తమ తల్లిని హత్య చేస్తే రూ.లక్ష ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందం మేరకు రషీద్, కుమారి కొడుకు శివారెడ్డి, చిన్న కూతురు లక్ష్మి భర్త దేవ(26)లు అలీకేఫ్ సమీపంలోని జలమండలి క్రికెట్ గ్రౌండ్ వద్ద ప్రణాళిక వేసుకుంటున్నారు. వీరి ప్రణాళికను విశ్వసనీయంగా తెలుసుకున్న ఈస్ట్‌జోన్ టాస్క్‌పోర్సు పోలీసులు ఛేదించి పట్టుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం అంబర్‌పేట పోలీసులకు అప్పగించారు. వారి వద్ద నుంచి ఇనుప రాడ్, కొబ్బరి బొండాల కత్తిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వీరి ముగ్గురుని రిమాండ్ చేశారు. అనంతరం కుట్రలో భాగస్వాములైన మిగతా కూతు ళ్లు, అల్లుళ్లపై దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ ఆనంద్ కుమార్ వివరించారు.

ప్రధానోపాధ్యాయుడి సంతకం ఫోర్జరీ

రుణాలు పొంది.. ఇతరులకు ష్యూరిటీ ఇచ్చిన ఉపాధ్యాయులు

మల్కాజిగిరి: విద్యార్థులకు విద్యాబుద్దులు చెప్పాల్సిన ఉపాధ్యాయుడే గతితప్పాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడి సంతకాన్ని శ్యాలరీ సర్టిఫికెట్స్ పై ఫోర్జరీ చేసి ఏకంగా రుణాలు పొందడమే కాకుండా, వేరేవారికి ష్యూరిటీగా ఇస్తున్న ఉపాధ్యాయుడిపై మల్కాజిగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన మేరకు.. రంగారెడ్డి జిల్లా నారపల్లి చౌదరిగూడకు చెందిన బైల విద్యాసాగర్ (54) ప్రశాంత్‌నగర్ రైల్వే క్వార్టర్స్ లోని ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. అదే పాఠశాలకు శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. విద్యాసాగర్ తన శాలరీ సర్టిఫికెట్స్ పై ప్రధానోపాధ్యాయుడి స్టాంప్ వేసి సంతకాన్ని ఫోర్జరీ చేసి రుణాలు పొందడానికి వివిధ బ్యాంక్‌లు, చిట్ ఫండ్ సంస్థలను సంప్రదించడమే కాకుండా మరికొందరికూడా వాటిని ష్యూరిటీగా అందజేశాడు. వీటిని ధృవీకరించుకోవడానికి ప్రధానోపాధ్యాయుడి వద్దకు రావడంతో ఆయన తన సంతకం ఫోర్జరీ అయిందని గుర్తించాడు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు తెలియజేయడంతో వారి ఆదేశాల మేరకు శనివారం మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రంలో నిరంకుశ పాలన



ర్యాలీగా వెళుతున్న కార్మికులు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సాయిబాబు విమర్శించారు. ఈ ప్రభుత్వానికి గుణపాఠం వచ్చేలా కార్మికులంతా ఐక్య ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర 2వ మహా సభల బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలనను చూస్తుంటే ప్రజాస్వామ్యం ఉందా? అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవటానికి ఉన్న ధర్నా చౌక్‌ను కూడా ఎత్తి వేశారని అన్నారు. కనీసం మీటింగ్‌లు పెట్టుకోవాలంటే కూడా అనుమతులు తీసుకోవల్సిన గత్యంతరం ఏర్పడిందన్నారు. హిట్లర్ కన్న ఎక్కువగా నియంతృత్వం కొనసాగుతుందని, హిట్లర్ లాగా నే కేసీఆర్ చరిత్ర ముగుస్తుందని ఎద్దేవ చేశారు. కార్మిక సంఘాలతో పెట్టుకుంటే సమాధి అవుతారని ఆయన హెచ్చరించారు. సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.రమా మాట్లాడుతూ జిహెచ్‌ఎంసిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభకు ముందు గోల్కొండ క్రాస్ రోడ్డు నుంచి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు ఖమర్ ఆలీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాలడుగు భాస్కర్, జె.వెంకటేష్, చుక్కా రాములు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మార్పీఎస్‌పై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష'


జైలులో మంద కృష్ణను కలిసివస్తున్న ఎమ్మెల్యేలు కిషన్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి

చంచల్‌గూడ: ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన నిజాం పాలనను తలపిస్తుందని బీజేపీ ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి అన్నారు. చంచల్‌గూడ జైల్లో ఉన్న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను శనివారం ఆయనతో పాటు మరో ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి ప్రత్యేక ములాఖత్‌లో కలిశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... శాంతియుతంగా ఉద్యమాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్‌పై కేసీఆర్ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. కేసీఆర్ నిజాం అడుగజాడల్లో నడుస్తున్నారన్నారు. రాష్ట్రంలో ధర్నాలు నిషేదించిన కేసీఆర్...ముస్లింల రిజర్వేషన్‌లను ఢిల్లిలో ఏ విధంగా ధర్నా చేస్తారని ప్రశ్నించారు. అధికారాన్ని, చట్టాన్ని సీఎం దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్త భారతి మృతి సందర్భంగా అఖిలపక్షన్నా ఢీల్లి తీసుకెళ్తానని అసెంబ్లీలో ప్రకటించిన కేసీఆర్ 60 రోజులు గడిచినా స్పదించడం లేదన్నారు. మంద కృష్ణను వేధిస్తున్న సీఎం కేసీఆర్ మాదిగ సమాజానికి బహిరంగా క్షమాపణ చేప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నెలకొంటున్న అన్యాయాలు, అరాచకాలను అడ్డుకునేలా రాష్ట్ర గవర్నర్ చర్యలు తీసుకోవాలన్నారు.

హామీలు ఒక్కశాతం కూడా అమలు కాలేదు

- ఈనెల 18 నుంచి మార్చి 29 వరకు బస్తీబస్తీకి టీడీపీ
- హైదరాబాద్ జిల్లా టీడీపీ ఇన్‌చార్జి పెద్దిరెడ్డి


సమావేశంలో టీడీపీ నేతలు పెద్దిరెడ్డి తదితరులు

సాక్షి, సిటీబ్యూరో: దరఖాస్తులు చేసుకున్న వారందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ నాయకుల హామీలు గ్రేటర్ హైదరాబాద్‌లో ఒక్క శాతం కూడా అమలుకు నోచుకోలేదని హైదరాబాద్ జిల్లా టీడీపీ ఇన్‌చార్జి, పార్టీ కేంద్రకమిటీ నాయకుడు పెద్దిరెడ్డి అన్నారు. నల్లా బిల్లుల మాఫీ, తెల్లకార్డుల వారికి ఆస్తిపన్ను మాఫీతోపాటు నగర రోడ్లను బాగుచేస్తామని బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చాక చేసిందేమీ లేదని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు, అవినీతిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం రాష్ట్ర జనరల్‌బాడీ సమావేశం అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 18వ తేదీన ఎన్టీఆర్ వర్ధంతి రోజు నుంచి పార్టీ ఆవిర్భావ దినోత్సవం మార్చి 29వ తేదీవరకు నగరంలో బస్తీబస్తీకి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా బస్తీల సమస్యలు తెలుసుకోవడంతోపాటు డివిజన్ కమిటీల్లేని ప్రాంతాల్లో వాటిని భర్తీ చేస్తామని చెప్పారు. జిల్లా కమిటీని కూడా త్వరలో పూర్తిచేస్తామన్నారు. ఇన్‌ఛార్జులు లేని నియోజకవర్గాల్లో వారిని నియమిస్తామన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెన్ శ్రీనివాసరావు, నాయకులు వనం రమేశ్, బద్రినాథ్ యాదవ్, నల్లెల కిశోర్, ధనుంజయ, కోరెపు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్ట ఆలయ చైర్మన్‌గా తటాకం రమేష్‌శర్మ


కీసరగుట్ట ఆలయ చైర్మన్‌గా ప్రమాణస్వీ కారం చేస్తున్న రమేష్‌శర్మ

కీసర : జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మెన్‌గా తటాకం రమేష్‌శర్మ శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత రమేష్‌శర్మచేత ఈఓ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఉత్తమ్ కుమార్‌పై చైతన్యపురి స్టేషన్‌లో ఫిర్యాదు

చైతన్యపురి: ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసినందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్వీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జహీర్‌ఖాన్ శనివారం చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. అలాగే గవర్నర్‌ను తప్పుదోవ పట్టించినందుకు ఉత్తమ్‌పై చీటింగ్ కేసు నమోదు చేయాలని సీఐ లింగయ్యను కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని సీఐ తెలిపారు.

నాన్నా, చెప్పవా

రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పనిసరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L

MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY

పూరించండి






పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!



సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి



బుల్లితెర www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేసీఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360

GEMINI

07.00 సకల సిద్ధి
07.30 స్పెషల్ ప్రోగ్రామ్
08.15 బ్లేడ్ బాబ్జీ (సినిమా)
11.30 రాధ (సినిమా)
14.15 లెజెండ్ (సినిమా)
17.25 కాటమరాయుడు (సినిమా)
20.30 ఫిదా – మీ ఫేవరేట్ స్టార్‌తో
21.30 బ్లాక్ బస్టర్
22.30 మురారి (సినిమా)

maa

07.30 విహారి
08.00 రాశిఫలాలు
09.00 మిర్చి (సినిమా)
12.00 ఎటో వెళ్లిపోయింది మనసు (సినిమా)
15.00 సన్నాఫ్ సత్యమూర్తి (సినిమా)
18.00 నిన్ను కోరి (సినిమా)
21.00 జులాయి (సినిమా)

జీ తెలుగు

07.30 ఓంకారం
08.00 డా॥ సుభాష్ చంద్ర షో
09.00 కందిరీగ (సినిమా)
12.30 లౌక్యం (సినిమా)
15.30 ఆనందోబ్రహ్మ (సినిమా)
18.00 డీజే - దువ్వాడ జగన్నాథం (సినిమా)
21.00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్–2
22.00 గోల్డ్ రష్
23.00 పోలీస్ డైరీ

భక్తి TV

06.00 శ్రీ గణేశ సహస్రం
06.30 శ్రీ లక్ష్మీ సహస్రం
07.00 అర్చన
07.30 శ్రీ కనకధార స్తోత్రం
08.00 పుణ్యక్షేత్రం
08.30 వారఫలం
09.30 ధర్మక్షేత్రం
11.00 ధర్మసందేహాలు
11.30 వేదం...జీవననాదం
16.30 పుణ్యక్షేత్రం
17.00 శ్రీ కనకధార స్తోత్రం
17.30 శ్రీ గణేశ సహస్రం
18.00 శ్రీ లక్ష్మీ సహస్రం
19.00 భక్తి విశేషాలు
19.30 వేదం... జీవననాదం
20.00 స్వరార్చన
21.00 వారఫలం
22.00 ధర్మసందేహాలు
22.30 భక్తి విశేషాలు
23.00 గోదామృతం

STAR SPORTS 1

19.00 ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ 2017/18: ప్రీ షో లైవ్
19.20 ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ 2017/18: అహ్మదాబాద్ స్మాష్ మాస్టర్స్ ×అవధే వారియర్స్ లైవ్

STAR SPORTS 2

13.50 ఐ–లీగ్ 2017/18: లైవ్
17.00 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18: ప్రీ షో లైవ్
17.20 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18:లైవ్ బెంగళూర్ ఎఫ్‌సీ వర్సెస్ అట్లెంటికో డే కోల్‌కత్తా
19.30 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18: లింక్ షో లైవ్
19.50 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18: లైవ్ చెన్నైయన్ ఎఫ్‌సీ వర్సెస్ ఢిల్లీ డైనమోస్ ఎఫ్‌సీ
22.00 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18: పోస్ట్ షో లైవ్

TEN 1

05.00 ఎడ్జ్ స్పోర్ట్స్: రౌండ్ 5 లైవ్
05.30 ఎన్‌బీఏ రెగ్యులర్ సీజన్ 2017/18: ఆర్లాండో వర్సెస్ క్లేవ్‌ల్యాండ్ లైవ్
08.30 ఎన్‌బీఏ రెగ్యులర్ సీజన్ 2017/18: శాక్రామెంటో వర్సెస్ డెన్వర్ లైవ్
14.00 ఇండియా టూర్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా 2018: 1వ టెస్ట్ డే3 లైవ్
21.00 ఎక్స్‌ట్రా ఇన్నింగ్స్: లైవ్

SONY SIX

05.00 ఇంగ్లండ్ టూర్ ఆఫ్ ఆస్ట్రేలియా 2017/18: 5వ టెస్ట్ డే 4 లైవ్
13.30 కేఎఫ్‌సీ టీ20 బిగ్ బ్యాష్ లీగ్ 2017/18: సిడ్నీ థండర్ వర్సెస్ అడిలైడ్ స్ట్రయికర్స్ లైవ్



టెన్-1
మ.02.00: ఇండియా టూర్ ఆఫ్ సౌతాఫ్రికా 2017/18: 1వ టెస్ట్ డే 3 లైవ్



సోనీ సిక్స్
ఉ.05.00: ఇంగ్లండ్ టూర్ ఆఫ్ ఆస్ట్రేలియా 2017/18: 5వ టెస్ట్ డే 4 లైవ్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటాన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్




హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఒక్క క్షణం:
ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.45, మ.1.40, రా.10.35; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.30, సా.4.35, రా.7.30, 10.35; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.35, సా.4.40, రా.10.45; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.00, సా.4.15, రా.10.45; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.10.15, మ.2.10, రా.7.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.30, సా.4.20, రా.7.30; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.20, మ.1.45, రా.7.40; సినీపొలీస్ (అత్తాపూర్) మ.1.50, రా.7.40, 10.50; ఇంద్ర (కర్మాన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.00, సా.4.25, రా.10.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.4.10, రా.10.10; హైటెక్ (మాదాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; లక్ష్మీకళ (మూసాపేట్) 11.00, 2.30, 6.00, 9.30; మల్లికార్జున (కూకట్‌పల్లి) మ.1.15, రా.8.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.45, మ.1.45, రా.7.15; ప్రశాంత్ (సికింద్రాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; ప్రతాప్ (లంగర్‌హౌస్) 11.00, 2.00, 6.00, 9.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.15, సా.4.30, రా.10.40; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.00, మ.1.30, సా.5.15, రా.11.00; రంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; రాజధాని (దిల్‌సుఖ్‌నగర్) 11.00, 2.00, 6.00, 9.00; రాజ్యలక్ష్మి కాంప్లెక్స్ (ఉప్పల్) 11.00, 2.00, 6.00, 9.00; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.40, సా.4.35, రా.7.35; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.00, సా.6.00; షెహన్‌షా (చింతల్) మ.2.45; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, మ.2.15, సా.6.00; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.00, సా.4.30, రా.10.50; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) మ.1.10, రా.7.20; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.11.15, సా.6.15; సత్యం (అమీర్‌పేట్) 11.45, 2.45, 6.45, 9.45; శ్రీదేవి (ఆర్.సి.పురం) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.00, 2.00, 6.00, 9.00; విష్ణు (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.00, సా.6.00;



హలో: అర్జున్ (కూకట్‌పల్లి) 11.30, 2.30, 6.30, 9.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.11.00, మ.1.40, సా.4.45, రా.7.40; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.50, సా.4.50, రా.7.45; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.50, రా.7.50; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.1.45, రా.7.15, 10.00; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.40, రా.8.00; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) సా.4.15, రా.7.10; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.40, రా.7.40, 10.15; సినీపొలీస్ (కూకట్‌పల్లి) సా.4.15; సినీపొలీస్ (అత్తాపూర్) మ.3.50; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.50, రా.7.15; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.1.10; జ్యోతి (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) మ.2.45, సా.6.30, రా.9.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00, సా.4.30; నర్తకి (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; నాగేంద్ర (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్. గార్డెన్స్) ఉ.10.30, మ.1.10, రా.8.10, 10.45; పి.వి.ఆర్. సెంట్రల్ మ.1.40, రా.10.30; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.20, రా.8.10, 10.50; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.45, రా.8.10; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) మ.1.50; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.50, రా.7.40; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; రాజధాని (దిల్‌సుఖ్‌నగర్) 11.00, 2.00, 6.00, 9.00; షెహన్‌షా (చింతల్) మ.2.30, రా.9.30; శ్రీప్రేమ (తుక్కుగూడ) 11.00, 2.00, 6.00, 9.00; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00, రా.9.00; సంపూర్ణ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; శాంతి (నారాయణగూడ) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) సా.6.15;



2 కంట్రీస్:
ఆరాధన (తార్నాక) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) సా.4.30; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) సా.4.30, రా.10.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.30; సినీప్లానెట్ మల్టీ ప్లెక్స్ (కొంపల్లి) మ.1.30; జ్యోతి (ఐడీఏ బొల్లారం) 11.00, 2.00, 6.00, 9.00; కోణార్క్ (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) సా.6.15, రా.9.45; మెట్రో సినిమా (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; రుక్మిణి (పటాన్‌చెరు) 11.00, 2.00, 6.00, 9.00; శారద (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీనివాస (ఉప్పల్) మ.2.30, సా.6.30, రా.9.30; సంతోష్ (ఇబ్రహీంపట్నం) 11.00, 2.00, 6.00, 9.00; శివపార్వతి (కూకట్ పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; శివగంగ (దిల్‌సుఖ్ నగర్) మ.2.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) రా.9.15; విజేత (బోరబండ) 11.00, 2.00, 6.00, 9.00; వెంకటసాయి (కీసర) 11.00, 2.00, 6.00, 9.00;



MCA (మిడిల్ క్లాస్ అబ్బాయి):
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.35, మ.1.40, రా.7.40, 10.40; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.40, సా.4.40, రా.7.35, 10.30; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.40, సా.4.50, రా.7.20; అంబ (మెహదీపట్నం) 11.30, 2.30, 6.30, 9.30; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.10.30, మ.1.50, సా.4.40, రా.7.30, 10.30; భ్రమరాంబ (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.30, రా.7.45, 10.45; భుజంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.25, రా.7.35, 10.15; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.15, మ.1.15, రా.7.10, 10.10; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.9.45, మ.1.10, 3.55, రా.7.55, 10.15; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.10.00, మ.12.55, సా.6.35, రా.9.30; జగదాంబ (ఘట్‌కేసర్) 11.00, 2.00, 6.00, 9.00; గణేశ్ (శంషాబాద్) 11.30, 2.30, 6.15, 9.15; గోకుల్ (ఎర్రగడ్డ) 11.30, 2.30, 6.30, 9.30; కృష్ణ సినిమా (నాగారం) 11.00, 2.00, 6.00, 9.00; కృష్ణ (అలియాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.15, రా.8.00, 10.30; మహేశ్వరి (మహేశ్వరం) 11.00, 2.00, 6.00, 9.00; మెగా (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; మంజు (సికింద్రాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.5.10, రా.8.00, 10.30; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.1.25, సా.4.20, రా.7.00; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.30, మ.2.40, సా.6.20, రా.9.30; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.15, మ.1.00, 3.45, సా.5.15, రా.8.35, 11.15; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.45, రా.7.35, 11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.35, సా.4.25, రా.7.45, 10.50; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.10.45, మ.1.50, రా.7.35, 10.40; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.05, మ.1.10, సా.4.50, రా.7.55, 11.00; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.40, మ.1.40, రా.7.20, 10.35; శివశక్తి (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.11.30, సా.6.30; సుదర్శన్ (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15; శ్రీలక్ష్మి (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; శ్రీలత (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీకృష్ణ (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీలక్ష్మీకళామందిర్ (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; సెన్సేషన్ సన్‌షైన్ (ఖైరతాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; సుష్మ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. ఈశ్వర్ ఉ.11.00, మ.2.00, రా.9.00; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, రా.9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) 11.30, 2.30, 6.15, 9.30; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.15, సా.6.15; శివరంజని (ఇస్నాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. సంగీత 11.15, 2.15, 6.00, 9.00; వెంకటేశ్వర సినీస్క్వేర్ (పటాన్‌చెరువు) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరాములు (మూసాపేట్) 11.30, 2.30, 6.30, 9.30; శ్రీసాయిరాం (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; విశ్వనాథ్ (కూకట్‌పల్లి) 11.45, 2.45, 6.45, 9.45; వైజయంతి (నాచారం) 11.00, 2.00, 6.00, 9.00; వెంకటేశ్వర (మేడ్చల్) 11.00, 2.00, 6.00, 9.00; టివోలీ సినిమా (జింఖానా గ్రౌండ్స్) ఉ.10.30, మ.1.40, సా.4.40, రా.7.40, 10.50; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 6.00, 9.15;

శ్రీ చిలుకురు బాలాజీ:
దేవి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 6.00, 9.15; గెలాక్సీ సినిమా (టోలిచౌకి) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీనివాస (ఉప్పల్) ఉ.11.30; స్వప్న (అబిడ్స్) ఉ.11.30;

ప్రాజెక్ట్ జెడ్:
లక్ష్మీకళ (మూసాపేట్) మ.2.45; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) సా.4.40; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) మ.2.15;


మాతంగి:
అంజలి (సికింద్రాబాద్) 11.15, 2.15, 6.15, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.30; స్వప్న (అబిడ్స్) మ.2.30, సా.6.00, రా.9.00; వెంకటాద్రి (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15;

అమెజాన్ ఓబీజాన్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) సా.4.50; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.40, సా.4.40; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీసాయిపూజ (సూరారం) 11.00, 2.00, 6.00, 9.00;

జుమాంజీ: వెల్కమ్ టు ద జంగిల్: సప్తగిరి (చిక్కడపల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

ఇన్సీడియస్–ద లాస్ట్ కీ: శ్రీమయూరి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00;

హిందీ



టైగర్ జిందా హై:
ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) రా.10.20; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.30, రా.7.40, 10.30; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.30, మ.1.35, రా.7.40, 10.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.30, మ.1.00, సా.4.30, రా.7.15; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) మ.1.25, రా.7.00, 10.20; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.35, సా.4.25, రా.10.20; సినీపొలీస్ (కూకట్‌పల్లి) మ.1.30, రా.7.15, 10.30; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.10.00, మ.1.15, సా.4.30, రా.7.45, 11.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.00, సా.4.45, రా.7.30, 11.00; లక్ష్మీకళ (మూసాపేట్) మ.2.50, రా.9.50; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.10, మ.1.10, 1.55, సా.4.00, రా.7.30, 10.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.10, 11.35, మ.12.55, సా.4.30, రా.7.15, 9.30, 10.00; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్. గార్డెన్స్) ఉ.10.30, మ.1.35, సా.4.40, రా.7.45, 10.50; ప్రసాద్స్ లార్జ్ స్క్రీన్ సా.5.10, రా.8.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.00, మ.1.10, రా.7.35, 10.10; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.05, సా.4.00, రా.11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.05, 11.15, మ.2.20, సా.4.45, రా.7.05, 10.30; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.10.30, మ.1.15, సా.4.45, రా.7.25, 11.00; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.30, సా.4.30; షా (హెచ్.ఎం.టి. చింతల్) రా.9.45; స్వప్న (కాటేదాన్) రా.9.00; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) రా.9.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, మ.2.15, రా.9.15;

హిందీ

అమెజాన్ ఓభీజాన్: ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) రా.10.25; మెట్రో సినిమా (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.15; పి.వి.ఆర్. సెంట్రల్ సా.4.35; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.40; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.10.40; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) 12.00, 3.00, 7.00, 10.00; సంతోష్ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.00; శ్రీసాయిరాజ (ముషీరాబాద్) సా.6.00, రా.9.00;

జుమాంజీ: వెల్కమ్ టు ద జంగిల్: రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15;

హసీనా: పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) ఉ.11.30, మ.2.30; ప్రియ (మల్లేపల్లి) మ.12.00, మ.3.00; శ్రీసాయిరాజ (ముషీరాబాద్) ఉ.11.30, మ.2.30; యాదగిరి 11.30, 2.30, 6.00, 9.00;

ఇంగ్లిష్

జుమాంజీ: వెల్కమ్ టు ద జంగిల్:




బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.12.00, సా.5.00, రా.7.40, 10.20; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.11.30, మ.2.00, సా.5.05, రా.10.00; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.11.10, మ.1.45, సా.4.35, రా.10.10; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.30, మ.2.10, సా.5.00, రా.10.10; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.40, మ.1.20, సా.4.50, రా.7.20, 10.50; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.11.20, మ.1.55, రా.7.45, 10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.00, మ.1.45, రా.7.15, 10.45; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.6.35, రా.11.00; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ ఉ.10.00, మ.2.40; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.05, మ.1.45, రా.7.30, 11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.15, మ.2.00, 2.40, సా.5.20, రా.8.00, 10.40; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.30, సా.4.25, రా.7.50; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.10, మ.1.50, సా.4.55, రా.7.50, 10.30;

పిచ్ పర్‌ఫెక్ట్ 3: ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.55, సా.4.40, రా.10.30; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.50, రా.7.30; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) మ.12.05, సా.5.20; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.45, రా.10.30; సినీపొలీస్ (కూకట్‌పల్లి) సా.4.50; సినీపొలీస్ (అత్తాపూర్) మ.12.15, రా.8.10; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.30, రా.8.30; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.11.05, రా.8.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.6.30, రా.9.00; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.30, రా.8.15; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.12.25, 2.00, రా.8.30; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) సా.4.40; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.1.55, రా.8.05; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.45, రా.9.30;

వండర్: పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ సా.4.40; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.40; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.10;

స్టార్ వార్స్: ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.5.20; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.1.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.10.50;

ఆల్ ద మనీ ఇన్ ద వరల్డ్:



సినీపొలీస్ (అత్తాపూర్) సా.4.30, రా.10.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.10, మ.2.10, రా.7.40, 10.40; పి.వి.ఆర్. ఇనార్బిట్ మాల్ మ.2.35, రా.7.10, 10.20;

కోకో: పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.2.10; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.4.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.05;



కబడ్డీ అకాడమీ ప్రారంభోత్సవంలో మంత్రి జగదీశ్‌రెడ్డి తదితరులు


విద్యార్థులతో కబడ్డీ ఆడుతున్న ప్రదీప్ నర్వాల్

డీపీఎస్‌లో ప్రొ కబడ్డీ అకాడమీ ప్రారంభం

మల్లాపూర్: నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్)లో ఏర్పాటు చేసిన ప్రొ కబడ్డీ అకాడమీ శనివారం ఘనంగా ప్రారంభమైంది. డీపీఎస్, పల్లవి మోడల్ స్కూల్ యాజమాన్యాల సంకల్పంతో అందుబాటులోకి వచ్చిన ఈ అకాడమీని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీపీఎస్‌లో అకాడమీని నెలకొల్పడం అభినందనీయమన్నారు. గతంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని గుర్తు చేశారు. ఈ ప్రారంభోత్సవంలో ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) క్రీడాకారులు రాహుల్ చౌదరి, ప్రదీప్ నర్వాల్, దీపక్ హుడా, నితిన్ తోమర్ పాల్గొన్నారు. అనంతరం డీపీఎస్, పల్లవి మోడల్ స్కూల్ జట్ల మధ్య జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ప్రదీప్ నర్వాల్, నితిన్ పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. పల్లవి, డీపీఎస్ స్కూల్ జట్లలో అద్భుతమైన ప్రతిభ ఉందని, వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదుగుతారని పీకేఎల్‌లో పట్నా పైరేట్స్ కెప్టెన్ ప్రదీప్ నర్వాల్ అన్నాడు. హైదరాబాద్ స్పోర్ట్స్ హబ్‌గా మారిందని దీపక్ నివాస్ హుడా అన్నాడు. అకాడమీ ఏర్పాటుతో విద్యార్థుల్లో కబడ్డీపై ఆసక్తి కలిగేందుకు కృషి చేస్తోన్న డీపీఎస్, పల్లవి మోడల్ స్కూల్ యాజమాన్యాలను అతను అభినందించాడు. ఈ కార్యక్రమంలో డీపీఎస్ విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య, పల్లవి మోడల్ స్కూల్ డైరెక్టర్ సుశీల్, డైరెక్టర్ సుధ, రాహుల్ చౌదరి, ప్రిన్సిపల్ సునీతరావు తదితరులు పాల్గొన్నారు.



సెమీస్‌లో తెలంగాణ జట్లు

త్రోబాల్ చాంపియన్‌షిప్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–19 జాతీయ త్రోబాల్ చాంపియన్‌షిప్‌లో రాష్ట్ర బాలబాలికల జట్లు సెమీస్‌లోకి దూసుకెళ్లాయి. శనివారం జరిగిన బాలుర క్వార్టర్స్ మ్యాచ్‌లో తెలంగాణ 15–11, 15–13తో కర్ణాటకపై విజయం సాధించింది. బాలికల విభాగంలో తెలంగాణ 15–12, 15–14తో మహారాష్ట్రను ఓడించి ముందంజ వేసింది. సెమీస్‌కు చేరిన తెలంగాణ జట్లను భారత స్కూల్ గేమ్స్ సమాఖ్య (ఎస్‌జీఎఫ్‌ఐ) అధ్యక్షులు సుశీల్ కుమార్ అభినందించారు.

ఉస్మానియా శుభారంభం

ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్ టోర్నీ

సాక్షి, హైదరాబాద్: ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్ మహిళల టోర్నమెంట్‌లో ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) జట్టు శుభారంభం చేసింది. గీతం యూనివర్సిటీ వేదికగా జరుగుతోన్న ఈ టోర్నీలో శనివారం జరిగిన పోరులో ఓయూ 2–1తో దేవీ అహిల్యా యూనివర్సిటీపై గెలుపొందింది. టీమ్ విభాగంలో భాగంగా జరిగిన తొలి సింగిల్స్ మ్యాచ్‌లో శ్రావ్య (ఓయూ) 6–0, 6–2తో చోప్రాపై గెలుపొందింది. రెండో సింగిల్స్‌లో రష్మిత (ఓయూ) 6–3, 6–7 (4/7), 3–10తో గణేషి చేతిలో పరాజయం పాలవ్వడంతో స్కోరు 1–1తో సమమైంది. నిర్ణాయక డబుల్స్ మ్యాచ్‌లో దీక్ష–శివాని జంట 6–2, 7–6 (7/4)తో గణేషి–చోప్రా (అహిల్యా యూనివర్సిటీ)పై నెగ్గడంతో ఓయూ జట్టు విజయం సాధించింది.

డైరీ ఆవిష్కరణ


డైరీని ఆవిష్కరిస్తున్న సీఎండీ డి.ప్రభాకర్‌రావు

ఖైరతాబాద్: తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2018–డైరీని శనివారం మింట్ కాంపౌండ్‌లో టీ ట్రాన్స్‌కో అండ్ జెన్‌కో సీఎండీ డి.ప్రభాకర్‌రావు ఆవిష్కరించారు. అసోసియేషన్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డి.శ్యామనోహర్, సెక్రటరీ జనరల్ రమేష్ మేడి, అసోసియేట్ ప్రసిడెంట్ జి.జితేందర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభాకర్‌రావు పాల్గొన్నారు. టీఎస్ ఎస్‌పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి వాల్ క్యాలెండర్‌ను, టీఎస్ ట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాసరావు టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు మింట్ కాంపౌండ్ తెలంగాణ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి సీఎండీలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కలలు గన్న 24 గంటల విద్యుత్ సరఫరాకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తామని సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడి గోపాల్, కె.రవీందర్, బాబు, వీరేశం, మాణిక్యంలతో పాటు వివిధ జిల్లాల నుంచి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డబుల్స్ విజేత శ్రీనివాస్ జంట

ఫెడరేషన్ కప్ క్యారమ్ టోర్నీ



ముంబై: ఆలిండియా ఫెడరేషన్ కప్ క్యారమ్ చాంపియన్‌షిప్‌లో పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు (పీఎస్‌పీబీ) జట్టుకు ప్రాతినిధ్యం వహించిన హైదరాబాద్ క్రీడాకారుడు కె. శ్రీనివాస్ సత్తా చాటాడు. ఈ టోర్నీలో తన భాగస్వామి సందీప్ దేవ్‌రుఖర్‌తో కలిసి డబుల్స్ టైటిల్‌ను సాధించాడు. శనివారం జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో శ్రీనివాస్–సందీప్ (పీఎస్‌పీబీ) ద్వయం 22–25, 25–16, 25–15తో యోగేశ్ పరదేశి–రమేశ్ బాబు (పీఎస్‌పీబీ) జంటపై విజయం సాధించింది. మూడో స్థానం కోసం జరిగిన పోరులో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)కు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ ప్లేయర్ ఎల్. సూర్యప్రకాశ్–ప్రశాంత్ మోరే జంట 25–10, 24–12తో జహీర్ పాషా–రవి జోడీ (ఆర్‌బీఐ)పై గెలిచింది.

26 నుంచి ఆర్ట్ గ్యాలరీ వార్షికోత్సవం

మాదాపూర్: స్టేట్ ఆర్ట్ గ్యాలరీ 14వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని ఆర్టిస్టులు తాము వేసిన చిత్రాలను ప్రదర్శనలో ఉంచేందుకు పంపించాలని స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కె.లక్ష్మి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ నెల 24వ తేదీలోగా ఆర్టిస్టులు తమ చిత్రాలను పంపించాల్సి ఉంటుందన్నారు.14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 26 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు పెయింటింగ్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నంబర్. 9030904040, 040–23113308.

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాం.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

హైదరాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం
29.6°/13.1°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

నగరంలో నేడు

- **అక్వేరియం వర్క్‌షాప్**
  ఉ.10గంటలకు, జీపీ బిర్లా సెంటర్
- **త్యాగరాయ ఆరాధన మ్యూజిక్ ఫెస్టివల్**
  సా.6గంటలకు, ఆనంద్‌నగర్ కమ్యూనిటీ హాల్, ఖైరతాబాద్
- **లెజెండ్స్ 5కె–10కె రన్ ఫర్ బెటర్ హార్ట్**
  ఉ.6గంటలకు, పీపుల్‌ప్లాజా, నెక్లెస్‌రోడ్
- **ఫొటోగ్రఫీపై ఔట్‌డోర్ వర్క్‌షాప్**
  ఉ.7గంటలకు, పీపుల్స్‌ప్లాజా
- **లాంగెస్ట్ సింగిల్ లైన్ బైసైక్లింగ్**
  ఉ.7గంటలకు, పీపుల్స్‌ప్లాజా
- సింగ్ యువర్ హార్ట్స్ ఔట్ మ్యూజిక్
  మ.3గంటలకు, లామాకాన్, బంజారాహిల్స్
- సండే ఆర్గానిక్ బజార్
  ఉ.10.30గంటలకు, లామాకాన్, బంజారాహిల్స్
- **సండే ఆర్గానిక్ ఎర్త్‌మేళా**
  ఉ.10గంటలకు, సప్తపర్ణి, బంజారాహిల్స్
- **స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు**
  ఉ.9గంటలకు, బద్రుకా కళాశాల, కాచిగూడ
- **సండే బాలీ ఎక్జాటిక్ లేడిస్ నైట్**
  రాత్రి 8గంటలకు, లిక్విడ్‌క్లబ్, జూబ్లీహిల్స్

సమాచారం

కిడ్స్ అవార్డుల ప్రసారం నేడు

సాక్షి, సిటీబ్యూరో: ప్రసిద్ధ చిన్నారుల టీవీ చానెల్ నికెలొడియోన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చిన్నారులను భాగస్వాములను చేస్తూ నిర్వహించిన కిడ్స్ చాయిస్ అవార్డ్స్ కార్యక్రమం ఆదివారం నికెలొడియాన్‌లో ప్రసారం కానుంది. బాలీవుడ్ నటీనటులు రణ్‌వీర్ సింగ్, వరుణ్ ధావన్, అలియా భట్, కృతి సనన్ పాల్గొన్న ఈ కార్యక్రమం సాయంత్రం 6గంటల నుంచి ప్రసారమవుతుందని చానెల్ ప్రతినిధులు తెలిపారు.

నేడు బడంగ్‌పేటలో రాష్ట్రస్థాయి దంగల్ పోటీలు

బడంగ్‌పేట్: బడంగ్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రాష్ట్ర స్థాయి దంగల్ (రెజ్లింగ్) పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీ వీరాంజనేయ కేసరి దంగల్ కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు ప్రైవేట్ ఉద్యోగుల సంఘం దశాబ్ది ఉత్సవాలు

భాగ్యనగర్‌కాలనీ: తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సం ఘం స్థాపించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం లలితకళాతోరణంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డు చైర్మన్ సామ వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆల్విన్ కాలనీ డివిజన్ విజయ్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆవిర్భా వ అనంతరం బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగంగా ప్రైవేటు ఉద్యోగులందరినీ ఏకం చేస్తూ వారికి చెందాల్సిన పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని తెలియజేయటం జరిగిందన్నారు. లలిత కళాతోరణంలో నిర్వహించే ప్రైవేటు ఉద్యోగుల సంఘం దశాబ్ది ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ప్రైవేటు ఉద్యోగులు తరలి రావాలన్నారు. కార్యక్రమంలో మంత్రులు నాయిని నర్సింహారెడ్డి,జగదీశ్వర్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు.

మహిళలకు రక్షణ కవచం షీ టీమ్


బహుమతులను ప్రదానం చేస్తున్న డీసీపీ సలీమా

నాగోలు: విద్యార్థినులు తమను తాము రక్షించుకుంటూ జీవిత లక్ష్యం సాధించుకోవాలని రాచకొండ షీటీమ్ అడిషనల్ డీసీపీ సలీమా అన్నారు. శనివారం రామంతాపూర్ మెగా మహిళా జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు నాగోలులోని నిమంత్రణ్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ మాట్లాడుతూ విద్యార్థినులకు రక్షణ కవచంగా షీటీమ్ పనిచేస్తుందన్నారు. మెగా ఓమేగా విద్యాసంస్థల చైర్మన్ నాగం మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ కసిరెడ్డి మాలతిరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఏదైనా సాధించగలరని, సమయాన్ని వృథా చేయకుండా తమ లక్ష్యాన్ని సాధించుకుని కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లావణ్య, కార్యదర్శి సీతారాం తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్యాషన్ షో, ఆటపాటలు ఆకట్టుకున్నాయి.

గద్దర్ కూతురు వెన్నెలకు డాక్టరేట్



అల్వాల్: ప్రజాగాయకుడు గద్దర్ కూతురు వెన్నెలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ లభించింది. 'ఏ స్టడీ ఆఫ్ ఇందిరా పథం' (ఐకేపీ)తో పాటు 'విమెన్ ఎంపవర్‌మెంట్ త్రూ ప్రావర్టీ రిడక్షన్ ప్రోగ్రామ్ ఇన్ సెలెక్ట్ డిస్ట్రిక్స్ ఆఫ్ తెలంగాణ' అనే అంశంపై ప్రొఫెసర్ నాగేశ్వర్‌రావు పర్యవేక్షణలో ఆమె పరిశోధన చేశారు. ఈ పరిశోధనకు గాను ఆమెకు ఓయూ డాక్టరేట్ ప్రదానం చేసింది. శనివారం పలువురు విద్యావేత్తలు, మహాబోధి విద్యాలయం సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక



సాక్షి, సిటీబ్యూరో: రంగారెడ్డి జిల్లా పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం జిల్లాపరిషత్ కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి పర్యవేక్షణలో, జి. యాదగిరి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మదుసూధన్‌రెడ్డి ,కోశాధికారి రమేష్, తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా శిరీష, అధ్యక్షులుగా దయానంద్, ప్రధాన కార్యదర్శిగా రమేష్, తదితరులు ఎన్నికయ్యారు.

12న 'బొప్పన'వారి సమావేశం

హైదరాబాద్: తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలతోపాటు దక్షిణాది జిల్లాల్లో స్థిరపడిన బొప్పన ఇంటిపేరుగలవారు ఈ నెల 12న పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు సమీపంలోని జానంపేటలోని విజయా గార్డెన్స్‌లో సమావేశమవుతున్నట్లు నిర్వాహకులు బొప్పన వెంకట సుబ్బారావు ఓ ప్రకటనలో తెలిపారు.

ఘనంగా ఐరన్, స్టీల్ మర్చంట్ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు



అమీర్‌పేట: జంట నగరాల ఐరన్, స్టీల్ మర్చంట్ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అసోసియేషన్ నాయకులు తెలిపారు. 7వ తేదీన శంషాబాద్‌లో వేడుకలను పురస్కరించుకుని శనివారం సన్నాహక కార్యక్రమాన్ని అమీర్‌పేటలోని గ్రీన్‌పార్క్ మ్యారీగోల్డ్ హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సుభాష్ అగర్వాల్ మాట్లాడుతూ నగరంలో 1967లో ఐరన్, స్టీల్ మర్చంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలను జరుపుతున్నామన్నామన్నారు.సభ్యులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నామని, దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద విద్యార్థుల చదువులతో పాటు సీఎం సహాయనిధికి అందజేస్తామన్నారు. అంతే కాకుండా గుజరాత్‌లోని భూకంప బాధితులు, ఒరిస్సాలోని వరద బాధితులకు కోసం ఖర్చు పెడతామన్నారు. అనంతరం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పవన్ సొంతాలియా, నితిన్ గోయల్, అరుణ్ బన్సాల్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణతే నమో నమో..

మాదాపూర్: చిన్నారులు సంకీర్తనలు, నృత్యాలతో సందర్శకులను అలరించారు. మాదాపూర్‌లోని అన్నమయ్యపురం భావనా వాహినిలో శనివారం నృత్య కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో చిన్నారులు అలరిపు, పుష్పాంజలి, సరస్వతీ రాగ, గణేశస్తుతి, శివతాండవ స్తోత్రం, నారాయణతే నమో నమో, అలివేలు మంగ, ముద్దుగారే యశోద, రామ దశరథ రామ, శ్రీ వేంకటేశ్వర కల్యాణం, గోవింద గోవింద, వందేమాతరం లాంటి గీతాలాపనలతో నృత్యాలు ప్రదర్శించారు.



ఆకట్టుకున్న కల్చరల్ ఇండియా మ్యాప్

మాదాపూర్: మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో కృష్ణాకృతి- 2018లో భాగంగా నిర్వహించిన కల్చరల్ ఇండియా మ్యాప్ ప్రదర్శనను శనివారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత, సాంకేతిక విద్య సెక్రటరీ నవీన్ మిట్టల్ ప్రదర్శనను సందర్శించారు. 15 నుంచి 20వ శతాబ్దాల మధ్యలో భారత దేశ భౌగోళిక స్వరూపాల మ్యాప్‌ల ప్రదర్శనను ఆయన తిలకించారు. అనంతరం దేశంలోని వివిధ ప్రాంతాల మ్యాప్‌ల గురించి పలువురు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కృష్ణాకృతి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ సీన్ ప్రశాంత్ లాహోటి, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



భారతదేశ మ్యాప్ పెయింటింగ్‌లను చూస్తున్న నవీన్ మిట్టల్

రారండోయ్..
'పిండి వంటలు' చేద్దాం

- సాక్షి మైత్రీ మహిళ ఆధ్వర్యంలో 11 నుంచి 13 వరకు శిక్షణ
- ఆసక్తి గల మహిళలు నేటి నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు

సాక్షి మైత్రి మహిళ



సాక్షి, సిటీబ్యూరో: సంక్రాంతి వస్తోంది. ఇంటిల్లిపాలిదీ సంబరం మొదలవుతుంది. ఈ పండుగకు పిండి వంటలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయడంలో సందేహం లేదు. కుటుంబ సభ్యులతో పాటు ఇంటికి వచ్చే అతిథులకు రుచికరమైన 'పిండి వంటల' టేస్ట్ చూపిస్తే పండుగ వాతావరణం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. అందుకే సాక్షి మైత్రీ మహిళ ఆధ్వర్యంలో అత్యద్భుతంగా రుచికరమైన పిండి వంటల తయారీలో ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు మూడు రోజుల పాటు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమైంది. అరిసెలు, లడ్డూలు, సకినాలు, చెకోడి, బాద్‌షా, కాజూ బర్ఫీ, మైసూర్ పాక్, కాకినాడ ఖాజా తదితర పిండి వంటకాల తయారీలో అనుభవజ్ఞులచే శిక్షణ మెలకువలను నేర్పనుంది. ఆసక్తి ఉన్న మహిళలు ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయం త్రం 6 గంటల వరకు బంజారాహిల్స్ రోడ్డు నంబర్ వన్ సాక్షి టవర్స్‌లో సంప్రదించి రూ.800 ఫీజు చెల్లించి సీటు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 9505555020లో సంప్రదించవచ్చు.







అలరించిన నృత్యాంజలి

నాట్యం, సంగీతాలను పాఠ్యాంశాల్లో చేర్చాలి: స్వామిగౌడ్

సాక్షి, సిటీబ్యూరో: తెలుగుకు ప్రాధాన్యమిచ్చినట్లుగానే నాట్యం, సంగీతాన్ని పాఠ్యాంశాలుగా చేర్చాలని ప్రభుత్వాన్ని శాసన మండలి చైర్మన్ కె.స్వామిగౌడ్ కోరారు. శనివారం రవీంద్రభారతిలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నృత్యాంజలి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి శాస్త్రీయ నృత్య సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాట్యం–సంగీతం–నృత్యం అభ్యసిస్తే సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయని చెప్పారు. హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి మాట్లాడారు. పద్మశ్రీ డాక్టర్ కె. శోభానాయుడు నృత్యకారులను అభినందించారు. కూచిపూడి, రాజస్థానీ, ఒడిస్సీ, కథక్, బెంగాలీ, పంజాబీ, లంబాడీ, మోహినీ హట్టం, గుజరాతీ, జానపదం, పేరిణి, బతుకమ్మ, సంక్రాతి ప్రత్యేక సంప్రదాయ నృత్యాలతో అలరించారు. నిర్వాహకురాలు మయూరి రాధ, నృత్య గురువులు రాధిక, శిరీష, రాజేశ్వరీ, శృతి, ప్రియ, మాస్టర్ దత్తు, వాణి పాల్గొన్నారు.





కన్నులపండువగా
త్యాగరాజ ఆరాధనోత్సవాలు

ఒకే వేదికపై వందలాది మంది పంచరత్న కీర్తనలు



పంచరత్న కీర్తనలు ఆలపిస్తున్న సంగీత విద్వాంసులు

పంజగుట్ట: విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో 171వ శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సావాలు, 41వ వార్షిక సంగీతోత్సవాలు శనివారం ఆనంద్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ప్రారంభమయ్యాయి. వందల సంఖ్యలో సంగీత ప్రియులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనంద పారవశ్యం చెందారు. నాదస్వరం, వేదపండితులకు సన్మానం నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ సోదరీమణులు కళారత్న కుమారి లలిత, శ్రీమతి హరిప్రియలను ఘనంగా సన్మానించారు. ఒకే వేదికపై వందల సంఖ్యలో సంగీత కళాకారులు పంచరత్న కీర్తనల గోష్టి కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్నేహలత బృందంచే సంగీత కచేరీ నిర్వహించారు. ఈ నెల 12వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని విజ్ఞాన సమితి అధ్యక్షుడు సూరి వెంకటేశ్వర్లు, సెక్రటరీ సుజ్ఞన్ తెలిపారు.



హైదరాబాద్ సోదరీమణులకు సత్కారం

పురస్కారాల ప్రదానోత్సవం

నాంపల్లి: వివిధ రంగాల్లో నిష్ణాతులైన పలువురు లబ్ధప్రతిష్టులకు కీర్తి పురస్కారాలను ప్రదానం చేశారు. శనివారం రవీంద్ర భారతిలో కీర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా తమిళనాడు మాజీ గవర్నర్ కె.రోశయ్య, కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ హాజరై అవార్డులను అందజేశారు. అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు బిందు లిమ్మా అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. రచయిత జయరాజ్, సామాజిక సేవకులు బి.సాయిలు, ప్రభాకర్, రచయిత్రి సరోజనీ,టీచర్ శ్రీనివాసులు, సామాజిక సేవకులు రవికుమార్ తదితరులకు అవార్డులు అందజేశారు.

